ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 113 పేజీలు: 8+16 వెల: 6.50

అమెరికా ప్రమాదంలో ముగ్గురు ఇండియన్లు మృతి 3లో

జూన్ 2 నుంచి టోల్ రుసుము పెంపు 6లో

## కొత్త ప్రభుత్వంతో సత్సంబంధాలు సాగిస్తాం

### తిరుమలలో తెలంగాణ ప్రభుత్వ నిర్మాణాలు

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో భక్తులకు సౌకర్యాలు: ముఖ్యమంత్రి రేవంత్



బుధవారం మనుమని తలనీలాలు ఇచ్చిన అనంతరం తిరుమలలో సిఎం రేవంత్

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వం సహకారంతో రెండు తెలుగురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు నెలకొనాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలంగాణా ముఖ్యమంత్రి కె.రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలకు వచ్చే తెలంగాణ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున తిరుమలలో కల్యాణమండపం, వసతిగృహం నిర్మాణానికి కృషిచే స్తానన్నారు. ఇందుకు ఏపిలో ఏర్పాటుకానున్న కొత్త ప్రభుత్వం సహకారం తీసుకుంటాన న్నారు. తెలంగాణారాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అందరూ సంతోషంగా >>2

# వేడెక్కిన ఎమ్మెల్సీ పోరు

### 25న ప్రచారం ముగింపు

### ఓట్ల వేటలో అభ్యర్థులు బిజీ

### ఉమ్మడి జిల్లాల్లో ప్రధాన పార్టీల నేతల సుడిగాలి పర్యటనలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే22:** తెలంగాణ రాష్ట్రంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ మేరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మూడు ఉమ్మడి(వరంగల్, ఖమ్మం, నల్లగొండ) జిల్లాల్లో ఆయా పార్టీల నాయకులు తమదైన రీతిలో ఓట్లవేట కొనసాగిస్తున్నారు. సన్నాహక సమావేశాలతో అభ్యర్థులు పట్టభద్రులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ప్రచార గడువు దగ్గరపడటంతో ఆయా పార్టీల అగ్రనేతలు ఉమ్మడి జిల్లాల్లో పతాక స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. తమ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రధాన పార్టీలన్నీ అన్ని రకాలుగా దృష్టి సారించాయి. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో విజయంపై ప్రధాన పార్టీల నేతలు ఎవరికీ వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27న పోలింగ్ జరుగున్న నేపథ్యంలో 25న సాయంత్రం 4 గంటల వరకే ప్రచారానికి గడువు మిగిలి ఉంది. అసెంబ్లీలో విజయం సాధించిన కాంగ్రెస్ పట్టభద్రుల ఉప ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అధిక మెజారిటీ సంపాదించుకునేలా పావులు కదుపుతోంది. అందుకోసం క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. నిరుద్యోగుల కోసమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (అలియాస్ చింతపండు నవీన్) పునరుద్ఘాటించారు. ఖమ్మంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలనుచూసి పట్టభద్రులంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న చింతపండు నవీన్‌కు సిపిఎం,సిపిఐ,ప్రొఫెసర్ కోదండరామ్ పార్టీ టిజెఎస్ మద్దతు ప్రకటించాయి. ఒకవైపు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ చెప్పారని, మరోవైపు జీవో 46 తీసుకువచ్చి పేద వర్గాలను అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నుంచి ఓ అభ్యర్థి వస్తున్నారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని వస్తున్న కాంగ్రెస్ పార్టీ తరఫున నేను బరిలో నిల్చున్నానని, పట్టబద్రులంతా ఆలోచించి ఓటు వేయాలని, నాకు మద్దతు ఇస్తున్న సిపిఎం,సిపిఐ, ఇతర పార్టీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అని ప్రకటించారు. భారీ మెజారిటీ సాధించేందుకు బిఆర్ఎస్ పావులు కదుపుతోంది. వడ్లకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు మాట మార్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు పట్టభద్రులే తగిన బుద్ధి చెప్పాలని ఖమ్మంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలనే,అందుకే >>2

# మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు!

### పోలింగ్ రోజున ఇవిఎంల ధ్వంసం కేసులో రామకృష్ణారెడ్డి ప్రధాన నిందితుడు

### సంగారెడ్డిలోని ఓ గెస్ట్‌హౌస్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం

### ఇంకా పరారీలో ఉన్నట్లు మరికొందరి కథనాలు



మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేరాభియోగాన్ని ధృవీకరిస్తూ ఎపి పోలీసులు విడుదల చేసిన సిసి పుటేజీ. పక్కన పిన్నెల్లి (ఫైల్)

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలో వీవీప్యాట్‌లను, ఈవీఎంలను ధ్వంసం చేసి అరాచకం సృష్టించిన ఘటనలో కొన్ని రోజులుగా పరారీలో వున్న వైకాపా ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని సంగారెడ్డి పరిధిలో బుధవారం పిన్నెల్లిని అరెస్టు చేసినట్లు సమాచారం అందుతోంది. ఎమ్మెల్యే పిన్నెల్లి కోసం ఉదయం నుంచి గాలించిన పోలీసులు,ఎట్టకేలకు ఆయనను అరెస్ట్ చేశారు. అయితే పోలీసుల కళ్లుగప్పి పరారయ్యేందుకు పిన్నెల్లి విఫలయత్నం చేశారని ప్రచారంజరిగింది. ఈవిఎంల ధ్వంసంపై వీడియోలు వెల్లడైన తరువాత ఈ విషయం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి రావడంతో దీనిపై తీవ్రంగా స్పందించిన సిఈసి అధికారులు పిన్నెల్లి ఎక్కడున్నా వెంటనే అరెస్టు చేయాలని ఎపి పోలీసులకు ఆదేశించడం తెలిసిందే. దీంతో వారం రోజులుగా పరారీలో వున్న పిన్నెల్లి కోసం ఎపి పోలీసులు గాలించగా అతను తెలంగాణలోని సంగారెడ్డి పరిధిలో గల ఇస్నాపూర్ వద్ద ఓ ఫ్యాక్టరీ గెస్ట్ హౌస్‌లో తలదాచుకున్నట్లు సమాచారం అందడంతో తెలంగాణ పోలీసుల సహాయంతో ఎపి పోలీసులు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గెస్ట్ హౌస్‌పై దాడిచేసి పిన్నెల్లిని అరెస్టు చేశారని తెలిసింది. అంతకు ముందు తన అరెస్టుకు ఎపితో పాటు తెలంగాణ పోలీసులు వస్తున్నా రన్న సమాచారంతో వారం రోజులుగా తెలంగాణలోని పలు ప్రాంతాలకు మకాం మార్చిన పిన్నెల్లి బుధవారం ఉదయం ఇస్నాపూర్ వద్ద తనకు బాగా తెలిసిన పారి శ్రామికవేత్తకు చెందిన ఫ్యాక్టరీ గెస్ట్ హౌస్‌కు వెళ్లారు. అయితే తన లొకేషన్ ఎవరికీ తెలియకుండా వుండేందుకు వాహనాలను, సెల్‌ఫోన్లను కూడా ఆయన వేరే వ్యక్తులకు ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో పిన్నెల్లి ప్రయాణించిన వాహనం డ్రైవర్‌ను మొదట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా ఆయన గెస్ట్‌హౌస్‌లో వున్నట్లు తెలిసింది. దీంతో పోలీసులు వెంటనే సదరు గెస్ట్‌హౌస్‌పై దాడిచేసి అక్కడ వున్న పిన్నెల్లిని అరెస్టు చేసినట్లు తెలిసింది. అయితే అరెస్ట్ >>2



## జూన్ 11లోగా రుతుపవనాలు తెలంగాణ రాక

### రెండు రోజులుగా 45 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే22:** జూన్ మొదటి వారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. నైరుతి రుతుపవన గమనం ఆశాజనకంగా ఉందని జూన్ 11వ తేదీలోపే రాష్ట్రానికి రుతుపవనాలు వస్తాయని అంచనా వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఏడాది రుతుపవనాలు మే నెఖాలరుకే కేరళను తాకనున్నట్లు అధికారులు వివరించారు. ఆ తర్వాత కేరళ నుంచి ఏపీలోని రాయలసీమ మీదుగా తెలంగాణను >>2

## దేవుడిపై ఒట్లుపెట్టి ప్రజలకు పంగనామాలు

### రైతులను మళ్లీ మోసగించిన కాంగ్రెస్

### రెండు లక్షల రుణమాఫీ ఊసేలేదు

### కౌలు రైతులకు రూ. 15 వేలు ఇవ్వలేదు

### మీడియాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, మే 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారం వచ్చిన 100రోజుల్లో రైతు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి అమలు చేయకుండా రైతాంగాన్ని నిలువునా దగా చేసిందన్నారు. రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఇచ్చిన హామీల విషయంలో ఒట్లు పెట్టి మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు. వరి క్వింటాలుకు రూ.500లు ఇస్తామన్నారు. అది ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేసేలా ఆలోచన చేయడం లేదన్నారు. రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక నయవంచన చేస్తుందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను మరిచి పార్లమెంటు ఎన్నికల సమయంలోనూ అనేక రకాల కొత్త హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక వందరోజుల్లోనే రుణమాఫీ చేస్తామని చెప్పి అమలు చేయలేదు. ఆగస్టుకు వాయిదా వేసి అన్యాయం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సోనియాగాంధీ జన్మదినం రోజున డిసెంబరు 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిచారు. బ్యాంకులకు అప్పులు కట్టొదని, ఒకవేళ కడితే వెంటనే కొత్తగా రుణాలు తీసుకోండి, రుణమాఫీ చేస్తామంటూ రైతులను నమ్మించేలా రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ప్రచారం చేశారు. వరిపంటకు రూ.500 బోనస్ అని ప్రకటించి ఈ రోజు సన్నవడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కలు నొక్కుతున్నారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ మాట మార్చిందన్నారు. సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ తాజాగా ప్రకటించి మెజార్టీ రైతులకు చెయ్యిచ్చిందన్నారు.

రాష్ట్రంలో సన్నవరి పండించేది తక్కువ మందే వానాకాలంలో 70 శాతం పైగా దొడ్డురకం వరిసాగు చేస్తారు. యాసంగిలో 90శాతం మంది రైతులు దొడ్డురకం సాగుచేస్తారన్నారు. రైతుల నుంచి దొడ్డు బియ్యం కొనేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని, అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది ఏమిటన్నారు. రాష్ట్ర అవసరాల కోసం అదనంగా సన్నబియ్యం సేకరించవచ్చునని, కానీ కేంద్రం ఎంఎస్‌పి ప్రకారం కొనుగోలు చేస్తామంటున్న రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌తో సహా దొడ్డు వడ్లను సేకరించవచ్చు అన్నారు. కానీ దొడ్డు వడ్లను బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. బాయిల్డ్ రైస్ ఎంతవచ్చినా రైతుల నుంచి కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్రమోడి గతంలోనే ప్రకటిచారు. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్న చందంగా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా ముందుకొచ్చినప్పుడు >>2

## నాలుగు నెలలైనా జాడలేని నిధులు

### బిల్లులు చెల్లించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

### సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

### ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద సర్పంచ్‌ల ఆందోళన



బుధవారం హైదరాబాద్‌లోని ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లు

**హైదరాబాద్, మే 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంచాయతీలకు సంబంధించిన నిధులు నిర్వహించిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషనర్‌ను తెలంగాణ సర్పంచులు కోరారు. బుధవారం రాష్ట్ర అధ్యక్షుల సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో మాసాబ్‌ట్యాంక్ ఎన్నికల సంఘం వద్ద ఆందోళనకు దిగారు. అనంతరం ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ప్రజాప్రభుత్వం అన్న ఈకాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై నిర్లక్ష్యం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు ఎక్కువగా ఉన్నారని కక్షసాధింపు చర్యలు చేపడుతుందన్నారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు నిర్వహించాలని చూసేనత ప్రభుత్వంపై తిరుగుబాటు చేసేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. నాలుగు నెలలు దాటిన ఈ >>2

## అవతరణ వేడుకలకు కెసిఆర్!

### ఆహ్వానించనున్న రేవంత్ సర్కార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే22:** తెలంగాణ ఏర్పడిన పదేండ్లకురాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రేవంత్ సర్కార్‌కు ప్రభుత్వ పరంగా అదే తొలిపండుగ. దీంతో ధూమ్‌ధామ్‌గా వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అవతరణ దినోత్సవాన్ని పరేడ్‌గ్రౌండ్స్‌లో పదివేల మందితో ఘనంగానిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం రావడంతో తెలంగాణ ఇచ్చిన సోనియాని ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ సాధనం కోసం వేలాదిమంది ఉద్యమించినా ప్రధాన ఉద్యమకారుడిగా తెలంగాణ తొలి సిఎంగా కెసిఆర్‌కు పేరు ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం రోజు సోనియాతో పాటు, కెసిఆర్‌ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం పంపనున్నట్లు సమాచారం. అయితే రేవంత్ సర్కార్ పంపే ఆహ్వానం స్వీకరించి సోనియా గాంధీ పాల్గొనే సన్మాన కార్యక్రమానికి కెసిఆర్ హాజరవుతారా లేదా? అనే చర్చ సాగుతోంది.

## ఫరీద్‌కోట్ పార్లమెంట్ పరిశీలకుడుగా భట్టి 3లో

# చంచల్‌గూడ జైలుకు ఎసిపి

### రెండు వారాల రిమాండ్ విధించిన కోర్టు

### ఉమామహేశ్వరరావు అక్రమాస్తులు రూ.50 కోట్లు పైనే

### అక్రమాలపై ఎసిబికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు



**హైదరాబాద్, మే 22, ప్రభాత వార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబి అధికారులు అరెస్టు చేసిన సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరావు అక్రమాస్తులు 50 కోట్ల రూపాయలను దాటాయి. ఇందులో భారీగా నగదుతో పాటు బంగారు, వెండి నగలు, స్థిర చరాస్తులు వున్నాయి. ఇదే సమయంలో ఉమామహేశ్వరరావు తన అక్రమాస్తులను కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేరిట వుంచినట్లు ఎసిబి గుర్తించింది. దీనిపై విచారణ సాగుతోంది. ఇదే సమయంలో ఉమామ హేశ్వరరావు అక్రమా లపై పెద్ద సంఖ్యలో బాధితులు ఎసిబి అధికారులను కలిసి ఫిర్యాదు చేయసాగారు. మరోవైపు ఉమామహేశ్వరరా వును ఎసిబి అధికారులు బుధవారం నాడు నాంపల్లి లోని ఎసిబి కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారంచిన న్యాయమూర్తి నిందితుడికి రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబికి చిక్కిన సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావు అక్రమాలు ఒక్కోటి వెలుగుచూడసాగాయి. సిసిఎస్‌లో కీలకమైన ప్రీ లాంచ్ గోల్‌మాల్ సాహితి ఇన్ ఫ్రా కేసును ఆయన విచారిస్తుండడం తెలిసిందే. రెండు వేల కోట్ల రూపాయలకు పైగా అమాయకులను ముంచిన ఈ సంస్థ రెండేళ్ల క్రి తం బిచాణా ఎత్తేయడం విదితమే. పటాన్‌చెరు కేంద్రంగా సాగిన ఈ స్కాం భారీగా వుండడంతో సిసిఎస్‌కు బదిలీ చేశారు. ఈ కేసు విచారణను ఎసిపి ఉమామహే శ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. సిసిఎస్‌ద్వారా తమకుఇంతవరకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు పలుమార్లు ఆరోపించడంతో పాటు పోలీసుల తీరుపై విమర్శలు చేశారు. ఇప్పుడు ఉమామహేశ్వరరావు ఎసిబికి అక్రమాస్తుల కేసులో దొరడంతో సాహితీ ఇన్‌ఫ్రా కేసులో కూడా ఇతను దండిగానే నొక్కేసి వుంటాడని అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే విషయమై గతంలో సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు చేసిన ఆరోపణలను ఎసిబి అధికారులు పరిశీలిస్తున్నారు. అంతకు ముందు ఉమామ హేశ్వరరావు ఇబ్రహీంపట్నం ఎసిపిగా వున్నప్పుడు ఓ భూకబ్జా కేసులో బాధితుడి పక్షాన కాకుండా నిందితుడి పక్షాన నిలిచి 50 లక్షల రూపాయలు కాజేసినట్లు ఆరో పణ లు వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా బాధితుడే మీడియాకు చెప్పడంతో పాటు తాజాగా దీనిపై ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంతకు ముందు సిఐగా ఇతను పనిచేసిన పలు చోట్ల కూడా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని ఎసిబి దృష్టికి వచ్చింది. సర్వీసులో వుండగా పలుమార్లు సస్పెండ్ అయిన ఉమామహే శ్వరరావుకు వరుసగా కీలక పోస్టింగులు ఎలా దక్కాయనే దా నిపై ఎసిబి అధికారులు విచారిస్తున్నారు. అవినీతి ఆరోపణలు వున్న ఉమామహేశ్వరరావుకు సిసిఎస్‌లో పోస్టింగ్ ఇవ్వడంతో పాటు వేల కోట్ల రూపాయల స్కాం కేసు సాహితి ఇన్‌ఫ్రా విచారణ బాధ్యతలను ఎలా అప్పగించారనే దానిపైనా ఎసిబి అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు ఉమామహేశ్వరరావును అరెస్టు చేశాక బుధవారం అతన్ని బంజారాహిల్స్‌లోని >>2



## భవిష్యత్‌లో దొడ్డు ధాన్యానికి బోనస్

### -మంత్రి తుమ్మల

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** భవిష్యత్‌లో దొడ్డు ధాన్యానికి కూడా క్వింటాలు 500 రూపాయల మేర బోనస్‌ను వర్తింప చేస్తామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న ధాన్యం ఉత్పత్తి చేసుకునేందుకే ఈ బోనస ప్రథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలంగాణలో సన్న వరిరకాల సాగునుపెంచేందుకు ఈ బోనస్ అన్నారు. అంగన్వాడీలు, మధ్యాహ్న భోజనం పథకంతో పాటు, పేదలు, >>2



బుధవారం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలేశుని దర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

## కొత్త ప్రభుత్వంతో సత్సంబంధాలు సాగిస్తాం

>> ఉన్నారని, వాతావరణం అనుకూలించి సకాలంలో వర్షాలు కురవడంతో నీటిసమస్య తీరిందన్నారు. ఏపిలో కొత్తప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రముఖ్యమంత్రిని కలుస్తానన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి కరువు పరిస్థితులు తొలగిపోవాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకున్నానన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా తిరుమలకు చేరుకుని బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారంవద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ ఓఎస్‌డి సత్రేనాయక్ స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ముఖ్యమంత్రి కుటుంబం అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నుదుటిన తిలకం ధరించి ఆలయంలోపల రేవంత్‌రెడ్డి ఆద్యంతం భక్తితో కనిపించారు. చిరునవ్వుతో అందరినీ పలకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయనను, కుటుంబసభ్యులను భక్తులు పలకరించారు. మనవడి పుట్టువెంట్రుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తిరుగుప్రయాణమయ్యారు.

## ఆశాజనకంగా ఖరీఫ్

### 1.51 కోట్ల ఎకరాల్లో సాగు

### వ్యవసాయ శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఖరీఫ్ సీజను ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు జూన్ 7, 8 తేదీల్లో రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పింది. ఈ మేరకు దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. గత ఏడాది సాగైన 1.41 కోట్ల ఎకరాల సాగుతో పోలిస్తే ఈ వచ్చే సీజనులో 11 లక్షల 19 వేల ఎకరాల్లో అధికంగా సాగు చేస్తారని పేర్కొంది. మొత్తంగా రానున్న ఖరీఫ్ సీజనులో 1.51 కోట్ల ఎకరాలకు పైగా పంటలు సాగవుతాయని తెలిపింది. ఇందులో 66 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 55 లక్షల ఎకరాల్లో పత్తి వేస్తారని అంచనా వేసింది.

వేరుశెనగ మినహా ఇతర అన్ని పంటల విస్తీర్ణంలో పెరుగుదలను చూపించింది. వరి నాట్లు గత ఏడాది కంటే 5,748 ఎకరాల్లో, పత్తి ఏకంగా 10.07 లక్షల ఎకరాల్లో అధికంగా సాగవుతుందని అంచనా వేసింది. ఇక మొక్కజొన్న 67 వేల ఎకరాలు, ఆయిల్ పామ్ 66,178 ఎకరాలు, సోయా 42, 068 ఎకరాలు, జొన్న 8,446 ఎకరాలు, మిరప 5,808 ఎకరాలు పెరుగుతుందని వెల్లడించింది. కాగా వేరుశెనగ 844 ఎకరాలు, మామిడి 14,141 ఎకరాలు తగ్గుతుందని అంచనా వేసింది.

## టిఎస్ఆర్టీసీ... ఇక టీజీఆర్టీసీ.. ఆధికారిక ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** తెలంగాణ బస్సు పేరు మారింది. ఇప్పటి వరకూ ఉన్న టీఎస్ఆర్టీసీ పేరు టీజీఆర్టీసీగా మారింది. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ మార్పు చేసినట్లు తెలంగాణ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అధికారికంగా ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాలనలో పలు కీలక మార్పులు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే టీఎస్ పేరును టీజీగా మార్చింది. త్వరలో టీఎస్ఆర్టీసీ ఇక నుంచి టీజీఎస్ఆర్టీసీగా లోగో మార్పులు చేసి కొత్త లోగోను ప్రకటిస్తామని సంస్థ అధికారులు వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చడం జరిగిందనీ సజ్జన్నార్ వివరించారు. ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సలహాలు, సూచనలతో పాటు ఏవైనా ఫిర్యాదులు ఉంటే మార్చిన ఈ ఖాతాల ద్వారా తమ దృష్టికి సమాచారం తీసుకు రావాలని సూచించారు. తెలంగాణ ఆర్టీసీ అందిస్తున్న సేవల గురించి తెలుసుకునేందుకు ఎక్స్ ఖాతాలను ఫాలో కావాలని ఈ సందర్భంగా సజ్జన్నార్ వెల్లడించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 353807
2nd Prize Rs.7000/- 29671
3rd Prize Rs.3500/-
03498 15887 31367 34589 50588
60332 62434 74254 76683 96921
4th Prize Rs.200/-
0219 3276 4192 4559 5017 5206 5381
7785 7930 9770
5th Prize Rs.100/-
1612 2424 2671 2952 5717 6653 7314
9326 9593 9959
6th Prize Rs.50/-
0276 2644 3917 4657 6196 7763 9169
0816 2834 4018 4766 6255 7793 9179
0868 2837 4024 4993 6476 7914 9301
1097 2851 4062 5020 6657 8046 9524
1288 2889 4093 5157 6710 8048 9529
1292 2896 4219 5168 6942 8087 9667
1624 2906 4242 5252 7067 8090 9774
1915 2931 4243 5393 7099 8142 9782
2164 3201 4365 5514 7261 8187 9785
2228 3232 4379 5544 7316 8251 9957
2291 3250 4450 5562 7336 8406
2526 3258 4483 5720 7347 8508
2549 3418 4506 5727 7420 8702
2578 3825 4555 5780 7507 8768
2607 3915 4597 6148 7701 8975

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 692503
2nd Prize Rs.7000/- 56529
3rd Prize Rs.3500/-
03461 07410 23441 30731 42889
45632 56337 75059 84909 86011
4th Prize Rs.200/-
0962 1212 1332 3327 4507 4989 5047
5631 6202 6293
5th Prize Rs.100/-
0123 1476 2682 3458 3958 5740 8502
8934 9479 9506
6th Prize Rs.50/-
0051 1683 3601 4917 7122 7740 8877
0187 1787 3646 4930 7181 7831 9198
0472 1958 3675 5057 7276 7848 9267
0479 2032 3830 5063 7291 7914 9299
0496 2169 3904 5651 7356 8128 9330
0544 2384 4044 5730 7373 8149 9382
0730 2462 4146 5978 7458 8164 9508
0751 2500 4170 5992 7576 8174 9542
0797 2630 4337 6040 7589 8263 9786
0834 2653 4425 6083 7591 8412 9815
0990 2809 4455 6340 7623 8497
1010 2822 4643 6616 7627 8755
1107 3409 4751 6818 7632 8785
1181 3483 4898 7013 7668 8827
1559 3571 4913 7114 7680 8838

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 522916
2nd Prize Rs.7000/- 68988
3rd Prize Rs.3500/-
07051 12255 18085 28048 45279
52931 59692 60833 87988 94223
4th Prize Rs.200/-
2228 2267 2716 2768 3287 4732 5374
6405 9118 9891
5th Prize Rs.100/-
0447 0664 1553 1857 2215 2312 2599
6262 9373 9492
6th Prize Rs.50/-
0080 1990 3238 5595 6978 8582 9219
0141 2027 3460 5786 7101 8618 9272
0745 2106 3694 5889 7167 8641 9280
0863 2122 3845 5900 7268 8661 9498
0877 2334 3899 5969 7285 8693 9525
0891 2345 3927 6046 7556 8706 9582
1103 2585 3960 6141 7601 8732 9825
1189 2620 4417 6147 7650 8790 9954
1221 2624 4577 6324 7692 8795 9971
1279 2823 4603 6328 7782 8819 9991
1281 2905 4906 6681 7918 8826
1379 3005 5257 6761 7987 8880
1482 3013 5346 6779 8067 8898
1726 3052 5526 6815 8292 8994
1966 3211 5544 6961 8300 9016

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 985715
2nd Prize Rs.7000/- 31728
3rd Prize Rs.3500/-
33940 35438 36196 43180 48594
74746 77912 81055 94535 95730
4th Prize Rs.200/-
0804 2805 5440 5452 6764 6816 6951
7373 9093 9350
5th Prize Rs.100/-
0288 0940 4342 5026 5078 5086 7555
7756 8859 8939
6th Prize Rs.50/-
0030 1994 3785 5478 6541 8219 9036
0069 2471 3891 5494 6655 8232 9049
0281 2563 4083 5694 6860 8319 9363
0379 2602 4113 5754 6874 8433 9416
0393 2684 4131 5781 6927 8495 9472
0401 2698 4217 5811 7183 8514 9616
0645 2745 4264 5867 7352 8564 9687
0690 2840 4293 6057 7464 8567 9696
0696 2898 4503 6158 7524 8643 9708
1118 2966 4669 6267 7530 8793 9835
1257 3193 4672 6303 8014 8834
1308 3223 4718 6307 8053 8845
1371 3345 4724 6375 8160 8906
1594 3464 5017 6401 8181 8918
1722 3624 5075 6525 8217 8955

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 856437
2nd Prize Rs.7000/- 87902
3rd Prize Rs.3500/-
07019 35886 45580 53200 58071
63426 82713 87956 90800 95872
4th Prize Rs.200/-
0183 1114 1409 3004 4877 5309 5881
9526 9539 9681
5th Prize Rs.100/-
1953 2393 3257 3574 6390 6490 6505
6952 8379 8997
6th Prize Rs.50/-
0024 1265 2645 4298 6062 7202 8699
0174 1357 2876 4334 6112 7313 8830
0327 1502 2953 4455 6114 7366 9093
0354 1663 2991 4560 6149 7582 9096
0393 1738 3129 4776 6159 7598 9210
0446 1765 3318 4908 6183 7725 9269
0688 1941 3364 5028 6232 7812 9326
0692 2146 3369 5123 6256 8150 9481
0694 2150 3374 5352 6464 8199 9752
0942 2155 3516 5445 6583 8225 9895
0968 2243 3557 5638 6684 8356
1173 2345 3916 5656 6742 8569
1190 2478 4035 5691 6789 8572
1200 2496 4094 5801 6944 8591
1234 2644 4222 5802 7050 8676

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 725470
2nd Prize Rs.7000/- 25863
3rd Prize Rs.3500/-
22548 32320 41182 49889 64692
70337 76277 96696 97788 99228
4th Prize Rs.200/-
1764 3036 3586 4569 5339 5722 5883
6921 9195 9714
5th Prize Rs.100/-
2668 4574 4990 5001 5649 7380 7422
8869 9121 9580
6th Prize Rs.50/-
0086 1589 3290 5508 6592 8126 8865
0167 1649 3388 5533 6620 8160 8946
0512 1695 3448 5549 6823 8187 8958
0518 1895 3800 5608 6838 8197 8995
0545 2054 3845 5751 7074 8238 9063
0562 2064 4007 5818 7123 8302 9089
0575 2079 4014 5946 7270 8346 9493
0826 2195 4031 6149 7291 8360 9612
0856 2239 4322 6175 7388 8418 9690
0932 2394 4545 6235 7733 8522 9825
1241 2557 4617 6271 7825 8588
1310 2625 4647 6296 7871 8678
1370 3052 5115 6363 7904 8734
1523 3073 5116 6437 7965 8767
1545 3131 5274 6525 7969 8786

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 449343
2nd Prize Rs.7000/- 82185
3rd Prize Rs.3500/-
26904 28925 32617 36428 43624
49268 61218 70007 81756 86526
4th Prize Rs.200/-
1415 1518 4185 4297 5932 6022 6452
7187 7988 9976
5th Prize Rs.100/-
0392 1427 1799 2769 3316 4092 7240
7882 9210 9589
6th Prize Rs.50/-
0066 1850 3013 4674 5923 7552 8578
0086 1906 3145 4873 6032 7673 8623
0110 1931 3253 4925 6174 7767 8792
0171 1936 3388 5025 6290 8023 8844
0524 1980 3480 5053 6443 8133 9053
0635 2088 3583 5075 6457 8147 9092
0706 2187 3623 5084 6563 8180 9114
0829 2218 3838 5095 6640 8183 9259
1051 2242 3959 5138 6664 8191 9332
1265 2316 4013 5399 6699 8257 9505
1550 2361 4067 5413 6725 8287
1583 2561 4327 5435 6739 8301
1692 2602 4443 5472 7044 8329
1758 2651 4465 5705 7093 8343
1818 2893 4520 5763 7137 8506

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 258767
2nd Prize Rs.7000/- 12703
3rd Prize Rs.3500/-
34843 39387 46058 49907 59645
80433 88941 93718 95977 96196
4th Prize Rs.200/-
1205 5239 5457 5514 6179 6548 7526
8827 9347 9547
5th Prize Rs.100/-
0468 2684 3730 3919 6315 7321 7717
7832 8288 8829
6th Prize Rs.50/-
0026 0922 2641 4117 5165 7397 8800
0040 0937 2725 4138 5337 7497 9136
0050 1069 2766 4151 5576 7661 9183
0099 1108 2769 4218 6318 7760 9204
0177 1162 3063 4296 6354 7877 9206
0196 1345 3084 4428 6487 7902 9324
0369 1408 3106 4447 6720 8024 9340
0403 1427 3349 4527 6893 8239 9710
0412 1715 3382 4541 7081 8405 9898
0722 1787 3534 4549 7099 8410 9996
0775 2178 3584 4556 7114 8478
0796 2355 3785 4632 7133 8603
0867 2377 3843 4732 7169 8727
0891 2557 4034 4735 7174 8729
0906 2604 4073 4904 7283 8777

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 947388
2nd Prize Rs.7000/- 44815
3rd Prize Rs.3500/-
05529 10233 20300 33486 67907
74156 77487 77779 85260 98895
4th Prize Rs.200/-
0605 0623 1452 2053 4056 5181 5243
8163 9002 9480
5th Prize Rs.100/-
0492 2173 3606 3711 4121 5019 6769
6784 7955 9045
6th Prize Rs.50/-
0088 1387 2742 4188 6258 7534 8839
0137 1495 2845 4197 6284 7550 8931
0199 1551 3046 4250 6388 7553 9098
0228 1700 3170 4258 6482 7598 9198
0364 1834 3239 4696 6620 7670 9230
0622 2108 3370 4697 6761 7687 9347
0838 2131 3471 4860 6802 7768 9675
0863 2210 3475 4945 6836 7923 9770
1108 2280 3523 5045 6865 8144 9773
1159 2321 3738 5160 6870 8451 9783
1173 2518 3866 5211 6883 8464
1223 2562 3901 5309 6996 8505
1330 2576 4064 5472 7063 8567
1348 2578 4092 5909 7162 8715
1349 2621 4152 6033 7363 8751

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 652141
2nd Prize Rs.7000/- 37431
3rd Prize Rs.3500/-
07917 11504 24517 26154 38708
45642 45826 66345 84125 88135
4th Prize Rs.200/-
0153 1681 2057 2071 2109 2137 2319
4879 7338 9195
5th Prize Rs.100/-
1210 1566 3035 3327 5235 6244 7052
7774 7926 9794
6th Prize Rs.50/-
0043 1677 3007 4585 5452 6973 8868
0163 1706 3237 4591 5508 7066 8875
0400 1714 3255 4675 5578 7078 8932
0555 1842 3257 4739 5613 7297 9145
0705 1852 3378 4783 5665 7349 9327
0721 1964 3420 4792 5730 7361 9342
0728 2000 3499 4804 5849 7617 9469
0859 2163 3518 4807 5990 7720 9682
1077 2245 3578 4900 6267 8007 9709
1142 2291 3581 5030 6304 8115 9921
1152 2304 3651 5035 6379 8219
1285 2348 3825 5223 6410 8497
1325 2358 4201 5338 6545 8500
1483 2641 4265 5409 6647 8747
1506 2685 4349 5435 6953 8786

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 237817
2nd Prize Rs.7000/- 72833
3rd Prize Rs.3500/-
15717 26434 37170 48436 59186
59844 61879 72501 83693 94855
4th Prize Rs.200/-
0602 2302 3896 4613 5345 6334 6386
6819 8873 9197
5th Prize Rs.100/-
0082 0916 1259 2103 2467 6234 6692
7179 8094 9033
6th Prize Rs.50/-
0020 1312 2494 3789 5367 6666 8517
0199 1406 2580 3853 5392 6813 8682
0471 1453 2662 4211 5424 6820 8691
0505 1483 2672 4301 5506 7062 9087
0507 1738 2699 4418 5530 7127 9304
0519 1804 2842 4524 5601 7220 9663
0545 1970 2967 4548 6176 7389 9711
0584 2000 3224 4559 6223 7392 9815
0621 2020 3303 4801 6305 7453 9896
0632 2106 3333 4813 6393 7664 9918
0711 2109 3437 5064 6541 7950
1023 2129 3621 5087 6561 8231
1100 2159 3692 5160 6568 8264
1127 2344 3750 5274 6570 8302
1144 2465 3781 5294 6665 8319

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 371534
2nd Prize Rs.7000/- 82315
3rd Prize Rs.3500/-
14148 14657 14866 25396 25641
36315 47569 58131 69392 71858
4th Prize Rs.200/-
2061 2211 2534 2896 3447 4060 5103
6012 7242 8416
5th Prize Rs.100/-
1449 1572 2392 2574 3786 4887 5300
6373 8727 9677
6th Prize Rs.50/-
0066 2183 3445 4596 6485 7858 9395
0298 2221 3467 4734 6517 7921 9401
0315 2240 3568 5352 6542 8101 9478
0537 2255 3603 5410 6595 8122 9547
0570 2280 3761 5560 6896 8325 9670
0665 2548 3766 5736 7010 8379 9689
0876 2770 3976 5895 7099 8509 9706
0972 2788 4009 5944 7236 8548 9917
1045 2883 4064 5957 7316 8634 9942
1518 2940 4089 5986 7332 9038 9974
1692 2999 4100 6271 7465 9064
1741 3098 4137 6302 7566 9118
1971 3108 4407 6316 7614 9186
2063 3212 4526 6361 7692 9317
2124 3265 4529 6431 7782 9348

## మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్టు!

>> వ్యవహారంపై పోలీసులు స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదు. తాము పిన్నెల్లిని అరెస్టు చేయలేదని, అతను ఇంకా పరారీలోనే వున్నాడని పోలీసులు చెబుతున్నారు. పిన్నెల్లి అరెస్టు విషయాన్ని గురువారం నాడు ఎపి పోలీసులు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకెళ్లి అక్కడ అధికారికంగా వెల్లడించే అవకాశం వుందని తెలుస్తోంది. పోలింగ్ రోజు ఎమ్మెల్యే పిన్నెల్లి తన అనుచరులతో కలిసి పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లోకి దూసుకెళ్లారు. ఈవీఎంను నేలకేసి కొట్టి ధ్వంసం చేసి వీరంగం సృష్టించారు. ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఈసీ ఘటనలో ఇప్పటి వరకు పిన్నెల్లిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తక్షణం అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి సాయంత్రం 5 గంటలలోగా నివేదిక ఇవ్వాలని సీఈఓ ముఖేష్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనపై టిడిపి నేత లోకేశ్ పెట్టిన ట్వీట్‌ను ఈసీ ప్రస్తావించింది. పిన్నెల్లి విదేశాలకు పారిపోయేందుకు యత్నిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో అన్ని ఎయిర్‌పోర్టులకు ఏపీ పోలీసులు అప్రమత్తం చేశారు. లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఐపిసి,ఆర్పీ,పిడిపిపి చట్టాల పరిధిలో పది సెక్షన్ల పిన్నెల్లిపై కేసులు నమోదు చేశారు. ఐపిసి కింద 143,147,448,427,353, 452,120బి సెక్షన్ల కింద కేసులు,పీడీపీపీ చట్టం కింద మరో కేసు నమోదు,ఆర్పీ చట్టం 131,135 సెక్షన్లతో కేసులు నమోదు చేశారు. ఈనెల 20నే పిన్నెల్లిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రం 202లో ఈవీఎంను ధ్వంసం చేసన ఘటనలో ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డిని నిందితుడగా చేర్చినట్లు పోలీసులు తెలిపారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రం 202తో పాటు ఏడు కేంద్రాల్లో ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఈవీఎంల ధ్వంసానికి సంబంధించిన అన్ని వీడియో ఫుటేజీలను జిల్లా ఎన్నికల అధికారులు తమకు అందజేశారని, దీంతో ఎమ్మెల్యే పేరును నిందితుడిగా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వ్యక్తులందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపికి చెప్పాలని సీఈఓ ముకేశ్‌కుమార్ మీనాను ఆదేశించింది.



పోలీసులు స్వాధీనం చేసుకున్న పిన్నెల్లి కారు

## వేడెక్కిన ఎమ్మెల్సీ పోరు

>> పట్టభద్రులంతా ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ సహా హాలియాలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన,అమలుకు సాధ్యంకానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మాయ మాటలు చెప్పే వారిని పెద్దల సభకు పంపవద్దని,విద్యావంతులనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి,అరచేతిలో వైకుంఠం చూపించి, మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టారన్నారు. కెసిఆర్ ఆల్‌రెడీ రైతుబంధు ఇస్తున్నారు కదా, కాంగ్రెస్ రూ.15వేలు ఇస్తుందని, కెసిఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే,కాంగ్రెస్ 2లక్షల రుణమాఫీ చేస్తుందం అంటూ మాయలో పడ్డారని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీల పేరుతో రకరకాల మాయమాటలు చెప్పి, అవి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు. గతంలో ప్రజలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి పట్టభద్రులను అవమానపరిచిన నాయకుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యే స్థానం కోసం పట్టభద్రులను అవమానపరిచారని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఆరోపించారు. అందుకు బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓట్లు అడిగే ముందు అనేక ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని బిజెపి కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ డిమాండ్‌చేశారు. సూర్యపేట జిల్లా కోదాడ, హుజూర్‌నగర్,ఖమ్మంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న ఈటల ఉపాధ్యాయుల మీద లాఠీ ఝులిపించిన కాంగ్రెస్ సర్కార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. అబద్దపు మాటలు చెప్పి మభ్య పెడుతున్న హస్తం పార్టీకి బుద్ధి చేప్పేందుకు విద్యావంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఉదయ్‌పూర్‌లో బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హిమాచల్ మాజీ సిఎం జైరాం ఠాకూర్, కంగనా తదితరులు

## దేవుడిపై ఒట్లుపెట్టి ప్రజలకు పంగనామాలు

>> రాష్ట్రప్రభుత్వం అడ్డకుంలు సృష్టించి రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేస్తోందన్నారు. అకాల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిచి మొలకెత్తుతున్న కొనుగోళ్లు మాత్రం నత్తనడకన నడుస్తున్నాయి. పంట పొలాల నుంచి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రలకు తరలించి వారాలు గడుస్తున్నా, మరోవైపు వర్షాకాలం తరుముకొసునతన్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం నామమాత్రంగా, నత్తనడకన కొనసాగుతున్నాయి. రైతులకు కంటిమీద కునుకులేదు, కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లో ఎప్పుడు తూకం వేస్తారోనని ఎదుచూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ధాన్యంపై 61శాతం ఎంఎస్‌పిని పెంచిందన్నారు. 2014లో ఎంఎస్‌పి రూ.1350 ఉంటే ప్రస్తుతం రూ.2200కు చేరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల మీద ప్రేమ ఉంటే సన్నవడ్లకు ప్రోత్సహించాలనుకుంటే రూ.1000లు బోనస్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు రావాల్సిన ప్రజావ్యతిరేకతను కేవలం 5నెలల్లోనే మూటగట్టుకుందన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తామంటూ చెప్తున్న కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన సోనియాగాంధీని ఆహ్వానిస్తారని ప్రశ్నించారు. 1500 మంది ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్నందుకు పిలుస్తున్నారా అంటూ ప్రశ్నించారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సకల జనులు సమ్మె చేసి అప్పటి యుపిఏ ప్రభుత్వం మెడలు వచ్చి తెలంగాణ సాధించుకున్నారన్నారు. నాడు సుష్మాస్వరాజ్ నేతృత్వంలో పోరాటం చేసింది బిజెపి అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సోనియాగాంధీ దెయ్యమంటూ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిట్టారు. ఇప్పుడు దేవత అంటూ పొగుడుతున్నారన్నారు.

## జూన్ 11లోగా రుతుపవనాలు తెలంగాణ రాక

>> చేరుకోవడానికి కనీసం ఐదు,ఆరు రోజుల సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోకి జూన్ 5 నుంచి 8 తేదీల మధ్యన ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఒకవేళ ఆలస్యమైనా జూన్ 2 వారంలో రాష్ట్రమంతటా విస్తరిస్తాయని స్పష్టం చేసింది. గతేడాది రుతుపవనాలు కేరళకే జూన్ 11న వచ్చాయని, అందుకే తెలంగాణలో జూన్ 20 తర్వాతే రుతుపవనాలు విస్తరించాయని వివరించింది. ప్రస్తుతం మహాసముద్రాల ఉపరితల ఉష్ణోగ్రతలు,వాతావరణ మార్పులన్నీ సానుకూలంగా ఉండటంతో ఈ ఏడాది రుతుపవనాలతో సాధారణ వర్షపాతం నమోదవుతుందని స్పష్టం చేసింది.

**ఐదు రోజుల పాటు అక్కడక్కడా వర్షాలు**

తెలంగాణలో రానున్న ఐదు రోజుల పాటు ఉరుములు,మెరుపులు,ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతారణ కేంద్రం తెలిపింది. ఈమేరకు ఈనెల 26 వరకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు వాతావరణం చల్లబడినా మరోసారి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రస్తుతం వర్షాలు అగిపోవడంతో పాటు ఉష్ణోగ్రతలు మళ్లీ పుంజుకుంటాయని వివరించింది. ఉష్ణోగ్రతలు మళ్లీ 45 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో మళ్లీ వడగాలులు మొదలవుతాయని అంటున్నారు. వేసవిలో ఇదే చివరి దశ అని పేర్కొన్నారు. అయితే,వచ్చే నాలుగు రోజులు మాత్రం హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వాతావరణం మేఘావృతమై ఉంటుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారంనాడు కుమురంభీమ్ మినహా అన్ని జిల్లాల్లో ఉరుములు,మెరుపులతోకూడిన వర్షాలు కురిసినట్లు పేర్కొంది. గురువారం ఉత్తరాది జిల్లాలైన ఆదిలాబాద్,నిర్మల్,కుమురంభీమ్, నిజామాబాద్,జగిత్యాల,మంచిర్యాల, రాజన్నసిరిసిల్ల,భూపాలపల్లి,ములుగు,కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. మే 24న కామారెడ్డి,సంగారెడ్డి,మెదక్,వికారాబాద్,మల్కాజిగిరి, హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్, భూపాలపల్లి,ములుగు,కొత్తగూడెం,ఖమ్మంలో వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. శనివారం కామారెడ్డి,మెదక్,వికారాబాద్,నారాయణపేట,మహబూబ్‌నగర్,వనపర్తి,జోగులాంబ గద్వాల్, నాగర్‌కర్నూల్ లలో వర్షం పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం సంగారెడ్డి,మెదక్, మల్కాజ్‌గిరి,వికారాబాద్,మహబూబ్‌నగర్,హైదరాబాద్,కొత్తగూడెం,ఖమ్మంలో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
విశాఖ ఉ.9.14
వర్జ్యం మ.1.23-3.03
దు.ఉ.10.02-10.54, 2) మ.3.15-4.07
శుభసమయం ఉ.7.40-8.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త వ్యక్తులు పరిచయమై మీరు చేపట్టిన కార్యక్రమాలకు గాను ప్రోత్సాహాన్ని ఇస్తారు.

**వృషభం :** అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** తొందపాటు నిర్ణయాలు తగదు. ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం తీసుకుంటారు.

**ధనుస్సు:** సన్మానాలు, వస్తులాభాలు పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం :** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరతాయి. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**కుంభం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు

**మీనం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## దొడ్డు ధాన్యానికి బోనస్

>> పెద్దోళ్ల సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. కాగా ధాన్యం కొనుగోళ్లపై జిల్లాకు ఒక ఐఏఎస్‌తో సమీక్షిస్తున్నామన్నారు. తరుగు, తాలు పేరుతో ధాన్యం కొనుగోళ్లలో కోతలు లేవని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వ హయంలో క్వింటాలుకు 7 నుండి 10 కిలోల వరకూ తరుగు తీసేవారని, తమ ప్రభుత్వం దానికి అడ్డుకట్ట వేయడంతో రైతులకు 150 నుండి 200 రూపాయల వరకూ అదనపు లబ్ది చేకూరుతోందని వెల్లడించారు. అలాగే రైతులు నష్టపోకుండా పంటల బీమాను అమలు చేసి, దాని ప్రీమియం కూడా 3 వేల కోట్ల రూపాయలు తామే భరిస్తామన్నారు.

## జైలుకుఎసిపి

>> ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించి కొన్ని గంటల పాటు వి చారించారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి కి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించాక నేరుగా ఎసిబి కోర్టులో హాజరు పరిచారు. కాగా ఈ కేసును విచారించిన న్యా యమూర్తి నిందితుడికి రెండు వారాల రిమాండు విధించారు. దీని తరు వాత భద్రత మధ్య ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతకు ముం దు ఉమామహేశ్వరరావు అక్రమాస్తులకు సంబంధించి 14 చోట్ల ఎసిబి అధికారులు సోదాలు చేశారు. తెలంగాణతో పాటు ఎపిలోనూ ఈ సోదాలు జరిగాయి. ఉమామ హేశ్వరరావు కొనుగోలు చేసిన 17 ఆస్తులతో పాటు ఇతర వస్తువులను ఎసిబి అధికారులు జప్తు చేశారు. కాగా ఉమామహేశ్వరరావు బినామీలుగా వున్న అతని బంధువులు, సన్నిహితుల వివరాలను ఎసిబి అధికారులు సేకరిస్తున్నారు.

**కస్టడీకి కోసం ఎసిబి అధికారుల పిటిషన్...?**

ఇదిలావుండగా అక్రమాస్తుల కేసులో అరెస్టయిన సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వరరావు గోల్‌మాల్ వ్యవహారాలపై మరింత సమాచారం రాబట్టేందుకు అతన్ని వారం రోజుల పాటు కస్టడీకి తీసుకో వాలని ఎసిబి అధికారులు భావిస్తున్నారు. దీనిపై గురువారం ఎసిబి అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు సమా చారం.

## నాలుగు నెలలైనా జాడలేని నిధులు

>> ప్రభుత్వం గ్రామపంచాయతీలకు చిల్లిగవ్వకూడా ఇవ్వకపోవడం ప్రజాపాలన ఎలా అవుతుందన్నారు. గ్రామపంచాయతీల వర్కర్లు జీతాలు అందక వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. గ్రామాలలో ట్రాక్టర్ల డీజిల్ పైసలు లేక చెత్త తరలించక గ్రామాల్లో అపరిశుభ్రత పెరుగుతుందన్నారు. సర్పంచులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వం ఎన్నికలు పోవాలని చూస్తే సర్పంచ్‌లు పోరాటంతో పాటు ప్రాణత్యాగాలకు కూడా ఉన్నామని పేర్కొన్నారు.

## మేడిగడ్డను పరిశీలించిన సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ బృందం

### త్వరలో కేంద్ర సాయిల్, మెటీరియల్ రిసెర్చ్ నిపుణులు సందర్శించే అవకాశం

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** కాళేశ్వరం పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో బుధవారం మేడిగడ్డను సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ నిపుణులు బ్యారేజిని సందర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో వేయగా అది ఇప్పటికే మధ్యంతర నివేదిక రాష్ట్రప్రభుత్వంకు ఇచ్చింది. వర్షాకాలం లోగా మరమ్మతులు చేపట్టాలని అదే విధంగా గేట్లు ఎత్తి ఉంచాలని చంద్రశేఖర్ అయ్యర్ కమిటి ఇప్పటికే తన నివేదికలో స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌లా మార్గంగా నిర్ణయాలుతీసుకోకుండా ఎన్‌డిఎస్‌ఏ నిపుణులతో చర్చించి సమగ్ర పరీక్షల అనంతరం మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిల మరమ్మతులను చేపట్టాలని నిర్ణయానికి వచ్చింది. ఇటీవల జరిగిన కేబినెట్‌లో కూడా గత ప్రభుత్వపాలకుల రీతిలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని నాసిరక కట్టడాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మనం అబాసుపాలు కావొద్దని ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని దానికి అనుగుణంగానే చర్యలుచేపడుతోన్నది. బ్యారేజిల వద్ద పరీక్షలు కూడా స్థానికంగా ఉండే సంస్థలు కాకుండా ఎన్‌డిఎస్‌ఏ కమిటి సూచించిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలచేత చేయిస్తున్నది. ఆనకట్టవద్ద భూమిభౌతిక స్థితిని కూడా అంచనావేయడానికి ఢిల్లీలోని సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రిసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ఎన్‌జిఐఆర్‌ఐ నిపుణులను కూడా పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వంకు ఎన్‌డిఎస్‌ఏ సంస్థ సూచించింది. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థన మేరకు పూణెకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్‌స్టేషన్ నిపుణులు మేడిగడ్డకు చేరుకొని బ్యారేజిలో దెబ్బతిన్న కుంగిన ఏడో బ్లాక్ ప్రాంతాన్ని పరిశీలించింది.

ఎన్‌జిఆర్‌ఐ ప్రతినిధులు కూడా వచ్చే రెండు మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడానికి సమాయత్తం అవుతున్నట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేశాక అక్కడ బొగ్గు నిల్వలు ఉన్నాయా లేక భూమిలోపల పొరల్లో బలం ఎంతగా ఉందనే అంశంపై ఏవి పరీక్షలు చేపట్టాలో నిర్ణయించే అవకాశం ఉంది. వీలైనంత త్వరగా పరీక్షలు ప్రారంభించాలని ప్రభుత్వం కేంద్ర రంగ సంస్థలపై ఒత్తిడి పెంచింది. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి సిఫార్సు చేసిన పరీక్షల్లో కొన్ని వర్షాకాలంలో కంటే ముందు పూర్తి చేయాలని భావిస్తోంది. వర్షాలు పడితే ఒకసారి బ్యారేజిల్లోకి నీటి ప్రవాహం ప్రారంభమైతే ఈ పరీక్షలు చేపట్టడానికి ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున త్వరితగతిన పరీక్షలు ప్రారంభించాలని సర్కార్ భావిస్తోంది. మేడిగడ్డ బ్యారేజి తాత్కాలిక మరమ్మతు పనులు ఇప్పటికే ప్రారంభమైనాయి. కుంగిన దెబ్బతిన్న ప్రాంతంలో 11గేట్లు ఉండగా అందులో ఎనిమిది గేట్లు మూసి ఉన్నాయి. ఆనకట్ట పునరుద్ధరణలో భాగంగా తొలుత 15వగేటును గత శుక్రవారం ఎత్తివారు. వరదప్రవాహానికి గేట్ల మధ్య ఇరుక్కున్న చెత్తచెదారంను తీయిస్తున్నారు. వర్షాకాలంలో వరదను తట్టుకొనేలా ఏడో బ్లాక్‌లోని షీట్‌ఫైల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఎస్పీ, కాంగ్రెస్ రెండూ పాక్ సానుభూతిపరులే..

### లక్నో ప్రచారంలో ప్రధాని మోడీ



**లక్నో, మే 22:** పాకిస్థాన్ వద్ద అణుబాంబులున్నాయంటూ దేశప్రజలను భయపెట్టేందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఆ రెండు పార్టీలు పాకిస్థాన్‌కు సానుభూతిపరులుగా ఉన్నాయని తీవ్ర విమర్శలు చేసారు. లోక్‌సభ ఎన్నికల క్రమంలో చివరి విడత ఎన్నికలకోసం యుపిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న మోడీ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. 2017లో యూపిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి ప్రచారంచేసిన ఈ రెండుపార్టీలు ఓటమి చవిచూసాయని, ప్రస్తుతం మళ్లీ అవి కలిసి ప్రచారంచేయడం తనకు ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదం పేరుతో మనల్ని బెదిరించినవారు ప్రస్తుతం ఆహార ధాన్యాలకోసం అల్లాడుతున్నారని, పాకిస్థాన్ పని అయిపోయిందన్నారు. కానీ ఆదేశ సానుభూతిపరులైన ఎస్పీ, కాంగ్రెస్‌లు మాత్రం దేశాన్ని భయపెట్టేపనిలో బిజీగా ఉన్నాయన్నారు. పాక్‌వద్ద అణుబాంబులున్నాయనిమనం భయపడాలని వారంటున్నారని, ఈ 56 అంగుళాల ఛాతీగురించి వారికి తెలియదా ఇది వారి బలహీన కాంగ్రెస్‌ప్రభుత్వం కాదు. బలమైన మోడీ సర్కార్. చమనల్ని బెదిరించాలని ప్రయత్నించేవారిని భారత్ వదిలిపెట్టదని, వారి దేశర్శుంలోకి వెళ్లి మరీ వాళ్ల అంతుచూసిందనిమోడీ అన్నారు. బిజెపి బస్తీ లోక్‌సభ అభ్యర్థి హరిష్ ద్వివేదికి మద్దతుగా మోడీ ఎన్నికల ప్రచారంచేసారు. స్రవస్థిలో జరిగిన ర్యాలీలోమాట్లాడుతూ విపక్ష ఇండియ ఆకూటమికి మతతత్వం తీవ్రజాతి వివక్ష బంధుప్రీతం వంటి వ్యాధులున్నాయని ఇవికేన్సర్ కంటేప్రమాదకరమైనవ్యాధులని అన్నారు. మోడీ దేశవ్యాప్తంగా నాలుగు కోట్లమంది పేదలకు ఇళ్లు ఇచ్చారని, ఇపుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించినిళ్లను గుంజుకుని వాటిని తమ ఓటుబ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకుపైగా జన్‌ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారనివిమర్శించారు. మోడీప్రతిగ్రామానికివిద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్‌కనెక్షన్ కట్‌చేసి మళ్లీ చికట్లోకి తీసుకెళతాయని అన్నారు. బిజెపి ప్రతి ఇంటికీ మంచినీరు ఇస్తే విపక్షాలు మీ ఇంటిపంపులనుంచి నీటినితీసుకువెళ్లిపోతాయని విమర్శించారు. 60 ఏళ్లుగా ఏమిచేయనివారు మోడీని కట్టడిచేయాలని అందరూ ఏకమయ్యారనిమోడీ ఎద్దేవాచేసారు. యూపీలో అదే పాత ఫ్లాప్ సినామాతో అదే పాత క్యారెక్టర్లు, పాత డైలాగ్‌లతో ఇద్దరు వారసత్వనేతలు బయలుదేరారని ఎద్దేవా చేసారు. కానీ వారి ప్రయత్నాలు ఫలించబోవన్నారు.

## ఫరీద్‌కోట్ పార్లమెంట్ పరిశీలకుడిగా భట్టి

### పంజాబ్‌లో విక్రమార్క మూడు రోజుల ఎన్నికల ప్రచారం

### ఏడవ దశలో పంజాబ్‌లో ఒకే విడత పోలింగ్



**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** పంజాబ్ రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం బయలుదేరి వెళ్ళరు. పంజాబ్‌లో 13 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా ఫరీద్‌కోట్ పార్లమెంట్ స్థానానికి ఉపముఖ్యమంత్రి భట్టిని ప్రత్యేక పరిశీలకుడిగా కాంగ్రెస్ అదిష్ఠానం నియమించింది. పంజాబ్‌లో బహుముఖపోటీ ఉండటంతో భట్టి విక్రమార్కను అక్కడ నియమించడం జరిగింది. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు, భారతీయ జనతాపార్టీ, శిరోమణి అకాలీదళ్, బహుజన సమాజ్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అక్కడ ఎన్నికల బరిలో దిగాయి. ప్రచారం ఇప్పుడిప్పుడే ఊపందుకొంది. గురు,శుక్ర,శని వారాలు భట్టి అక్కడే క్యాడర్‌లో సమరత్సోహం నింపుతారు. అంతేకాదు పార్టీ శ్రేణుల్లో సమన్వయం టీమ్‌వర్క్ వంటి అంశాలను బోధించి దిశనిర్దేశనం చేయబోతున్నారు. పంజాబ్‌లో పోల్‌మేనేజ్‌మెంటో కోసం ప్రత్యేక పరిశీలకుడిగా ఆయన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడానికి తనకున్న అనుభవాన్ని ఉపయోగించనున్నారు. జూన్1న చివరి దశలో ఎన్నికలు ఇక్కడ జరుగబోతున్నాయి. పంజాబ్‌లో 2,14,61739మంది ఓటర్లు ఆరోజున తమ ఓటు హక్కును విని యోగించుకోబోతున్నారు. ఇందులో 18 -19 ఏళ్ళ మధ్యలో ఉండే వయోజనులు 5,38,715 మంది కొత్తగా ఓటు వేయబోతున్నారు. పంజాబ్‌లో మొత్తం 24,451 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో గ్రామాలలో 16,517పోలింగ్ కేంద్రాలు, పట్టణ నగరకేంద్రాలు 7934పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

## తల్లికి కుమార్తె నుంచి భరణం

### ఇండోర్ కోర్టు తీర్పు

**ఇండోర్,మే 22:** తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు కోరే కుమార్తెకు కన్నతల్లి ఆలనా పాలనా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంటుందని మధ్యప్రదేశ్‌లోని ఇండొర్ కోర్టు స్పష్టం చేసింది. వయోధికరాలైన మాతృమూర్తికి జీవన వ్యయం కింద భరణం చెల్లించాలని కుమార్తెను ఆదేశిస్తూ ఆదనపు ప్రిన్సిపల్ జగ్జిమాయ విశ్వలాల్ తీర్పు వెలువరించారు. 78 ఏళ్ల తల్లికి 55 ఏళ్ల కూతురు ఎకైకసంతానం. కొవిడ్ విజృంభణ సమయంలో ఇంటినుంచి కుమార్తె తరిమివేయడంతో ఆ వృద్ధురాలు కోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పని చేసిన పిటిషన్ భర్త 2001లో మరణించారు. ఆ తర్వాత తల్లిని తన ఇంట్లో ఉండాల్సిందిగా కుమార్తె ఆహ్వానించింది. ఆమె వారసత్వ ఆస్తి అయిన ఇంటిని విక్రయించేలా చేసింది. తండ్రి భవిష్యనిధి ఖాతాలోని డబ్బునూ తీసుకుంది. 2020 మార్చిలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు తల్లిని చిత్ర హింసలు పెట్టి ఇంట్లోంచి తరిమేసింది. కుమార్తె చీరల దుకాణం నడుపుతూ నెలకు రూ.22,000 వరకు ఆదాయం ఆర్జిస్తోందని పిటిషన్‌లో వృద్ధురాలు పేర్కొంది. దాంతో తల్లిని పోషించగల స్తోమత ఉందని కోర్టు తేల్చింది. వృద్ధరాలికి 3,000 చొప్పున భరణం చెల్లించాలిన కుమార్తెను ఆదేశించింది.

## మత్స్యకార వివాదాల పరిష్కారానికి కమిటీ

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకార వివాదాలకు సంబంధించి వాటి పరిష్కారానికి ఒక కమిటీని నియమించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వివిధ తెగలను మత్స్య శాఖలో చేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే కొన్ని తెగలకు మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆ తెగలను పరిగణలోకి తీసుకోకపోవడంపై దాఖలైన సుమారు 28 పిటీషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేశ్ తీర్పు చెప్పారు. వివాదాల పరిష్కారం కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేవించారు. ఈ నిపుణుల కమిటీని 3 నెలలో ఏర్పాటు చేసి, మరో మూడు నెలల్లో నివేదికివ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నివేదిక అందాక ప్రభుత్వం దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కాగా బెస్త బోయి, గంగపుత్ర, గూండ్ల తెగలను చేపలు పట్టే వృత్తికి సంబంధించి పరిగణనలోకి తీసుకోకపోవడంపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం లేదా, ఈ వివాదాన్ని వెనకబడిన తరగతులక మిషన్‌కు నివేదించాలంటూ 2018 నుండి వేర్వేరుగా పిటీషన్లు దాఖలయ్యాయి. మత్స్యకారుల సహకార సంఘాల్లో ఈ తెగలకు సభ్యత్వం ఇవ్వకపోవడాన్ని పిటీషన్లు సవాల్ చేశారు.

## కేంద్ర హోంశాఖ కార్యాలయానికి బాంబు బెదిరింపు




**న్యూఢిల్లీ, మే 22:** కేంద్ర హోంమంత్రిత్వశాఖకు బాంబు బెదిరింపుకాల్‌రావడంతో అధికారులు వెంటనేఅప్రమత్తం అయ్యారు. నార్త్‌బ్లాక్‌లో ఉన్న హోంమంత్రి కార్యాలయానికి ఈకాల్ వచ్చిన వెంటనే ముందు ఆప్రాంతాన్ని పూర్తిగా ఖాళీచేయించారు. పోలీసులు సెక్యూరిటీ సిబ్బంది పూర్తిగా తమ అధీనంలోనికి తీసుకుని సమగ్ర తనిఖీలు చేసారు. ఈ కాల్ ఎక్కడినుంచి వచ్చింది? ఎవరు చేసారు. ఆవ్యక్తులు ఏ ప్రాంతానికి చెందినవారనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. బాంబ్ హెచ్చరిక కాల్‌చేయడంలో గత కారణాలను కూడా ఆరాతీస్తున్నారు. అయితే అధికారులు మాత్రం తక్షణ చరనయగా ముందు ఆ భవనాన్ని ఖాళీ చేయించి బాంబుడిస్పోజబుల్ బృందాన్ని వంపించారు. భవనంలోని అణువణువూ సోధించి ఎలాంటి పేలుడు సామగ్రి లేదని నిర్ధారించారు. అయితే దేశభద్రత ప్రజలకు సమగ్ర రక్షణ కల్పించడంలో హోంమంత్రిత్వశాఖ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, మంత్రిత్వ శాఖ కార్యాలయాల వద్దకూడా అత్యాధునిక భద్రతా సామగ్రినిఏర్పాటు చేసినట్లు హోంశాఖ వెల్లడించింది.

## మహిళా క్రికెటర్లకోసం డొమెస్టిక్ లీగ్స్..ప్రత్యేక అకాడెమీ

### నిజామాబాద్‌లో 6ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం

### హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, కార్యదర్శి దేవరాజ్



**నిజామాబాద్, మే 22, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో డబ్ల్యూపిఎల్ వంటి లీగ్స్‌లో రాణించేలా రాష్ట్రంలోని మహిళా క్రికెటర్లకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు తెలిపారు. బుధవారం నిజామాబాద్ గిరిరాజ్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి జగన్మోహన్‌రావు, హెచ్‌సిఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్,కోశాధికారి సీజే శ్రీనివాస్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఈశిబిరంలో అబ్బాయిలకంటే అమ్మాయిలే ఎక్కువమంది కనిపిస్తుండటం శుభపరిణామం అన్నారు. క్రికెట్‌కు అమ్మా యిలు, వారి తల్లిదండ్రులు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలోపెట్టుకుని తాము కూడా వారిని అన్ని విధాలా ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళా క్రికెటర్ల కోసం డొమెస్టిక్ లీగ్స్‌ను ప్రవేశపెడు తున్నట్లు దేవరాజ్ వెల్లడించారు. అమ్మాయిలకు త్వరలో ఒక ప్రత్యేక క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేస్తామని దేవరాజ్ తెలిపారు.

**6ఎకరాల్లో కొత్తస్టేడియం:** నిజామాబాద్‌లో 6ఎకరాల్లో కొత్త స్టేడియం నిర్మిస్తాని, వచ్చేఏడాది అక్కడే సమ్మర్ క్యాంప్ నిర్వహించుకునేలా ఏర్పాటు చేస్తామని సీజే శ్రీనివాస్ అన్నారు. ఈజిల్లాకే చెందిన బాక్సర్ నిఖత్‌జరీన్‌ను ఆదర్శంగా తీసుకుని మహిళా క్రికెటర్లు మరింత మంది ముందుకు రావాలని ,ఆస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రసేన్‌రెడ్డి, సెక్రటరీ వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలనచిత్ర కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ అరెస్టు



వల్లభనేని అనిల్

**హైదరాబాద్ మే22,ప్రభాతవార్త :**తెలుగు చలనచిత్ర కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. చిత్రపురి కాలనీ ప్లాట్ల కేటాయింపులో జరిగిన అవకత వకలపై బాధితులు రాయదుర్గం పోలీసు లకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి అధ్యక్షుడు అనిల్ కుమార్‌ను అరెస్టు చేశారు. అనిల్ కుమార్ అరెస్టుతో పాటు కమిటీలో సభ్యులైన పరుచూరి వెంకటేశ్వర రావు, వినోద్ బాలా, చంద్రమధు, కాదాంబారి కిరణ్, మహానంద రెడ్డిలతో పాటు చనిపోయిన సొసైటీ మాజీ అధ్యక్షుడు కొమర వెంకటేష్ తదితరుల మీద 420,120బి,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మార్చి 7న తోటశ్రీ పద్మ అనే మహిళ మార్చి 7వ తేదిన 12 లక్షలు చెల్లిస్తే ప్లాటును తనకు బదులుగా మరోకరికి రిజిస్ట్రేషన్ చేశారని రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. యనమల మాదవ్ మార్చి 20న 4 లక్షల రూపాయలు చెల్లించగా తనకు కేటాయించిన ప్లాటు రద్దుచేయడంతో పాటు డబ్బులు తిరిగి ఇవ్వలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరితో పాటు మరికొందరు బాధితులు సైతం రాయదుర్గం పోలీసులను ఆశ్రయిం చారు. బాధితులు దాదాపు 150మంది ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఒక్కో బాధితుని నుంచి 4లక్షల రూపాయల నుంచి 40లక్షల వరకు వసూళ్లు చేసినట్లు ప్రాథమిక విచారణలో తెలిం దని పోలీసులు తెలిపారు. ఈ అవకతవకలకు కమిటీ అధ్యక్షుడు అనిల్ కుమార్‌ను బాధ్యుడిగా తేల్చిన పోలీసులు ఆయన్ని అరెస్టు చేయడంతో పాటు అధికారుల పాత్రపై విచారణ జరుపుతున్నట్టు తెలిపారు.

## అమెరికాలో రోడ్డుప్రమాదం: ముగ్గురు భారతీయులు దుర్మరణం



**జార్జియా, మే 22:** అమెరికాలోప్రాణాలు కోల్పోతున్న భారతీయుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఉన్నత విద్యను అభ్యసించేందుకువెళ్లి రోడ్డుప్రమాదాలు, హత్యలకు గరై ప్రాణాలు విడుస్తున్నారు. తాజాగా జార్జియా రాష్ట్రంలోని అల్ఫారెట్టాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరందరూ 18ఏళ్లవయసు వారే కావడం విషాదం. మృతుల్లో ఇద్దరు యువతులు ఉన్నారు. ఈనెల 14న జరిగిన ఈఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారించారు. మృతులను అల్ఫారెట్టా హైస్కూల్, జార్జియా యూనివర్సిటీకి చెందిన ఆర్యన్‌జోషి, శ్రియ అవసరాల, అన్విశర్మలుగా గుర్తించారు. వీరిలో శ్రీయ అవసరాల తెలుగమ్మాయి. రిత్విక్ సోమేపల్లి, మహ్మద్ లియాకత్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలోకారును డ్రైవ్‌చేసింది లియాకత్ అని పోలీసులు తెలిపారు. అతివేగం కారణంగా కారుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం బోల్తాపడినట్లుచెప్పారు. ఆర్యన్‌జోషి, శ్రియ అవసరాల అక్కడికక్కడే మృతిచెందగా అన్విశర్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

## శాస్త్రోక్తంగా వసంతమండపంలో నృసింహపూజ

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖ మాసంలో నృసింహస్వామి జయంతి సందర్భంగా బుధవారం తిరుమలలోని వసంత మండపంలో నృసింహపూజ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మలయప్ప స్వామిని నృసింహస్వామి అలం కారంలో కొలువుదీర్చి సింహవాహనంపై వేం చేపుచేశారు. సుదర్శన చక్రం, నరసింహుని ప్రతిమను ఏర్పాటు చేశారు. అభిముఖంగా నరసింహస్వామి ప్రతిమలను ఆశీనులను చేశారు. పూజలో భాగంగా ఆలయ అర్చకులు, వేదపండితులు 108సార్లు నృసింహ మంత్రా న్ని, నృసింహ అష్టోత్తర శతనామావళి, సుద ర్శన మంత్రాన్ని 24సార్లు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద విజ్ఞాన పీఠం పండితులు, అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుండి ఎపిలో పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి, జూన్ 7న సీట్ల కేటాయింపు,10న తరగతుల ప్రారంభం

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ మే 23న తేదీ గురువారం నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యా, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేయటం జరిగిందన్నారు. విజయవాడ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి విద్యా విషయక సమావేశం నిర్వహించారు. ప్రవేశాలకు సంబంధిత విభిన్న అంశాలను చర్చించిన సమావేశం సంబంధిత ప్రక్రియకు అవసరమైన ప్రణాళికను ఖరారు చేసింది. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధించిన ఫీజు చెల్లింపు తదితర ఆన్‌లైన్ ప్రక్రియకు మే 24వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు పది రోజుల పాటు అవకాశం ఉంటుందన్నారు. ధృవపత్రాల వెరిఫికేషన్ కు మే 27 నుండి జూన్ 3వ తేదీ వరకు ఎనిమిది రోజుల లోపు పూర్తి చేయవలసి ఉందన్నారు. ఐచ్చికాల నమోదుకు మే 31వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు అవకాశం కల్పించామన్నారు. జూన్ 5వ తేదీ ఐచ్చికాల మార్పుకు అవకాశం ఉంటుందని, జూన్ 7వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని కమీషనర్ వివరించారు. జూన్ పదవతేదీ నుండి 14వ తేదీ వరకు 5 రోజుల లోపు ప్రవేశాలకు ఖరారు అయిన విద్యార్థులు ఆయా పాలిటెక్నిక్‌లలో వ్యక్తిగతంగా, ఆన్‌లైన్ విధానంలోనూ రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. జూన్ 10వతేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతాయని నాగరాణి పేర్కొన్నారు. ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సిలింగ్ కు సిద్ధంగా ఉండాలన్నారు. పాలిసెట్ పరీక్షకు మొత్తం 1,42,035 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 87.61 శాతం మేర 1,24,430 మంది అర్హత పొందారు. బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ సంయుక్త సంచాలకులు వెల్లగా పద్మారావు, అదనపు కార్యదర్శి ఎస్‌వి.ఆర్ కె.ప్రసాద్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీఫ్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉపసంచాలకులు విజయ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉప సంచాలకులు విజయ బాస్కర్, నేషనల్ ఇన్ ఫర్ మేటిక్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

## వెంగమాంబ జీవితం ఆధ్యాత్మికం

### జయంతి వేడుకల్లో పుష్పాంజలి

**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి, తరిగొండ వెంగమాంబపై గొప్ప రచనలు చేసిన తరిగొండ వెంగమాంబ జీవితం ఆధ్యాత్మికమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం వెంగమాంబ జయంతి పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో ఆమె విగ్రహానికి అభిషేకాలు,పూజలు చేశారు. అనంతరం పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిటిడి వెంగమాంబ ప్రాజెక్టు సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి, టిటిడి ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ బాలకృష్ణప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్టు గాయని బుల్లెమ్మ, అన్నప్రసాదం కేటరింగ్ అదికారి జిఎల్‌ఎన్ శాస్త్రి, వెంగమాంబ వంశీకులు పాల్గొన్నారు.



## ఎబి వెంకటేశ్వరరావుకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఎపి ప్రభుత్వం

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును రెండోసారి సస్పెండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ క్యాట్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై హైకోర్టు గురువారం విచారణ నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి తన పిటిషన్‌లో హైదరాబాద్‌లోని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోరారు. ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు, డీజీపీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శిని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. వేసవి సెలవుల ప్రత్యేక ధర్మాసనం ఈనెల 23న ఈ వ్యాజ్యంపై విచారించనుంది. తనను సస్పెండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. విచారించిన క్యాట్..ఒకే అభియోగంపై రెండుసార్లు సస్పెండ్ చేయడం చెల్లదని తేల్చిచెప్పింది. సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ తక్షణం బాధ్యతలు అప్పగించాలని, వేతన బకాయిలు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. జగన్‌సర్కారుకు క్యాట్ తీర్పు మింగుడు పడకపోవడంతో తాజాగా హైకోర్టులో వ్యాజ్యం వేసింది. సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూఉత్తర్వులు జారీ చేయడంలో క్యాట్ పొరపడిందని అఫిడవిట్లో పేర్కొంది.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

Ref: BDI/CC/OT/GT/01/2024-25 తేది: 23.05.2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
దేశీయ పోటా పోటీ బిడ్డింగ్‌కు ఆహ్వానం

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో |
|---|---|---|---|
| 1 | 65780 | విశాఖపట్నం-BDL కాకాని నగర్ వద్ద ప్రస్తుతం ఉన్న సరిహద్దు గోడకు డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుతో కలిపి మరియు సెక్యూరిటీ పోస్ట్ చేర్పులు/మార్పులు | 164.085 లక్షలు |

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ https://bdltenders.abcprocure.com దయచేసి దర్శించండి. డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్‌లైన్ టెండర్స్ ఎంపిక చేసుకోండి. బిడ్స్ ఆఫ్‌లైన్ మాత్రమే దాఖలు చేయవలెను. "ఏదైనా సవరణ మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడతాయి మరియు వార్తాపత్రికలలో కాదు"
*బిడ్డర్‌లు వ్యాపారాభివృద్ధికి http://172.25.1.64/bdldesign/login.php BDL వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేయవలసినదిగా కోరతున్నాము.
అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

వార్త

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.

-డబ్ల్యు. ఎమర్సన్

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరి ధ్యేయమే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దానిని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియంది ఏమీకాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసి పోరులో చతికిలపడిపోతున్నారు. ఒక్కతెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. గత ఐదేళ్లుగా పరిశీలిస్తే వేలాదికోట్ల రూపాయల విలువైన మత్తుమందు పట్టుబడుతూనే ఉన్నది. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించింది అంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. భారత్ మత్తుపదార్థాలకు అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభై లక్షల మంది మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు కేంద్ర అధ్యయనంలోనే బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకుదేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారుకోట్ల మంది మద్యానికి అలవాటుపడితే మూడు కోట్ల పదిలక్షల మందికిపైగా గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షలమంది డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని ఆ నివేదిక బట్టబయలు చేసింది. హుక్కా కేంద్రాలు, రెస్టారెంట్లలో కూడా ప్రయాణ ప్రాంగణాలు, నగర శివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా సఫలీకృతంకావడం లేదు. మొన్న ఆదివారం ఉదయం తెల్లవారుజామున బెంగళూరులో ఒక ఫామ్‌హౌస్‌పై పోలీసులు జరిపినదాడుల్లో పెద్దఎత్తున మత్తుమందులతో పాటు వందమందికిపైగా యువతీయువకులు పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు బెంగళూరులో నిర్వహించుకున్న రేవ్ పార్టీ అర్థరాత్రి పన్నెండు గంటలకు మించిజరుగుతుండడం, విపరీతమైన శబ్దాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లడంతో సమీపంలో ఉన్న కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించడంతోఆకస్మిక దాడులు చేసిపట్టుకున్నారు. దాంట్లో కొందరు ప్రముఖులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ రేవ్‌పార్టీలో ప్రవేశానికి యాభై లక్షల రూపాయలుగా నిర్ణయించారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థంచేసుకోవచ్చు. హైదరాబాద్ నగర శివారులలో కూడా ఇలాంటిపార్టీలు అప్పుడప్పుడు జరుగుతున్నాయి. కొన్ని పోలీసుల దృష్టికి కూడా రావడంతో దాడులుచేస్తున్నారు. ఈ రేవ్‌పార్టీలు కానీ, డ్రగ్స్ సరఫరా, వినియోగం సంబంధించి అనేక కేసులు నమోదవుతున్నా న్యాయస్థానాల్లో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకుకారణం విచారణలో జరుగుతున్నజాప్యం, దర్యాప్తు అధికారులు సమర్థవంతంగా వ్యవహరించకపోవడం, తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానం ముందు రుజువు చేయలేకపోవడంతో అనేక కేసులు వీగిపోతున్నాయి. ఇక్కడేకాదు దేశవ్యాప్తంగా డ్రగ్స్‌కు సంబంధించిన చాలా కేసుల్లో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. గత ఐదేళ్లలో డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను పరిశీలిస్తే ఐదారు శాతంకూడా శిక్షలు పడలేదని స్పష్టమవుతుంది. కేసులు నమోదు చేసేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ, సాక్ష్యాల సేకరణలోనూ న్యాయస్థానాల ముందు రుజువుచేయడంలోనూ అధికారులలో ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసిజాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తు మందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో ముందుకువెళ్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కాంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్షలు వేయడానికి వెనుకాడడంలేదు. ఫిలిప్పీన్స్‌లో ఆ పాలకులు మరో అడుగు ముందుకు వేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందులకు నియంత్రణ, నిరోధం అమలు చేసేందుకు యేటా వేలాది కోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో మత్తుపైయుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా మత్తు వ్యాపారం ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది. ఇక తెలుగు రాష్ట్రాల్లో గంజాయి సాగు, వినియోగం విస్తరిస్తున్నట్లు సమాచారం. క్వింటాల కొద్దీ గంజాయి పట్టుబడుతూనే ఉంది. మొత్తంమీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో మత్తు మందులతో తయారుచేసిన చాక్లెట్లనుపసిపిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు. ఆ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఉపాధ్యాయులుపోలీసుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఇది బయటపడింది. ఉగ్రవాదులకు కూడా ఈవ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## కౌలు రైతులను ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో వ్యవసాయం చేసేవారిలో 70 శాతంపైగా కౌలు రైతులేఉన్నారు. వీరురుణాలు పొందడానికి సాగు హక్కు పత్రం అర్హత కల్పిస్తుంది. అయితే ఇది పేరుకు మాత్రమే పరిమితమైంది. వాస్తవ భూ హక్కు ఉన్న రైతులు ఎవరూ దీనిని ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ చట్టం వచ్చి మూడేళ్లు అవుతున్నా ఫలితం లేకుండాపోయింది. నోటిమాటతో పొలం తీసుకుని పంట సాగుచేయడం, అనుకున్న విధంగా ముందుగానే యజమానులకు కొంతఏకమొత్తంగా మరికొందరు రెండు దఫాలుగా సొమ్ము చెల్లించడం రివాజుగా వస్తోంది. దీంతో క్షేత్రస్థాయిలో ఈ పథకం కౌలురైతులను ఆదుకోలేకపోయింది. పాలకులు సైతం దీనిపై దృష్టి సారించకపోవడంతో ప్రకటనలకే పరిమితమైంది. వేరే దారిలేక కౌలు రైతులు ప్రైవేట్ వ్యాపారులవద్ద అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు. పంట రుణాల జారీకీ ఈ క్రాప్ నమోదు సైతం అడ్డంకిగా మారింది.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## మార్పు వచ్చేదెన్నడు

**అవినీతి** నిరోధక శాఖకు చిక్కుతున్న అవినీతి అధికారులు ఎందరో. చేపనీళ్లు తాగడం, ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోవడం చూడలేము అన్నారు పూర్వకాలంలో చాణుక్యుడు. అవినీతిని ప్రసవించుతుంది. శిక్షమినహాయింపు సంస్కృతిని పెంచుతుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తప్రభుత్వం ఏర్పాటు అయినాక కూడా చేతులుతడపందే ప్రభుత్వ కార్యాలయాల్లో పని అయ్యే పరిస్థితులు లేవు. అణువు, అణువునా అవినీతి విశ్వవ్యాప్తమైంది. మనదేశంలో, రాష్ట్రంలో ఎయిడ్స్ మహమ్మారి కన్నా అవినీతి మహమ్మారి వేగంగా విస్తరించింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రోత్సాహం కల్పించాలి

**అంతరిక్షంలోకి** వెళ్లి తొలి భారతీయ పర్యాటకుడిగా మన తెలుగు వాడు గోపీచంద్ తోటకూర రోదసీ ప్రయాణం విజయవంతం కావడంయావత్ మనదేశ యువతకు గర్వ కారణం. మనదేశపు భవిష్యత్ అభివృద్ధి మనం చేసే స్పేస్ ప్రయోగాలపై ఆధారపడి ఉందన్నది నిజం. ఇస్రో, డిఆర్‌డిఓ, బార్క్ వంటి మన దేశ సంస్థలు, మన ఇంజినీర్లు, శాస్త్రజ్ఞులు ఆ దిశగా చాలా శ్రమిస్తున్నారు.

-పి.అరుణ్ కుమార్, నాగర్ కర్నూల్

## వైద్యమూ, వాణిజ్యమూ

వైద్యసేవల్ని వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి తీసుకువచ్చిన 1995సంవత్సరపుతీర్పుపై పునరాలోచించాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడడం ఒక మంచి పరిణామం. ఇప్పటికే న్యాయసేవల్ని ఈచట్టంపరిధి నుండిమినహాయిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. వైద్యం, వ్యాపార గుణాన్ని సంతరించుకోవడం నేటి నిజం. అలాఅని ఆ పవిత్ర వృత్తిని పూర్తిగా వ్యాపారంగా లెక్కకట్టడంతప్పు. అలాచేయడం వల్ల అంతిమంగా ప్రజలకు జరిగే నష్టమే ఎక్కువ. వైద్యుడికి, రోగికి ఉన్న సంబంధం ఉండాల్సిన సంబంధం అమ్మకందారుకీ, కొనుగోలు దారుకీ ఉన్న సంబంధం కాదు. దాన్ని కేవలం లాభనష్టాల కోణంలో నిర్వచించలేం. అదినమ్మకంతో, గౌరవంతో ముడిపడి ఉంటుంది. వినియోగదారుల రక్షణచట్టంపరిధిలోకి వైద్యసేవల్ని తీసుకురావడంవల్ల ఆ సేవలు ఖరీదుగా మారాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## భద్రతలో కంపెనీలు విఫలం

నిజమే దేశంలో అసంఘటిత రంగంలో ఉన్న వారి వాటా 90 శాతం అయితే వారికి కనీసం సామాజిక భద్రత కూడా లేదు. మరి దేశంలో గిగ్ ఎకానమీలో పనిచేసేవారి శాతం విపరీతంగా పెరుగుతున్నవారికి కనీసఅవసర భద్రత కల్పించడంలో ఆయా కంపెనీలువిఫలం అవుతున్నాయి. ఇప్పటికీ దేశంలో పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న వారి వాటా 14 శాతం మాత్రమే. ఏ దేశమైన అభివృద్ధి చెందడానికి మూలం వ్యవసాయంతో మిళితమైన పారిశ్రామిక రంగం కీలకం కానీ భారత్‌సేవల రంగం నుండిఎదుగుతోంది. కాబట్టే పౌరుల నిజఆదాయాలు పెరగడం లేదు. చాలా మంది ఆర్థికవేత్తలు వ్యవసాయ రంగం నుండి మళ్లీనప్పుడే అసలైన వృద్ధి అనిరాస్తున్నారూ కానీ ప్రాథమికమైన ఇన్పూట్ లేకుండా రంగాల మనుగడ ఎలా సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

## తగ్గుతున్న హిందువుల సంఖ్య

**హిందువుల** సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా తగ్గుతోంది. దీనికి కారణం మత మార్పిడిలే. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఇలా చాలా కారణాలవల్ల హిందువులు మతం మార్చుకుంటున్నారు. మిషనరీలు కాలేజీలు లాంటివి స్థాపించి 'సేవ' ముసుగులో మతం మార్పిడులు చేస్తున్నారు. అలాగే హిందూ మతంగురించి ప్రచారం జోరుగాసాగుతున్నా, ప్రభావం లేదు.

-శశిధర్, విశాఖజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయం కొత్త పుంతలు

**డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంటచల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదాచేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోవడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు.**

డి.జె.మోహన్‌రావు

భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. మెజారిటీ గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరు. సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. దేశ ఆర్థికవ్యవస్థ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈ రంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం, అధిక రసాయన మందుల వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు లేమి లాంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు. ఫిక్స్‌డ్ వింగ్‌డ్రోన్‌లు పెద్దఎత్తున వ్యవసాయ కార్యకలాపాలకు బాగా సరిపోతాయి. అవి ఒకే పరికరంలో విస్తృతమైన ప్రాంతాలను సమర్థవంతంగా కవర్ చేస్తాయి. విస్తారమైన వ్యవసాయ భూములను సర్వే చేయడానికి వాటిని అనువైనవిగా చేస్తాయి. వ్యవసాయంలో డ్రోన్లు ఉపయోగించడం వలన సామాజికంగా, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. డ్రోన్లు టెక్నాలజీతో నేల విశ్లేషణ చేసి ఎటువంటి వ్యవసాయ రసాయనాలు వాడాలో తెలుసుకోవచ్చు. డ్రోన్లు నష్టం లేదా మునిగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి అవసరాలను పర్యవేక్షించడానికి దోహదం చేస్తాయి. నీటిపారుదల పద్ధతులను ఆప్టిమైజ్ చేయడానికి, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని నిర్ధారించడానికి ఈ సమాచారం కీలకం. సరైన నీటిపారుదల నిర్వహణ పద్ధతులు అవలంబించి పంట పర్యవేక్షణచేసి పంట ఆరోగ్యాన్ని అంచనావేయవచ్చు. పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో, ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులను చేయొచ్చు. రైతుల సమయం, శ్రమ, నీరు ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా, సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా, పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిణామంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యేఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంటచల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదాచేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులులేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోవడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నానోయూరియా, నానో డిఎన్‌పిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను



ఉపయోగించవచ్చు. ఇవి కొత్త రకాలైన ఎరువులు, సాంప్రదాయక వాటికంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృథాను తగ్గించడానికి, రైతులను పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు వృక్షసంపద సూచికల గణనను ఎనేబుల్ చేస్తాయి. ఆకు విస్తీర్ణం, క్రమరాహిత్యాలను గుర్తించడం, చికిత్స సమర్థత, ముట్టడి, ఫినాలజీపై సమాచారాన్ని అందిస్తాయి. ఈ డేటా రైతులకు ప్రత్యేక శ్రద్ధ లేదా చికిత్స అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడుతుంది. పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా అనుకూలమైన రీతిలోరవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు. కూలీలు లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటితో తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు, పురుగులు లేదా జంతువులు కాటువంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్ల హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల, దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదులక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయ పడుతుంది. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంభించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలామంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు. డ్రోన్ సాంకేతికత, సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే భారతదేశంలోని లక్షలాదిమంది రైతులు వ్యవసాయరంగాన్ని, జీవితాన్ని ఇవి మారుస్తాయి. కేంద్రప్రభుత్వం కిసాన్‌డ్రోన్ పథకాన్ని అమలు చేస్తుంది. కృషి విజ్ఞాన కేంద్రాలు, ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల కోసం డ్రోన్ల సబ్సిడీపై అందించనున్నారు. వ్యక్తిగత ఉపయోగం కోసం కొనుగోలు చేసినప్పుడు డ్రోన్‌ధరలో 40 శాతం నుండి 50శాతం వరకు సబ్సిడీ పొందవచ్చు. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పొగాకు

బుగ్గన మధుసూదన రెడ్డి

ప్రపంచ మానవాళికి పెనుశాపంగా పరిణమించిన ఈ పొగాకు వాడకం మూలాన ప్రపంచవ్యాప్తంగా యేటా 80 లక్షల మంది మరణించడమేకాదు, వీరిలో 12 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల కూడా మృత్యువాత పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలియచేయడంతో వీటి వాడకం ఎంతటి ప్రమాద ఘంటికాలు మ్రోగిస్తున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. మానవాళికి ఇంతటి తీవ్ర నష్టాన్ని భరించలేని నొప్పిని కలుగచేస్తున్న ఈ పొగాకు వాడకానికి కళ్లెం వేయడానికి 1968లో జరిగిన సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31 తేదీని పొగాకు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని నిర్ణయించడం, తద్వారా పొగాకు వాడకం మానవాళికి ఎంతటి నాశనాన్ని కలుగచేస్తుందో తెలియచేసే ఒక హెచ్చరికను తెలియచేయడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తున్న ఈ పొగాకు విష వాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడీ, సిగరెట్, ఖైనీ వాడకం మూలాన అవి మన ఆరోగ్యంపై పలు విధాలా దుష్పరిణామాలు చూపుతుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ పొగాకు వల్ల పొగాకు తాగేవారితో పాటు వారి పక్కన ఉండే వారు పీల్చే గాలి కూడా విష వాయువుగా మారిపోతుంది. దీంతో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. మొదట్లో ఈ పొగ తాగడం సరదాగా ఆరంభమై చివరకు అలవాటుగా మారిపోతుంది. యువత ఇలాంటి వాటికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. అంతేగాకుండా పొగాకు వాడకంలో భారతదేశం రెండవ స్థానంలో ఉండటం ఆందోళన కలిగించే అంశం. పొగాకు నుంచి వెలువడే పొగలో నలభై వేలకుపైగా హానికరమైన రసాయ



నాలు ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం మనల్నీ ఎంతో గగుర్పాటుకు, ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పు కుంటూపోతే ధూమపానం వల్ల వచ్చే కేన్సర్‌లలో ఊపిరి తిత్తుల కేన్సర్లు, నోటి క్యాన్సర్లు, అన్నవాహిక, కడుపు, మూత్రాశయం, మూత్రపిండాల కేన్సర్లు ముఖ్యమైనవిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు నిర్ణయిం చిన నేపథ్యంలో యావత్ ప్రపంచ మానవాళి ఈ పొగాకు వాడకం విషయం లో ఎంతటి అప్రమత్తాన్ని పాటించాలో, వాటిని ఎంత దూరం పెట్టి మన విలువైన ఆరోగ్యాలను కాపాడుకోవాలో అంత మన వివేకంపై ఆధారపడి ఉంటుంది. ఏదిఏమైనా పొగాకులో ఉండే కేన్సర్ కారక రసాయనాల వల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36 రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలు పొంచి ఉండడంతో ఈ పొగాకు విషవాయువు ఏస్థాయిలో మానవాళి ప్రాణాలతో చెలగాట మాడుతుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైన మనం పొరపాటున ఈ పొగాకు వాడకానికి అలవాటుపడ్డా మంటే మన రోగ నిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం, టీబీ వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకా శాలు మెండుగా ఉండటంతో, మనకు ఒకవేళ ఈ పొగాకు వాడకం అలవాటు ఉంటే ఎలాగైనా మనం ఈ పొగాకు వాడకానికి గుడ్‌బై చెప్పాల్సిందే. లేదంటే మన అమూల్యమైన ఆరోగ్యాన్ని కోరి కోరి మనమే పాడుచేసుకున్న వారమవు తాము. తద్వారా మనకు మరణం సంభవించడానికి మనంతకు మనమే రాచ బాట ఏర్పరచుకొన్న వారమవుతాం. పొగాకు వాడకానికి చరమగీతం పాడదాం, మన ఆరోగ్యాన్ని, ప్రాణాలను పది కాలాలపాటు కాపాడుకుందాం. మన విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తున్న పొగాకు విషవాయువు పట్ల బహుపరాక్! ●

# ఎన్నికల సంఘం నూతన ఆలోచన చేయాలి



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలో ఉన్నదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్లు, పోలీసులు, మండల అధికారులు మొదలుకొని కింది స్థాయి గ్రామాధికారి వరకు కార్యనిర్వాహక వ్యవస్థ పరిధిలోకే వస్తారు. వీరందరూ కూడా రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారమే విధులు నిర్వహించాలి. కాని కొంతమంది అధికారులు ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత కూడా ఏకపక్షంగా, కొంత మంది వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ స్థితిలో పోలింగ్ సమయంలో, పోలింగ్ తర్వాత ప్రశాంతంగా ఉండే విధంగా భారత ఎన్నికల సంఘం నూతన ఆలోచనలు చేయాలి. ప్రజాస్వామ్యం శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థలతో కూడి ఉంటుంది. ఈ మూడు వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి స్వతంత్రంగా వ్యవహరించాల్సి ఉంటుంది. 'భార్య భర్తలు ఇరువురూ సమానం కానీ భర్త కొంచెం ఎక్కువ' అన్నట్టుగా రాజ్యాంగం ప్రకారం ఈ మూడు వ్యవస్థలు సమానమైనవే అయినప్పటికీ ఆచరణకు వచ్చేసరికి శాసన సభ మిగిలిన రెండు వ్యవస్థల కంటే ఎక్కువ అనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే శాసన వ్యవస్థలో అధికారం చెలాయించే కొంతమంది వ్యక్తులకు అధికారులు కొందరు ఊడిగం చేస్తున్నట్టుగా ఉంది. ఇందుకు ప్రధానంగా రెండు అంశాలు కారణంగా చెప్పవచ్చు. మొదటి అంశం ప్రజలచేత ఎంపికైన అభ్యర్థులతో కూడిన శాసనసభ నిర్ణయాలకు లోబడి పనిచేయాల్సి రావడం మొదటి అంశం. కాగా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం రెండో అంశంగా చెప్పవచ్చు. ముందుగా మొదటి అంశానికి వస్తే 'మేమూ కార్యనిర్వాహకులం మాత్రమే. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలు పనిచేస్తారు, కలెక్టర్లు, ఎస్‌పిలు చెప్పినట్టుగా మండల స్థాయి అధికారులు, సిబ్బంది పనిచేస్తారు. అంటూ ఒక జిల్లా స్థాయి అధికారి ఒక సందర్భంలో అన్నారు. కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సర్వీసు రికార్డులలో రిమార్కులను సంబంధిత జిల్లా అధికారులు నమోదు చేస్తారు. ఉన్నతస్థాయి అధికారుల ంటే ప్రధానంగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు, ఆపై అధికారుల సర్వీసు రికార్డులలో రిమార్కులను ముఖ్యమంత్రి రాస్తారు. సర్వీస్ రికార్డులను బట్టే ప్రమోషన్



లభిస్తుంది. రికార్డుల పరంగా ప్రమోషన్లు, బదలీలు చీఫ్ సెక్రటరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఆయాపనులకు కేబినెట్ లేదా ముఖ్యమంత్రి ఆమోదం పొందాల్సి ఉన్నందున చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రికి అనుకూలంగా వ్యవహరించాల్సి వస్తోంది. అంతేకాకుండా అసలు చీఫ్ సెక్రటరీ నియామకమే ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు జరుగుతుంది. అందువల్ల చీఫ్ సెక్రటరీ స్వతంత్రంగా వ్యవహరిస్తారనుకోవడం అత్యాశ అవుతుంది. ఈ పరిస్థితులకు తోడు ఇటీవల కాలంలో జిల్లా స్థాయి అధికారులను ఆయా జిల్లాల శాసన సభ్యుల కోరిక మేరకు నియమించడం ఆనవాయితీగా మారింది. తమ మాట విననిజిల్లా అధికారులను ఆయా జిల్లాలకు చెందిన శాసన సభ్యులు ముఖ్యమంత్రి ద్వారా బదలీ చేయిస్తున్నారు. ఇక మండల స్థాయిలో అయితే స్థానిక శాసనసభ్యుని అనుమతి పత్రం మేరకే బదలీలు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రజాప్రతినిధుల సహాయంతో పోస్టులు పొందిన అధికారులు, భవిష్యత్తులో మంచి పోస్టులు లభిస్తాయని ఆశపడే అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక రెండో అంశానికి వస్తే ప్రజాస్వామ్యంలో ముందుగా చెప్పుకొన్నట్టుగా మూడు వ్యవస్థలు సమానమే అయినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు అవసరమైన నిధులను శాసన వ్యవస్థ కేటాయిస్తుంది. అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాలు, ఇతర సదుపాయాలకు సంబంధించిన ఖర్చులను శాసనవ్యవస్థకు చెందిన ఆర్థికవిభాగం ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఒక్కమాటతో చెప్పాలంటే వేతన సంఘం సిఫార్సులు ప్రభుత్వ దయతోనే ఆధారపడి ఉంటుంది. ఈ స్థితిలో నిష్పాక్షిత ఎలాసాధ్యం అవుతుందోమరి. ఇక న్యాయవ్యవస్థలో జిల్లాస్థాయి న్యాయమూర్తుల ప్రమోషన్లు, ఇతర సదుపాయాలు హైకోర్టు న్యాయమూర్తులు చూసినా వారికి అవసరమైన నిధులను ఆర్థికశాఖ మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో కొద్దిగానైనా మార్పు ఉండాలంటే ప్రభుత్వ పాలనవ్యవస్థ పూర్తిస్థాయిలో ఎన్నికల సంఘం స్వాధీనంచేసుకోవాలి. ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత అప్పటివరకు ఉన్న కార్యనిర్వాహక వ్యవస్థ మొత్తం యధాతథంగా ఎన్నికల సంఘంపరిధిలోకి వస్తోంది. అప్పటి వరకు ప్రభుత్వపరంగా ప్రయోజనాలు పొందిన అధికారులే ఎన్నికల సంఘం పరిధిలో ఉండడం వల్ల నిష్పాక్షికంగా వ్యవహరించడంపై అనుమానాలు వస్తాయి. ఈస్థితిలో ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే అప్పటి వరకు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు వహించే వారిని బదలీ చేసి ఆయా స్థానాల్లో చీఫ్ సెక్రటరీ, డిజిపి స్థాయి అధికారులతోపాటు జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలను కొత్తగా నియమించుకోవాలి. ఈ విధంగా చేయడం వల్లపోలింగ్ నిష్పాక్షికంగా జరుగుతుంది. పోలింగ్ సమయంలో, పోలింగ్ అనంతరం హింసకు తావు ఉండదు. ●

# ట్రంప్ మొదటి భార్యపై అత్యాచారం!

## బయోపిక్‌లో వివాదాస్పద సన్నివేశాలు!



**వాషింగ్టన్, మే 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బయోపిక్ ప్రీమియర్ షో ఇటీవల కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. 'ది అప్రెంటిస్' పేరిట వచ్చిన ఈ చిత్రంపై ఆయన బృందం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీన్ని కోర్టులో సవాల్ చేస్తామని వెల్లడించాయి. 1970,1980లలో ట్రంప్ అమెరికా స్థిరాస్తి వ్యాపారంలో ఎలా ఎదిగారో ఈ సినిమాలో చూపించారు. ఇందులో కొన్ని సన్నివేశాలు కల్పితమని, మాజీ అధ్యక్షుడి ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని ఆయన ప్రచార బృందం ఆరోపించింది. దీన్ని ఒకచెత్త చిత్రంగా కొట్టిపారేసింది. హాలీవుడ్ ప్రముఖుల కుట్రగా అభివర్ణించింది. చాలా సన్నివేశాలు కల్పితాలు అనే డిస్‌క్లెయిమర్‌తోనే ఈ చిత్రం ప్రారంభమవుతుందని సమీక్షకులు వెల్లడించారు. శృంగార తారకు అక్రమ నిధుల బదిలీ కేసులో ట్రంప్‌ప్రస్తుతం కోర్టు విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరోవైపు నవంబర్‌లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలో ఉన్నారు. అలాంటి సమయంలో ఈ చిత్రం తెరపైకి రావడం గమనార్హం. అప్రెంటిస్ అనే పేరును ట్రంప్ దాదాపు దశాబ్దం పాటు నడిపిన టివి సిరీస్ టైటిల్‌ను తలపించేలా ఎంచుకున్నారు. సినిమాలో మాత్రం ఈ షో ప్రసారం కావడానికి చాలా దశాబ్దాల క్రితం చోటుచేసుకున్న సంఘటనలను చూపించినట్లు సమీక్షకులు తెలిపారు. స్థిరాస్తి వ్యాపారిగా నిలదొక్కుకుంటున్న ఆయన తొలినాళ్ల జీవితాన్ని ఇందులో చూపినట్లు వెల్లడించారు. ప్యామ్ అండ్‌టామీ, డంబ్ మనీ సహా పలు ఎంసియూ చిత్రాల్లో వింటర్‌సోల్జర్‌గా నటించిన సెబాస్టియన్ స్టాన్ దీంట్లో ట్రంప్ పాత్ర పోషించారు. అలాగే ఆయన మెంటార్, ప్రముఖ న్యాయవాది రాయ్ కోన్ పాత్రలో సక్సెషన్ సినిమా స్టార్ జెరెమీ స్ట్రాంగ్ కనిపించారు. అత్యాచారం, లైంగిక సమస్యలు, బట్టతల, ద్రోహం వంటి సన్నివేశాలతో ప్రథమార్ధాన్ని ట్రంప్‌పై సానుభూతి కలిగేలా చిత్రీకరించారని చూసిన వాళ్లు వెల్లడించారు.

క్రమంగా లాయర్‌రాయ్‌కోన్ పరిచయం తర్వాత ఆయన వ్యక్తిత్వం ఎలా రూపాంతరం చెందిందో చూపించినట్లు తెలిపారు. అధికారం, డీల్ మేకింగ్‌లో మెలకువలు తెలుసుకున్న తర్వాత క్రమంగా కఠినంగా మారారని వివరించారు. ఆయనపై వచ్చిన కొన్ని ఆరోపణలకు దర్శకుడు అలీ అబ్బాసీ కల్పితాలను జతచేసి సినిమాను ఆసక్తికరంగా మార్చినట్లు తెలిపారు. తన మొదటి భార్య ఇవానాను ట్రంప్ అత్యాచారం చేసినట్లుగా చూపడం ఇప్పుడు వివాదానికి తెర తీసింది. నిజజీవితంలో విడాకుల ప్రక్రియ కోర్టులో ఉన్న సమయంలో తనపై ఆయన అత్యాచారానికి పాల్పడ్డట్లు ఇవానా ఆరోపించింది. తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు. 2022లో ఆమెమరణించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆమె పాత్రను మరియా బకలోవా పోషించారు. ట్రంప్ ప్రచార బృందం డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ ఈ సినిమాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసత్యాలను సంచలనం చేసేందుకు తీసిన ఒక చెత్త సినిమా అని కొట్టిపారేశారు. ఇందులోచూపించినవన్నీ కల్పితాలని పేర్కొన్నారు. దీన్ని రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో హాలీవుడ్ ప్రముఖుల జోక్యంగా అభివర్ణించారు. ట్రంప్‌ఖచ్చితంగా తిరిగి అధికారంలోకి వస్తారనే అక్కసుతోనే ఇలాంటి కుట్రలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై డైరెక్టర్ అబ్బాసీ స్పందించారు. సినిమా చూడకుండా కోర్టులో సవాల్ చేయడం సరికాదని హితవు పలికారు. ఈ చిత్రాన్ని చూసి ట్రంప్ ఖచ్చితంగా ఆశ్చర్యపోతారని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఆయన ఆగ్రహించరని చెప్పుకొచ్చారు.

## బంగ్లాదేశ్ ఎంపి కోల్‌కతాలో హత్య

### ముగ్గురు అరెస్టు!

**ఢాకా, మే 22:** బంగ్లాదేశ్ చెందిన ఎంపి అన్వరుల్ అజీమ్ అనార్ హత్యకు గురయ్యారు. ఈ ఘటన కోల్‌కత్తాలోని ఫ్లాట్‌లో అతన్ని మర్డర్ చేసినట్లు అసదుజ్జమాన్ ఖాన్ తెలిపారు. ఈ హత్యకేసుతో లింకున్న ముగ్గురు వ్యక్తులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అవామీలీగ్‌ ఎంపి అన్వరుల్ అజీమ్ అనార్ హత్యకు గురయ్యాడు. కోల్‌కత్తాలోని ఫ్లాట్‌లో అతన్ని మర్డర్ చేసినట్లు అసదుజ్జమాన్ ఖాన్ తెలిపారు. ఈ హత్య కేసుతో లింకున్న ముగ్గురు వ్యక్తులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎంపీ అన్వరుల్‌ను హత్య చేసిన ముగ్గురూ బంగ్లాదేశీలు అని, చాలా ప్లాన్ ప్రకారం మర్డర్ జరిగిందని మంత్రి వెల్లడించారు.

అయితే ఎంపీ అన్వరుల్ మృతదే హాన్ని ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. ఏ కారణం చేత అతన్ని హత్య చేశారో తెలియదని, ఆ విషయాన్ని త్వరలోనే వెల్లడించనున్నట్లు మంత్రి తెలిపారు. జెనాయిడా -4 నియోజక వర్గం నుంచి అజీమ్ ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. జెనాయిదా బోర్డర్ ప్రాంతమని, అక్కడ క్రైం రేట్ ఎక్కువగా ఉంటుంది. చికిత్స కోసం ఇండియా వెళ్లిన సమయంలో అక్కడ అతన్ని హత్యచేశారని బంగ్లా హోం మంత్రి తెలిపారు. అన్వరుల్ మృతిపట్ల షేక్ హసీనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## హేమంత్ సోరెన్‌కు సుప్రీం కోర్టు మందలింపు

### మధ్యంతర బెయిల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, మే 22:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్టును సవాలు చేస్తూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనితోపాటు ట్రయల్ కోర్టులో బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన వాస్తవాన్ని దాచినందుకు హేమంత్ సోరెన్‌ను జస్టిస్ దీపంకర్ దత్తా, సతీస్‌చంద్రశర్మతో కూడిన వెకేషన్ బెంచ్ మందలించింది. అతని ప్రవర్తన మచ్చలేనిదేమీ కాదని పేర్కొంది.

మీ ప్రవర్తన చాలా చెబుతోంది. మీ క్లయింట్ నిజాయతీతో వస్తారని మేము ఆశించాం. కానీ మీరు వాస్తవాలను దాచిపెట్టారు అంటూ హేమంత్ సోరెన్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్‌కు కోర్టు తెలిపింది. కోర్టు హెచ్చరికతో ఆ పిటిషన్‌ను కపిల్ సిబల్ ఉపసంహరించుకున్నారు. జనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టుచేయగా, ఆయన అరెస్టును జార్ఖండ్ హైకోర్టు సమర్థించింది. రెగ్యులర్ బెయిల్ దంఖాస్తును మే 13న ట్రయల్ కోర్టు కొట్టివేసింది.

## స్టార్‌క్యాంపెయినర్లు వీటికి దూరంగా ఉండాలి

### కులం, మతం, భాష, విద్వేషాగ్నులు రగిలించొద్దు

### కాంగ్రెస్, బిజెపిలకు ఎన్నికల సంఘం హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 22:** ప్రధానరాజకీయ పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు కులం, మతం, భాష, మతపరమైన విద్వేషాలనురగిలించే విధంగాప్రచారాలు మానుకోవాలని భారత భాషాసంస్కృతి ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఈ ప్రచారం ఉండకూడదని ఎన్నికల సంఘం హెచ్చరికలు జారీచేసింది. సమాజాన్ని చీల్చేవిధంగాచేసే ప్రసంగాలనుమానుకోవాలని భారతీయ జనతాపార్టీకి కూడా హెచ్చరికలు జారీచేసింది.

అలాగే రక్షణరంగ విభాగాలను రాజకీయం చేయవద్దని సాయుధ బలగాల్లోని సామాజిక ఆర్థికాంశాలను మాత్రమే స్పృశించ వచ్చని సూచించింది. ఇకపై రక్షణరంగ వ్యవ స్థలపై విమర్శలుచేయడం నిలిపివేయాలని కోరింది. అలాగే స్టార్‌క్యాంపెయినర్లు, ప్రధాన వక్తలు కూడా రాజ్యాంగాన్ని రద్దుచేస్తారని, లేదా అమ్మేస్తారన్న అవాస్తవ ప్రకటనలు చేయడాన్ని నిలిపివేయాలని, దీనివల్లప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని ఎన్నికల సంఘం సూచించింది.

ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం తన ఎన్నికల ప్రసంగాల్లో కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీలు పాకిస్థాన్ సానుభూతి పరులని ఆరోపించారు. ఈ పార్టీలు రెండూకూడా దేశంలో భయాందోళనలు సృష్టి స్తున్నాయన్నారు. పాక్‌వద్ద ఉన్న అణు సంపత్తిని బూచిగా చూపించి భయాలు రెచ్చగొడుతు న్నారని అన్నారు. మరోపక్క రాహుల్ గాంధీ కూడా ప్రధానిమోడీపై ధ్వజమెత్తారు. అగ్నివీర్ స్కీంను ప్రవేశపెట్టి హిందూస్తాన్‌కీ జవాన్‌ను కాంట్రాక్టు కూలీలుగా మార్చేసారని విమర్శిం చారు. ఉత్తరప్రదేశ్ ర్యాలీల తర్వాత ప్రధాని మోడీ పశ్చిమ ఢిల్లీలోని ద్వారకలో ప్రసంగిం చాల్సి ఉంది. అలాగే రాహుల్‌గాంధీ కూడా హర్యానాలోని సోనిపట్, పంచ్‌కులలో జరిగే ర్యాలీల్లో పాల్గొన్నారు.

## పెద్దపులిని ఢీకొట్టిన కారు..

### తీవ్ర గాయాలతో పెద్దపులి మృతి



**గోండియా,(మహారాష్ట్ర)మే 22:** మహారాష్ట్రలోని భండారా గోండియా హైవేపై విషాదం చోటుచేసుకుంది. నావెగావ్ నగ్జీరా శాంక్చురీ సమీపంలో అర్ధరాత్రివేళ రోడ్డు దాటుతున్న ఓ పులిని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పులి తీవ్రంగా గాయపడింది. దానిముందు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. దీనితో ఆది బాధతో విలవిల్లాడుతూ గాండ్రించింది. వెనక కాళ్లతోనే దేకుతూ రోడ్డుపక్కనున్న పొదల్లోకి వెళ్లిపడిపోయింది. చివరకు మృతిచెందింది. ఈ సంఘటన విడియో నెట్టింట వైరల్‌అయింది. వీడియోచూసిన నెటిజన్లు జంతుప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తంచేసారు. విడియోలో ఒక పెద్ద మగపులి రోడ్డుపై పడిపోగా దానిముందు ఓ హుండై క్రెటా కారు ఆగిఉంది. పూర్తిగా నలిగిపోయిన ముందటి కాళ్లతో పులి ఎలాగోలా రోడ్డు దాటి పొదల్లోకి వెళ్లిపోయింది. మరోకారులో వస్తున్న ఓ వ్యక్తి ఈ ప్రమాదాన్ని విడియోతీసి తన ఎక్స్ ఖాతాలో షేర్‌చేసాడు. గాయపడ్డ పులిని కాపాడేందుకు నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే చనిపోయిందని అన్నాడు. అభయారణ్యం మీదుగాప్రయాణించేటపుడు వాహనాలు నెమ్మదిగా నడపాలని హెచ్చరిక బోర్డులు ఉన్నాక్రెటా కారు డ్రైవర్ పట్టించుకోలేదని విమర్శించాడు. ఎన్‌హెచ్ 753లోభాగంగా అటడవీప్రాంతంలోని ఈమార్గం సింగిల్‌రోడ్డు అని ఇక్కడ గంటకు సగటున 40 కిలోమీటర్ల వేగంతోనే వెళ్లాలని ఆతడు చెప్పాడు.

## 'ప్రత్యేక పాలస్తీనా'ను గుర్తించిన ఐర్లాండ్,స్పెయిన్, నార్వే!

**జేరూసలమ్,మే 22:** మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనాలంటే ద్విదేశ పరిష్కారం అవసరమని బలంగా వాదిస్తున్న ఐరోపా దేశాలోలన కొన్ని ముందడుగు వేశాయి. ప్రత్యేక పాలస్తీనాను గుర్తించాయి. మధ్యదీర్ఘకాలంగా కొనాసాగుతున్న యుద్ధ నేపథ్యంలో తాజాగా పరిణామం చోటు చేసుకుంటున్నాయి. ఆ ప్రాంతంలో శాంతి నెలకొనాలంటే ద్విదేశ పరిష్కారం అవసరమని బలంగా వాదిస్తున్న ఐరోపా దేశాలు.. పాలస్తీనాను ప్రత్యేక రాజ్యంగా గుర్తించాయి. ఇటీవల నార్వే ఈ విషయాన్ని వెల్లడించగా.. తాజాగా ఐర్లాండ్,స్పెయిన్ కూడా ప్రత్యేక పాలస్తీనాను గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయాలపై ఇజ్రాయెల్ మండిపడింది. ఆయా దేశాల నుంచి తమ రాయబారులను ఉపసంహరించుకొనేందుకు చర్యలు చేపట్టింది.పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు నార్వే ప్రధానమంత్రి జోనాస్ గర్ స్టోర్ ప్రకటించారు. ఇలా గుర్తించకుంటే మధ్యప్రాచ్యంలో శాంతి ఉండదన్న ఆయన.. మే 28 నుంచి దీన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు స్పెయిన్ ప్రధాని షెడ్రో శాంషెజ్ అక్కడి పార్లమెంట్ ప్రసంగిస్తూ.. ఈ నెల 28 నుంచి పాలస్తీనాను ప్రత్యేక రాజ్యంగా పరిగణిస్తామన్నారు. ఐర్లాండ్ ప్రధాని సైమన్ హ్యారిస్ మాట్లాడుతూ..స్పెయిన్, నార్వేలతో సమన్వయం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇది ఐర్లాండ్‌తోపాటు పాలస్తీనాకు చారిత్రక దినమని పేర్కొన్నారు. అక్కడ శాంతికి అదే పరిష్కారమార్గమన్నారు. తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ స్పందించింది. ఐరోపా దేశాల నిర్ణయాలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తమ రాయబారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ క్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తమ రాయబారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. పాలస్తీనాతోపాటు యావత్ ప్రపంచానికి ఐర్లాండ్,నార్వేలు ఉగ్రవాదం విజయంసాధిస్తుందనే సందేశాన్ని పంపాలనిభావిస్తున్నాయా?అని ప్రశ్నించారు. హమాస్ చెరలోని బందీలను విడిపించడం, కాల్పుల విరమణ ఒప్పందాల ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మిలిటెన్సీకి నిధులు ఇచ్చినవారికి బిజెపి మద్దతు?

### కాశ్మీర్‌లో మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ



**శ్రీనగర్, మే 22:** పాకిస్థాన్‌నుంచి హవాలా రూటులో అక్రమ నిధులను తెచ్చి జమ్ము కాశ్మీర్‌లో మిలిటెన్సీ విస్తరణకు కుట్రలుచేసిన వ్యక్తికి బిజెపి మద్దతిస్తోందని పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కాశ్మీర్‌లోని మిలిటెన్సీకి నిధులు అందించేందుకు పాక్‌నుంచి హవాలారూటులో సొమ్ములు రప్పించిన వ్యక్తిని నేడు బిజెపి మద్దతిచ్చి ఎన్నికల్లో పోటీకి నిలబెట్టిందని అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ప్రస్తుత బిజెపి మద్దతున్న అభ్యర్థిని తాము బహిష్కరణ వేటువేస్తే అప్నీపార్టీని స్థాపించి నేడు తనపై పోటీకి నిలిచాడని ఆమె ఆరోపించారు.

అల్తాఫ్ బుఖారీ పిడిపినుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆయన ప్రస్తుతం కొనసాగుతున్న అప్నీపార్టీ జాఫర్ ఇక్బాల్ ఖాన్ మన్హాస్‌ను అనంత్‌నాగ్ రాజౌరి పార్లమెంటరీ నియోజకవర్గంలో మెహబూబా ముఫ్తీపై పోటీకి దించారు. నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఇక్కడ మియాన్ అల్తాఫ్ పోటీచేస్తున్నారు. ఈనెల 25వ తేదీ ఆరోవిడత జరిగే ఎన్నికల్లో ఇక్కడ పోలింగ్ జరుగుతుంది. జమ్ముకాశ్మీర్‌లో మిలిటెన్సీకి నిధుల సాయంకోసం పాకిస్థాన్‌నుంచి హవాలా రూటులో భారీ మొత్తం సొమ్ములు తీసుకువచ్చిన వ్యక్తులు వ్యవస్థలపై ముందు దర్యాప్తు జరిపించాలని ఆమె డిమాండ్‌చేసారు. అలాంటి వ్యక్తులు నేడు ఎన్నికల్లో పోటీచేస్తున్నారని ఆమె విమర్శించారు.

పూంచ్‌జిల్లాలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అప్నీపార్టీ అభ్యర్థిపై విమర్శలతో ధ్వజమెత్తారు. కాశ్మీర్‌లోని మిలిటెంట్లు, వేర్పాటువాదులకు ఈ హవాలాసొమ్మును ఎవరు అందచేసారో అందరికీ తెలుసునని ఇప్పటికీ ఆసంబంధాలు కొనసాగుతున్నాయని, వాటితో భవిష్యత్తులో ఏదైనా చేయవచ్చని, పోలింగ్ శాతాన్ని కూడా తగ్గించే కుట్రలుచేయవచ్చని మెహ బూబా ఆరోపించారు.

మెహబూబా బుఖారిపై ఆరోపణలుచేస్తూ 2015-18లో పిడిపి బిజెపి కూటమి ప్రభుత్వంలో బుఖారి మంత్రిగా కొనసాగిన అంశాన్ని గుర్తుచేసారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో పిడిపి టికెట్‌పై గెలిచారని,తర్వాత అప్నీపార్టీని స్థాపించి 31 మంది మాజీ ఎమ్మెల్యేలతో అదికూడా పిడిపి నుంచే వెళ్లిన మాజీలతో 2020 మార్చిలో పార్టీని స్థాపించారన్నారు. జాతీయవాదపార్టీగా చెప్పుకుంటున్న బిజెపి ఇలాంటి వారికి మద్దతి వ్వడం కాశ్మీర్‌లో రక్తపుటేరులు సృష్టించిన మిలిటెన్సీకి నిధులందించిన వ్యవస్థలను ప్రోత్స హించడం సిగ్గుచేటని అన్నారు. పాకిస్థాన్‌నుంచి వచ్చిన సొమ్ముతోనే కాశ్మీర్‌లో వ్యాపారాలు నడిపించారన్నారు.

మతపరమైన నాయకులు, ఉద్యోగులు కూడా వేధింపులకు గురయ్యారని, రాళ్లు, తుపాకులు పట్టినయువత ఇపుడు ఓటు వేసేందుకు అత్యుత్సాహంతో ఉన్నారని, వారిని నిరుత్సాహపరచవద్దని ముఫ్తీ కేంద్రాన్ని కోరారు.

## 'పోల్' పదనిసలు



బుధవారం ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ ముజఫర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న దృశ్యం

## బిజెపికి 305కిపైగానే లోక్‌సభ సీట్లు

### యుఎస్ రాజకీయ విశ్లేషకుడు లాన్‌బ్రెమ్మర్



**ముంబయి, మే 22:** సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 305 అంతకు పదిస్థానాలు ఎక్కువే గెలుచుకుంటుందని అమెరికా రాజకీయ శాస్త్రవేత్త, అంతర్జాతీయ రాజకీయ నిపుణుడు లాన్ బ్రెమ్మర్ వ్యాఖ్యానించారు. యూరేసియా గ్రూప్ వ్యవస్థాపకుడు అయిన బ్రెమ్మర్ మాట్లాడుతూ భారత సార్వత్రిక ఎన్నికల్లో స్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వంఏర్పాటవుతుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పార్టీ మూడోసారి ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువ అని 2014 ఎన్నికల్లో 282 స్థానాలు ఎన్డీయే కూటమి పరంగా 336 స్థానాలు గెలిచిందని, అదే 2019లో 303స్థానాలు గెలిచి 353 స్థానాలు ఎన్డీయే పరంగా గెలుచుకుందని అన్నారు. బిజెపి ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సృష్టిస్తుందన్నారు. భారత ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగాను, నిష్పాక్షికంగాను పారదర్శకంగా జరుగుతున్నదని ప్రశంసించారు. ఆర్థికవృద్ధి పరంగా బ్రెమ్మర్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలపాటు భారత్‌లో అభివృద్ధి జరగలేదన్నది అందరికీ తెలిసిందేనని, భారత్‌లో అపారమైన భౌగోళిక వనరులున్నాయని, అంతేకాకుండా పటిష్టమైన, శక్తివంతమైన మేధావులకు రాజధాని భారత్ అన్నారు. ఎందరో అమెరికన్ సిఇఒలు భారత్‌నుంచే వచ్చారని, అయినా కూడా భారత్ ఆర్థికవ్యవస్థపరంగా అభివృద్ధిచెందుతున్న వ్యవస్థ గానే ఉన్నదని అన్నారు. ఇపుడు అభివృద్ధి క్రమేపీ కనిపిస్తోందని వచ్చే ఏడాదినాటికి బహుశా భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందన్నారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారగలదని అంచనావేసారు. ఇక ప్రపంచంలోని మిగిలిన దేశాలతో మైత్రీ సంబందాలపరంగా కూడా భారత్ శక్తివంతమైన దేశంగా నిలుస్తుందని బ్రెమ్మర్ పేర్కొన్నారు.

## కరాకత్ స్వతంత్ర అభ్యర్థిపై బిజెపి వేటు

### పార్టీలో ఉంటూ ఎన్డీయే అభ్యర్థిపై పోటీపట్ల బిజెపి గుస్సా

**పాట్నా,మే 22:** భోజ్‌పురి సూపర్‌స్టార్ పవన్‌సింగ్‌పై బిజెపి బహిష్కరణ వేటువేసింది. పార్టీ ప్రతిష్టను దిగజారుస్తూ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయడంపై పార్టీని ధిక్కరించడమేనని బిజెపి హైకమాండ్ భావించింది. ఎన్డీయే తరఫున పోటీచేసిన అభ్యర్థిపైనే స్వతంత్రునిగా పోటీచేయడాన్ని బిజెపి తీవ్రంగాపరిగణించింది. లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని కరాకత్ స్థానం నుంచి పవన్‌సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుష్వాహా ఎన్డీయే అభ్యర్థిగా ఆయన పార్టీ రాష్ట్రీయ లోక్‌మోర్చా గుర్తుపై పోటీలో ఉన్నారు. బిజెపి బీహార్ ప్రతినిధి అరవింద్‌శర్మ మాట్లాడుతూ బీహార్‌జిల్లా కార్యవర్గ సభ్యునిగా పవన్‌సింగ్ కొనసాగుతున్నారని, రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాట్‌చౌదరి ఆదేశాలమేరకు ఆయన్ను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని క్రమశిక్షణారాహిత్యంతో మెలుగుతూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని బిజెపి ప్రకటించింది. అనేకసార్లు సింగ్‌కు నచ్చచెప్పాలని చూసినా సింగ్‌లో మార్పురాలేదని బిజెపి వెల్లడించింది. కరాకత్‌లో జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరుగుతున్నాయి. వారంరోజులు పోలింగ్ ఉండగా చివరినిమిషంలో బహిష్కరణ వేటు వేస్తే ఎన్డీయే అభ్యర్థికి మాత్రం ప్రయోజనం ఏముంటుందని పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఈనెల 25వ తేదీ బీహార్‌లో ప్రధానిమోడీ మూడు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనాల్సి ఉంది. తుదివిడతజరిగే ఎన్నికల కోసం ఆయన కరాకత్ నియోజకవర్గంలోకూడా ర్యాలీలో పాల్గొంటారు. అనేక సంవత్సరాలనుంచి సింగ్ బిజెపి సభ్యునిగా కొనసాగుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని అసంసోల్‌లో బిజెపి టికెట్ ఇచ్చినా తిరస్కరించారు. తన సహచర నటుడు శతృఘ్నసిన్హా అక్కడ పోటీచేస్తుండటంతో తాను పోటీచేయలేనని ప్రకటించారు. అయితే బెంగాలీల హుందాతనాన్ని కించపరిచారంటూ సింగ్ నటించిన పాటలపైనాఈ పెదనద దుమారమే లేచింది. ఆరా నియోజకవర్గం టికెట్ కోసం పవన్‌సింగ్ లాబీయింగ్‌చేసారు. అయితే అక్కడ కేంద్రమంత్రి ఆర్కేసింగ్ పోటీలో ఉన్నారని వీలుకాదని హైకమాండ్ స్పష్టంచేసింది. దీనితో చివరిగా స్వతంత్ర అభ్యర్థిగా పవన్‌సింగ్ కరాకత్ నియోజకవర్గంనుంచి బరిలోకి దిగడంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిజెపి ఆయనపై వేటువేసింది. గాయకుడు, నటుడు అయిన పవన్‌సింగ్‌ను తనపైకి ఆర్జేడి ఉసిగొలిపి ఉంటుందని కుష్వాహా అన్నారు. అయితే ఆర్జేడీ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. సిపిఐఎంఎల్ లిబరేషన్ అభ్యర్థి రాజారామ్‌కు తాము మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. అయితే సింగ్ పోటీలోకి వస్తే రాజ్‌పుత్ ఓటుబ్యాంకు చీలుతుందని, వీరంతా బిజెపికే మద్దతిస్తూ వస్తున్నారని ఆర్జేడి వెల్లడించింది. అయితే ఇపుడు ఇండియా కూటమికి ఈ పోటీవల్లమేలు కలుగుతుందని అన్నారు. బోజ్‌పురి నటుడు నామినేషన్ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆయన పాల్గొన్న బహిరంగసభలకు సైతం ప్రజలు తరలివచ్చారు.

## ఇండియా కూటమిలో ప్రధాని అయ్యే నాయకుడే లేరు!: అమిత్‌షా



**ఘూతల్(బెంగాల్),మే 22:** ఇండియా కూటమిలో ప్రధాని అయ్యే అర్హతలున్న నాయకుడే కరువయ్యారని కేంద్ర హోంమంత్రి బిజెపి స్టార్ క్యాంపెయినర్ అమిత్‌షా ఎద్దేవాచేసారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు వంశపారంపర్య రాజకీయాలు కొనసాగించే నాయకులకు, నిజాయితీ నేత నరేంద్రమోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. మోడీజీ దేశం మొత్తం తన కుటుంబంగా భావిస్తున్నారన్నారు. ఇండీ కూటమి అవినీతి కూటమి అని ఈ కూటమిలోప్రధాని అయ్యే అర్హతులున్న నాయకుడే లేడని ధ్వజమెత్తారు. భాతల్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలోమాట్లాడుతూ ఇండీకూటమి నాయకులు తమ వారసత్వాలను పెంపొందించుకోవాలని తహతహలాడుతున్నారేకానీ దేశం అభివృద్ధికోసం కాదని అన్నారు. ఎన్నికలు జరిగిన ఆరునెలల్లోపే పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో విలీనం అవుతుందని అన్నారు. దేశంలో శరద్ పవార్ తన కుమార్తెను ముఖ్యమంత్రిచేయాలనుకుంటున్నారని, మమతా బెనర్జీ ఆమె మేనల్లుడిని సిఎం చేయాలనిచూస్తుంటే తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని సిఎం చేయాలని తహతహలాడుతున్నారన్నారు. ఇక కాంగ్రెస్‌పరంగా సోనియా గాంధీ రాహుల్‌బాబాను దేశప్రధానిని చేయాలని శతవిధాలా కృషిచేస్తున్నారని, అదే బిజెపి పరంగా నరేంద్రమోడీజీ దేశం మొత్తం తన కుటుంబంగా భావించి దేశ అభివృద్ధికి సేవలందిస్తున్నారన్నారు.

## విపక్ష కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ రద్దు : రాహుల్

**చండీగఢ్, మే 22:** అగ్నివీర్ స్కీమ్‌పై ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. హర్యానాలోని మహేంద్రఘఢ్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. ప్రధాని మోడీ భారత సైనికులను కూలీలుగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నివీర్ స్కీమ్‌ను సైన్యం కోరుకోవడం లేదని, ఈ పథకాన్ని ప్రధాని కార్యాలయం రూపొందించిందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని చెత్తబుట్టలో వేస్తామని చెప్పారు. ప్రధాని మోడీ 22 మంది సంపన్నుల రుణాలు మాఫీ చేశారని ఇది రైతులను అవమానించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇక హర్యానాలోని మొత్తం పది పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆరో దశలో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలోని మొత్తం పది నియోజకవర్గాల్లో బిజెపి విజయం సాధించింది.

# సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న ముఠా పట్టివేత

## నిందితుల్లో నలుగురు మైనర్లు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో ఒంటరిగా వెళుతున్న వారిపై రెప్ప పాటులో దాడిచేసి వారి వద్ద వుండే సెల్‌ఫోన్‌లు దోచుకుంటున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లతో పాటు రెండు బైకెలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుల్లో నలుగురు మైనర్లు వుండడం గమనార్హం. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. శివార్లలోని నేరేడ్‌మెట్‌కు చెందిన కటికెల రోహన్ అలియాస్ శివ (19), తిరుమల్‌గిరికి చెందిన విడి వివియన్ రాజ్ (19)తో పాటు నలుగురు మైనర్లు ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో ఉత్తర మండలంతో పాటు శివార్లలోని పలుచోట్ల ఒంటరిగా వెళ్లేవారిపై దాడిచేసివారిచేతుల్లో వున్న సెల్‌ఫోన్లను దోచుకుని ఉడాయిస్తున్నారు. ఈ ముఠా ఇప్పటివరకు తిరుమల్‌గిరి, మార్కెట్, నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో మూడు చోరీలకు పాల్పడ్డాయి.కాగా ఈ ముఠాదోచు కున్న సెల్‌ఫోన్లను సికింద్రాబాద్‌లోని లాల్ బజార్‌కు చెందిన యుగెన్‌అలెక్స్ (19),నర్పట్ సింగ్ (19), మల్కాజిగిరికి చెందిన సిరిగిరి రాజ్ కుమార్ (25)కు తక్కువ ధరకు అమ్మారు. ఇలా వచ్చిన డబ్బులతో నేరగాళ్ల జల్సాలు చేశారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు నింది తులపై నిఘా వుంచి మంగళవారం రాత్రి పట్టు కున్నారు. నిందితులతో పాటు చోరీ వస్తువులను ఖరీదు చేసిన వారిని కూడా అరెస్టు చేశారు. నిం దితుల వద్ద మూడు ఖరీదైన సెల్‌ఫోన్లతో పాటు దోపిడి సమయంలో వాడిన రెండుబైకెలను జప్తు చేశారు.

# ప్రాణం తీసిన భూతగాదాలు

## పురుగుల మందు సేవించి తల్లీకూతురు ఆత్మహత్య

**అలంపూర్ మే 22 ప్రభాతవార్త :** భూతగాదాలు, కుటుంబ కలహాలు ఓ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. ఈ ఘటన జోగుంళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని ఏ-బుడిదపాడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం మేరకు ఏ-బుడిదపాడు గ్రామానికి చెందిన మాల నరసింహులు తన భార్య వరలక్ష్మి (39), కూతురు అనురాధ(18) భూతగాదాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో ఇంట్లో పురుగుల మందు తాగారు. ఈ ఘటనలో వరలక్ష్మి, అనురాధ పరిస్థితి విషమించడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందేలోపే ఇద్దరు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మాల నరసింహులు మాత్రం ఆత్మహత్య చేసుకోవాలని భావించినా పురుగుల మందు తాగడానికి భయపడ్డాడు. అయితే తన కళ్ళ ముందే భార్య, కూతురు చనిపోవడంతో కుప్ప కూలిపోయాడు. గత కొన్ని రోజులుగా అన్నదమ్ములకు మధ్య భూతగాదాలు ఉన్నాయి ఎన్నో సార్లు ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకోవడం గొడవలు చేసుకున్నట్లు తెలిసింది.

అయితే, కొడుకు చదువు పెళ్లి కోసం చాలా ఇబ్బందులు గురవుతున్నామని తమకు వారసత్వం కింద ఇచ్చిన భూములు సీలింగ్ ఉండడంతో ఎవరు కొనడం లేదని భావించి ఎన్నోసార్లు అన్నదమ్ములతో మాల నర్సింహులు ప్రాదేయపడ్డాడు. తన కుటుంబానికి ఎవరూ సహకరించడం లేదని భావించి మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి చనిపోవాలని పురుగుల మందు సేవించాడు. ఈ ఘటనలో తల్లి కుతూరు మృతి చెందారు. కొడుకు హైదరాబాద్ లో చదువు కుంటున్నట్లు తెలిసింది.

# కారులో ఊపిరాడక చిన్నారి మృతి

## ఆలస్యంగా గుర్తించిన తల్లిదండ్రులు

**మణుగూరు, మే 22 ప్రభాతవార్త:** కార్డు డోర్లు లాక్ అవడంతో ఊపిరాడక చిన్నారి మృతి చెందిన సంఘటన మణుగూరు మండలం సాంబాయి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మండలం సాంబాయిగూడెంలో నివాసం ఉంటున్న మడకం సాయికుమార్, లిఖిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో మూడేళ్ల చిన్నారి కల్నీషా(3) మంగళవారం సాయంత్రం ఆరుబయట ఆడుకుంటూ ఇంటిపక్కన నిలిపి ఉన్న కారులోకి వెళ్లింది. కారులోకి వెళ్లి డోర్ వేసుకోగానే కార్ సెంట్రల్ లాంకింగ్ కావడంతో కారులో ఉన్న చిన్నారిని ఎవరూ గుర్తించలేదు. తెలిసిన వారి ఇంట్లో ఉండి ఉండవచ్చునని భావించిన చిన్నారి తల్లిదండ్రులు పాప కోసం వెతుకులాట ప్రారంభించారు. ఈ క్రమంలో కారులో చిన్నారి ఇరుక్కుపోయిన విషయం గుర్తించేటప్పటికీ చిన్నారి మృతి చెందింది. ఆయినా చివరి ఆశతో హుటాహుటిన మణుగూరు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే చిన్నారి మృతి చెంది ఉందని వైద్యులు ధృవీకరించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చిన్నారి కల్నీషా మృతితో సాంబాయిగూడెంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



కల్నీషా(ఫైల్), మృతికి కారణమైన కారు

# బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా సాగిన బుద్ధుని బోధనలు విప్లవాత్మకమైనవని తెలిపారు. గురువారం గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ప్రపంచ చరిత్రలోనే తొలి సామాజిక విప్లవకారుడు సంఘ సంస్కర్త గౌతమ బుద్ధుడు అని పేర్కొన్నారు. ఈ ప్రపంచానికి దారి చూపేవి బుద్ధుని ఉపదేశాలైన శాంతి, అహింస, కరుణలేనన్నారు. బుద్ధుడు సూచించిన అహింసామార్గంలో సాగించిన గాంధీజీ పోరాటమే దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిందని గుర్తు చేశారు. తెలంగాణలో బయల్పడిన బౌద్ధ చైత్యాలు, స్థూపాలు తెలంగాణలో బౌద్ధ వైభవాన్ని చాటుతున్నాయని తెలిపారు. బుద్ధుని తొలి శిష్యులలో ఒకరైన కోడెనాగు తెలంగాణవాసి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. అశాంతి, ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్న నేటి ప్రపంచానికి బుద్ధుని ప్రవచనాలు గొప్ప సాంత్వన కలిగిస్తాయని ఈ సందర్భంగా మంత్రి కొండా పేర్కొన్నారు.


# నేడు నాగార్జునసాగర్, హుస్సేన్ సాగర్‌లో బుద్ధ జయంతి

## పాల్గొననున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త :** గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా గురువారం నాగార్జున సాగర్, హుస్సేన్‌సాగర్‌లలో వేడుకలు జరుగనున్నాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వేడుకలకు హాజరు కానున్నారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి గురువారం ఉదయం 10గంటలకు నాగార్జున సాగర్ లోని బుద్ధవనంలో బుద్ధునిపాదాల వద్ద పుష్పాంజలి ఘటించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అలాగే, సాయంత్రం 4 గంటలకు హుస్సేన్ సాగర్‌లోని బుద్ధుని విగ్రహం వద్ద నిర్వహించే బుద్ధ జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి పాల్గొంటారు.

# కామాఖ్య ఆలయం దర్శించుకున్న ఉత్తమ్ దంపతులు

**హైదరాబాద్, మే22,ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి పద్మావతి రెడ్డితో కలిసి గౌహతిలో విహారయాత్ర చేస్తూ బుధవారం కామాఖ్య ఆలయం దర్శించుకున్నారు. అస్సాం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెల్యే రెకిబుద్దీన్ అహ్మద్ కామాఖ్య అమ్మవారిని దర్శించాలని పట్టుబట్టి తీసుకెళ్ళినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సుమారు 1500 వందల ఏళ్ల పురాత దేవాలయంలో రెకిబుద్దీన్ అహ్మద్ ప్రోద్బలంతో పూజలు నిర్వహించామని భారతదేశంలోని మతసామరస్యంకు ఇది ఒక ప్రబల ఉదాహరణ అని ఆయన తెలిపారు. ఇది ఇలా ఉంటే దైవ దర్శనంకు వెళ్ళిన ఉత్తమ్‌కుమార్‌పై బిజెపి నాయకుడుమహేశ్వర్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. యు టాక్స్ వసూలు చేశారని ఆయనచేసిన విమర్శలను పర్యటనలో ఉన్న ఉత్తమ్ తీవ్ర ఖండించారు.



# జూన్ 2నుంచి పెరగనున్న టోల్ రుసుము

**హైదరాబాద్,మే22,ప్రభాతవార్త:** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టోల్‌ప్లాజ్‌ల వద్ద జూన్ 2నుంచి టోల్ రుసుము పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్1న రుసుము పెంచడం రివాజుగా వసున్నది. ఈసారీ లోక్‌సభ ఎన్నికల నేపథ్యం తో వాయిదా వేశారు. టోల్‌చార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల సంఘం ఎన్‌హెచ్ ఏఐను ఆదేశించడంతో ఇన్నాళ్ళుబాదుడు కార్యక్రమం ఆలస్యంగా జరిగింది. చివరి ఎన్నికలు జూన్1న ముగుస్తాయి. ఆరోజు అర్ధరాత్రి నుంచి ఐదు శాతం పెరిగే అవకాశం ఉంది. టోల్‌ప్లాజాకు ఎన్‌హెచ్‌ఏ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది.

# రేషన్‌కార్డుకు కొత్త స్వరూపం

## కొత్తవాటి కోసం 19.93 లక్షలదరఖాస్తులు

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రేషన్‌కార్డుల స్వరూపం నవీకరించడానికి యోచిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కొత్త రేషన్‌కార్డుల జారీ కోసం అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ కూడా ప్రారంభించే అవకాశం ఉంది. తెలంగాణలో సుమారు 20లక్షల కుటుంబాలు కొత్త రేషన్ కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన అభయహస్తం పేరుతో సంక్షేమ పథకాలు ఆశించే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పదిరోజులపాటు సాగిన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి భారీగా స్పందన వచ్చింది. మొత్తంగా కోటి 25లక్షల 84వేల 383 దరఖాస్తులు రాగా ఇందులో ఒక కోటి ఐదు లక్షల91వేల 363 దరఖాస్తులు ఐదుగ్యారెంటీలలో లబ్ధికలిగించాలని చేసుకున్న దరఖాస్తులే ఉన్నాయి. 19,92,747 మంది తమ కుటుంబానికి రేషన్ కార్డులు కావాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం తెల్లరేషన్‌కార్డుతో ముడిపడి ఉండటంతో ప్రజల నుంచి రేషన్ కార్డుకు అత్యంత డిమాండ్ ఉంది. పెళ్లి, ఉద్యోగ రీత్యా కుటుంబాలు విడిపడినప్పటికి కెసిఆర్‌పాలనలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో కొత్తగా ఏర్పడిన కుటుంబాలు కొత్త రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 89,98,546 రేషన్‌కార్డులు కలిగిన కుటుంబాలు ఉన్నాయి. వాటి స్వరూపం మార్పు చేసి ఆకర్షణీయంగా ఇవ్వాలని కొత్త ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్‌కార్డులు వివిధ రూపాల్లో ఆయా పాలకుల అభిమతంకు తగినట్లు మార్పు చేస్తూ వచ్చారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారికి వైట్ రేషన్‌కార్డు ఎగువన ఉన్న మధ్యతరగతి జీవులకు గులాబీరేషన్ కార్డు ఉండేవి. కాలక్రమేణ పుస్తకాల రూపంలో రేషన్‌కార్డులు కూడా అచ్చు చేసి పంపిణీ చేశారు. తరువాత రేషన్ కార్డుల జారీకోసం కేంద్రాలు పెట్టి కుటుంబంతో సహా ఫోటోలు పొందుపరిచి రేషన్‌కార్డులు జారీచేశారు. ఆ రేషన్‌కార్డుల స్థానంలో ఆహారభద్రత కార్డులు వచ్చాయి.ప్రస్తుతం కొత్తగా జారీచేసే రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే రేషన్‌కార్డు కలిగి ఉన్న వారికి కొత్తతరహాలో స్మార్ట్ రేషన్‌కార్డు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.



# ఎన్నికల సమయంలోనే పీఓకెను తెరమీదకు తెచ్చిన బిజెపి: అసదుద్దీన్ ఓవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** ఎన్నికల సమయంలోనే బిజెపి... పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశాన్ని తెరపైకి తెస్తోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి మండిపడ్డారు. పీఓకే భారత్‌లో అంతర్భాగమని తాము కూడా చెబుతున్నామని అన్నారు. కానీ పదేళ్ల పాలనలో దాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రధాని నరేంద్రమోడీ ఎలాంటి చర్యలు చేపట్టారని ప్రశ్నించారు.యుపిలోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఎస్ఎండిసికి రూ.25 కోట్ల ఫైన్

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిజిఎస్‌ఎండిసి)కి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) షాక్ ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ఇందుకు గాను 25 కోట్ల రూపాయల మేర జరిమానా విధిస్తూ ఎన్జీటీ నిర్ణయించింది. పర్యావరణ అనుమతులు లేకుండా మానేరు వాగులో ఇసుక అక్రమంగా తీయడాన్ని వ్యతిరేకిస్తూ సురేష్‌రెడ్డి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటీషన్ వేశారు. సురేష్‌రెడ్డి వాదనలతో ఏకీభవించిన ఎన్జీటీ ఆయనకు అనుకూలంగా తీర్పు వెలవరించింది. 25 కోట్ల రూపాయలను గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు మూడు నెలలో చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు పాటించేలా సంబంధిత జిల్లా కలెక్టరుకు, అధికారులకు మెమో సర్కులర్ చేయా లని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎన్జీటీ ఆదేశించింది.

# రైతును రెచ్చగొడుతున్న ప్రతిపక్షాలు

**సన్న రకం వరి ధాన్యం పంట ప్రోత్సాహం కోసమే బోనస్**

**కెసిఆర్ కూడా రూ.150 సన్నవరికి బోనస్ ఇస్తా అన్నారు: కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి**

హైదరాబాద్, మే22,ప్రభాతవార్త: రైతులను ప్రతిపక్షపార్టీలు రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తుందని రాష్ట్రంలో సన్నాలు పండించే అవకాశం ఉన్నప్పటికి ఇక్కడ దొడ్డు రకం వేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి తిండి గింజలు దిగుమతి చేసుకుంటున్నామని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో అన్వేష్ మాట్లాడుతూ రెండు రోజులుగా ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వంను బదనామ్ చేసే కుట్రలు చేస్తున్నాయని ఆయన అన్నారు. అసలు సన్నాలు దొడ్డు వడ్లు ఎన్ని పండిస్తారో లెక్కలు మీ దగ్గర ఉన్నాయా రాష్ట్రంలో ఏడాదికి 14లక్షల ఎకరాలలో సన్నరకాలు, 32లక్షల ఎకరాలలో దొడ్డు వడ్లు పండిస్తున్నారని గణాంకాలతో వివరించారు. రైతులను ఆదుకొనే ఉద్దేశ్యంతో సన్నవడ్ల సాగుకోసం ప్రోత్స హం ఇవ్వడానికి వాటికి బోనస్ ఐదువందల రూపాయలు ప్రకటించందని అన్నారు. జనగామ సభలో కెసిఆర్ కూడా సన్నాలకు 150రూపాయలు బోనస్ ఇస్తామని తెలిపారు. బాయిల్డ్ రైస్ మాత్రమే కేంద్రం తీసుకొంటుంది. 24లక్షల మె.ట బియ్యం రేషన్ ద్వారా పంపిణీచేస్తాం రేషన్ బియ్యం మిల్లర్ల వద్ద రీసైక్లీన్ అవుతాయి అని ఆయన అన్నారు. బిపిటిలోనూక శాతం ఎక్కువ . గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతును దోచుకుంది అని ఆయన ఆరోపించారు. రైతులకు కాంగ్రెస్ పాలనలో లాభం జరుగుతోంది ఎందుకంటే కేంద్రం ప్రకటించే మద్దతు ధర సన్నరకాలకు దొడ్డురకాలకు ఒకటే ఉంటదని కానీ మిల్లర్లు వాటిని ఎక్కువధరకు కొంటారని అందుకే రైతుకు లాభం కలిగేందుకు సన్నాలకు అదనంగా క్వింటాల్‌కు ఎంఎస్‌పి కంటే ఐదువందలు ధర వస్తుందని ఆయన తెలిపారు. పెద్ది సుదర్శన్ తప్పులు చేసినాడు కనుక ఆయనచేసిన తప్పులు మేం కూడా చేస్తున్నామనిభావిస్తున్నారనిఆయన దుయ్యబట్టారు.

# మోడీకి పూరీ జగన్నాథుడు భక్తుడట

**బిజెపి నాయకులు అహంకారంతో దేవుడిని అవమానపరుస్తున్నారు**

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్**

**హైదరాబాద్, మే22,ప్రభాతవార్త:** లోక్‌సభ ముగింపు దశకు చేరుకుంట్ను సమయంలో బిజెపి నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని మోడీకి దేవుడు పూరి జగన్నాథుడు భక్తుడని పేర్కొనడం వారిలో మూర్ఖత్వం వెల్లడిస్తున్నదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సందీప్ పాత్ర మోడీకి జగన్నాథుడే భక్తుడని తీవ్రంగా తెలంగాణ కాంగ్రెస్ ఖండిస్తున్నదని అన్నారు. పూరి జగన్నాథుడి భక్తులు ఆగ్రహం చెందడంతో క్షమాపణలు చెప్పారని మూడు రోజులు ఉపవాస దీక్ష చేస్తానమని చెప్పడం సందీప్ పాత్ర భక్తులనుతప్పుదోవ పట్టించడమే అనిఅన్నారు. భవిష్యత్‌లో మోడీ కృష్ణుడురాముడి స్వరూపం అని కూడా ప్రచారం చేసుకొంటారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికే మహాత్మా గాంధీని చంపిన గాడ్సేను దేశభక్తుడుగా ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఐదు విడుతల్లో జరిగిన ఎన్నికల్లో బిజెపికి ప్రతికూల పరిస్థితి రావడంతో వచ్చే ఎన్నికల్లో వర్క్‌ఔట్ చేసుకుందామని ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఈ ఎన్నికలు మోడీకి కనువిప్పు అవుతుందని ఆయన తెలిపారు.




# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలకు సిఎస్‌బి హెచ్చరిక

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా ప్రజలను మోసం చేస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు పెరి గిపోతుండంతో ఈ తరహా నేరాలపై అన్ని వర్గాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సిఎస్‌బి) ఇంఛార్జి డైరెక్టర్ మహేష్ భగవత్ కోరారు. అప్రమత్తత వల్ల నేరగాళ్ల ఆగడాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. భారత్‌తో పాటు విదేశాల్లో వుండే సైబర్ నేరగాళ్ల తాము పోలీసు అధికారులమని ఫోన్‌లు చేయడం, మీపై అనేకరకాల క్రిమినల్ కేసులున్నాయని బెదిరించి, వీడియో కాల్స్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని ఆయన తెలిపారు. ఈ తరహా ఘటనలపై బాధితులు వెంటనే 193 0 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వారికి న్యాయం జరిగే అవకాశం వుందని ఆయన వెల్లడించారు. ఎవరు పడితే వారు ఫోన్‌లు చేస్తూ తాము పోలీసు అధికారుల మని, బడా అధికారులమని చెబితే నమ్మవద్దని, ముఖ్యంగా వీడియో కాల్స్‌కు ఏమాత్రం స్పందించవద్దని ఆయన కోరారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే నేరగాళ్లను పట్టుకునేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు.

# ఉస్మానియా వర్సిటీ ఇంచార్జ్ విసిగా దాన కిషోర్

**హైదరాబాద్ (తార్నాక), మే 22 ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ చాన్సలర్‌గా సీనియర్ ఐఎఎస్ అధికారి, పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ బుధవారం భాధ్యతలు స్వీకరించారు. పరిపాలనా భవన్‌కు చేరుకున్న దాన కిషోర్ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ. రవీందర్ యాదవ్ నుంచి బాధ్యతలు తీసుకు న్నారు. రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఓఎస్డీ బి.రెడ్యా నాయక్ ఆయనకు స్వాగతం పలికారు. ఓ.యూకు వైస్ చాన్సలర్‌గా భాధ్యతలు తీసు కోవటం గౌరవంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా దాన కిషోర్ పేర్కొన్నారు. తనకున్న పరిధి మేరకు ఓ.యూలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామినిచ్చారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినప్పటికి ఓ.యూ విసిగా భాధ్యతలు తీసుకోవటం భిన్నమైన అనుభూతిని ఇచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా డిపార్ట్‌మెంట్ల ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులతో ఆయన కాసేపు ముచ్చటించారు.



ఓ.యూ ఇంచార్జ్ విసిగా మాజీ విసి ప్రొ.రవీందర్ యాదవ్ నుంచి బాధ్యతలను స్వీకరిస్తున్న సీనియర్ ఐఎఎస్ అధికారి దాన కిషోర్

# ఐఐసీటీలో ఘనంగా స్మైలింగ్ బుద్ధ స్వర్ణోత్సవ వేడుకలు

**హైదరాబాద్ (తార్నాక), మే 22 ప్రభాతవార్త :** తొలిసారి దేశంలో నిర్వహించిన అణుపరీక్ష(స్మైలింగ్ బుద్ధ) జరిగి యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ అకాడమి ఆఫ్ సైన్సెస (టీఏఎస్), నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఏఐఎస్ఐ)లోకల్ చాప్టర్ సంయుక్త ఆద్వర్యంలో బుధవారం స్వర్ణోత్సక వేడుకలను తార్నాక ఐఐసిటీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్, కేంద్ర కేబినెట్ శాస్త్ర సాంకేతిక సలహా కమిటీ మాజీ చైర్మన్ పద్మభూషణ్ డా. ఆర్.చిదంబరం పాల్గొని మే 1974 టెస్ట్ అండ్ బియాండ్ అనే అంశంపై మాట్లాడుతూ భారత దేశంలో తొలిసారి అణుపరీక్షలను 75 మందితో కూడిన బృందం నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ బృందంలో తాను కూడా సభ్యుడిగా వ్యవహరించానని గుర్తు చేశారు. అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఆ శక్తితో అక్కడున్న రాళ్లు ఆవిరై కరిగిపోయాయన్నారు. అణుపరీక్షలతో దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న తమ పరిశోధనలకు అండగా నిలిచాయన్నారు. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సి) చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ డాక్టర్ కోమల్ కపూర్, టీఏఎస్ అధ్యక్షులు, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా. మోహన్ రావు మాట్లాడుతూ దేశం గర్వించతగిన ఇలాంటి గొప్ప సంఘటనలను గుర్తు చేసుకోవడం ద్వార నేటి యువతను ప్రేరేపించవచ్చని తెలిపారు. అందుకోసం స్మైలింగ్ బుద్ధ స్వర్ణోత్సవా వేడుకలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ సైన్స్ అకాడమి తెలంగాణలో సైన్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా డా.చిదంబరంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఏఎస్ ప్రధాన కార్యదర్శి, ఓ.యూ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ.ఎస్. సత్యనారాయణ, కోశాధికారి ప్రొ.ఎస్ఎం.రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యురాలు డా.ఏ.జ్యోతి, యూజీసీ మాజీ సభ్యులు శివరాజ్ తధితరులు పాల్గొన్నారు.




పద్మభూషణ్ డా.చిందంబరంను సన్మానిస్తున్న సైన్స్ అకాడమి కార్యదర్శి ప్రొ.సత్యనారాయణ, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా.మోహన్‌రావు తదితరులు

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేష్‌రెడ్డిని గెలిపించాలి: కెటిఆర్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని నాని గార్డెన్స్‌లో బుధవారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల ప్రచార సభలో ముఖ్యఅతిథిగా కేటీఆర్ మాట్లాడారు. తెల్లారి లేస్తే బూతులు తిట్టడం, వెకిలి పనులు చేయడం కాంగ్రెస్ అభ్యర్థి లక్షణమని ఆరోపించారు. బెదిరింపులు చేయడం, దందాలు చేసినట్లు తీన్మార్ మల్లన్న అఫిడవిట్‌లో ఉన్నాయని తెలిపారు. 56 క్రిమినల్ కేసులు ఉన్న మహానుభావుడికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని విమర్శించారు. కాబట్టి అభ్యర్థుల గుణగణాలే చూసి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే ప్రభుత్వ హామీలపై నిలదీసే పరిస్థితి ఉంటదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాగ్దానాలు ప్రజలు నమ్మి వారికి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు బాధపడుతున్నారని స్పష్టం చేశారు. రుణా మాఫీలేదు, కౌలు రైతు భరోసా ఏదీ.. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో విద్యుత్ కోతలు మొదలైనవని, ఎంజీఎం ఆస్పత్రిలో ఐదు గంటలు విద్యుత్ నిలిచిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో మోసాల పరంపర సాగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు పచ్చి మోసగాళ్లు అని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు కావలంటే రాకేష్‌రెడ్డిని గెలిపించాలని సూచించారు. తీన్మార్ మల్లన్న లాంటి నాయకులు గెలిస్తే చట్టసభ బూతు మాటలకు వేదిక అవుతుందన్నారు. తొలిసారి మోసపోతే మోసం చేసినోడిది తప్పు.. రెండోసారి కూడా మోసపోతే మనది తప్పు అయితదని కేటీఆర్ అన్నారు. చదువుకున్న విద్యావంతులు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచించాలన్నారు. విద్యావంతుడు, సభలో నిలదీసే సత్తావున్న రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

# కత్రన్‌గట్ట బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండించండి: మావోయిస్టు నేత శ్రీనివాస్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త :** కత్రన్‌గట్టబూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండించండి, గడ్చిరోలిలో విప్లవోద్యమంలో అసువులు ధార పోసిన యువ విప్లవకారులు కామ్రేడ్స్ వాసు, కమల, రేష్మా త్యాగాలను ఎత్తిపట్టండి అంటూ భారత కమ్యూనిస్టుపార్టీ (మావోయిస్టు) దండకారణ్యం పశ్చిం సబ్‌జోనల్ బ్యూరో, గడ్చిరోలి అధికార ప్రతినిధిశ్రీనివాస్ బుధవారం పత్రికలకు విడుదల చేసినలేఖలో పేర్కొన్నారు. ఒకవైపు ఛత్తీస్‌ఘడ్, మరోవైపు మహారాష్ట్రలలో పోలీసులు విచ్చలవిడిగా ప్రజలను కాల్చి చంపుతున్నారని, గత ఐదు దశాబ్ధాలకు పైగా ఈ ప్రాంతంలో కొనసాగుతున్న దండకారణ్య విప్లవోద్యమాన్ని తుదముట్టించే దుష్టసంకల్పంతో పోలీసులు గల 5 మాసాలుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఒక ప్రత్యేక క్యాంపెయిన్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా పోలీసులు ఛత్తీస్‌ఘడ్‌లో నరసంహారాలు కొనసాగిస్తున్నారని, మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసులు విప్లవకారులను పట్టుకుని కాల్చి చంపుతున్నారని, ఈ అన్ని రకాల హత్యలను, మానవ సంహారాన్ని ఖండించాల్సిందిగా, వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు మా పార్టీ పశ్చిం సబ్ జోనల్ బ్యూరో, గడ్చిరోలీ దండకారణ్యం విజ్ఞప్తి చేస్తోందని పేర్కొన్నారు. గడ్చిరోలీ జిల్లా భామ్రాఘడ్ తాలూకా కత్రన్‌గట్టలో స్థానిక దళ కమాండర్,డివిజనల్‌కమిటీ మెంబర్, డివిజనల్ కమాండర్ ఇన్‌ఛీఫ్ కామ్రేడ్ వాసు అలియాస్ సతీష్‌కొర్చాతోపాటు కామ్రేడ్‌లు కమల పుల్సురీ, రేష్మా మడ్కాంలను సజీవంగా పట్టుకుని పోలీసులు కాల్చిచంపారని ఆరోపించారు. పెరిమలీ దళం తుడిచిపెట్టుకుపోయిం దని, ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌ను మా పార్టీ తీవ్రంగాఖండిస్తూ వీటికి వ్యతిరేకంగా మే 30న ప్రజలుముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు.

# పత్తి విత్తులకు కొరత, అప్పుడే నో స్టాక్ బోర్డులు

## సరఫరా లేదంటున్న డీలర్లు

## బ్లాక్ మార్కెట్‌కు తరలింపు ఆరోపణలు

## సీజను ప్రారంభంలోనే రైతుల ఆందోళన



**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** వానాకాలం సీజను ఇంకా ప్రారంభం కాకుండానే తెలంగాణలో పత్తి విత్తనాలకై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండటంతో రైతాంగం దుక్కులు దునిన విత్తనాలు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా పత్తి విత్తనాల కొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అప్పుడే పత్తి విత్తనాలకు కొరత ఏర్పడింది. డిమాండ్‌ను అవకాశంగా చేసుకుని అధిక ధరలకు అమ్ముకునేందుకు కొందరు నిర్వహకులు పత్తి విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నో స్టాక్ బోర్డులు పెడుతూ వాటిని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విత్తనాల కోసం వెళ్లి రైతులకు లేవంటూ విత్తనాల షాపుల నిర్వహకులు చెబుతున్నారు. కొందరు అయితే అధిక ధరలకు అమ్ముతున్నారని అంటున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్ని పంటల్లో కెల్లా ప్రధానంగా 80 శాతానికి పైగా వరి, పత్తితే అగ్రస్థానం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు గాను పత్తి విత్తనాలు 1.21 కోట్ల ప్యాకెట్లు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. వీటిని రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టం చేసినా క్షేత్ర స్థాయిలో అది అమలు కావడం లేదు. రాష్ట్రంలోని నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణ్‌పేట్, గద్వాల, సిద్దిపేట్, జనగామ, వరంగల్, సూర్యాపేట్, సంగారెడ్డి, వికారాబాద్ తదితర జిల్లాల్లో ఏటా పత్తిని అత్యధికంగా సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాలు లేవని చెప్పడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఈ జిల్లాలో పత్తి ఎక్కువగా సాగు చేస్తారు. పలువురు రైతులు దుకాణాలకు వచ్చి ఆర్‌సీహెచ్ 659 రకానికి చెందిన పత్తి విత్తనాలు కావాలని అడగడంతో లేవని నిర్వహకులు చెప్పారు. వివిధ దుకాణాల్లో నో స్టాక్ బోర్డులు కూడా పెట్టడం చూసి కంగుతిన్నారు. వ్రితనాల కోసం మూడు, నాలుగు రోజుల నుండి వస్తున్నా దుకాణాల్లో పత్తి విత్తనాల దొరకడం లేదని వాపోతున్నారు. దుకాణ దారులు విత్తనాలను బ్లాక్‌లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారంటూ ఆగ్రహించిన రైతులు ఆందోళన చేశారు. మరికొన్ని జిల్లాల్లో 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్‌ను 864 రూపాయలకు గాను వెయ్యి రూపాయల నుండి 1,300 రూపాయలకు పైబడి అవసరం, అవకాశాన్ని బట్టి అమ్ముతున్నట్లు తెలియవచ్చివచ్చింది. ఇదే అదనుగా కొందరు అక్రమార్జన పరులు మంచి విత్తనాల్లో నాసిరకం కలుపుతూ రైతులకు అంటగడుతున్నారు. ప్రధానంగా నిషేధిత బిటి 3 పత్తి విత్తనాలను కొందరు అక్రమార్కులు రైతులకు అండగడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, నంద్యాలతో పాటు, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి నకిలీ పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తూ వాటిని ప్యాకింగ్‌లు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. కిలో పత్తి విత్తనాలను 2 వేల రూపాయల నుండి 2,500 రూపాయల వరకూ విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో మార్కెట్లో పత్తి విత్తనాలు దొరక ఇబ్బందులు పడుతున్న పలువురు రైతులు ఈ కల్తీ, నాసిరకం విత్తనాల వైపు మళ్లుతున్నారు.

# మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## మూడు జిల్లాల మంత్రులు,ఎమ్మెల్యేలతో సిఎం రేవంత్ జూమ్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికపై బుధవారం సాయంత్రం టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూమ్ సమావేశం నిర్వహించారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మూడు ఉమ్మడి జిల్లాల మంత్రులు,ఎమ్మెల్యేలు, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లతో సిఎం రేవంత్ జూమ్ సమావేశం నిర్వహించారు. జూమ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మూడు జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, మంత్రులు,ఇన్‌చార్జ్‌లు ఈ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. ఈనెల 27న పోలింగ్ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు,నాయకులను సన్నద్ధం చేయాలని ఆదేశించారు.

ప్రతి ఎమ్మెల్యే తమ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌లను సందర్శించాలని సూచించారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తీన్మార్ మల్లన్న ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తారన్నారు. సమస్యల పరిష్కారానికి తీన్మార్ మల్లన్న గెలుపు ఉపయోగపడుతుందన్నారు. ఇది తీన్మార్ మల్లన్న ఎన్నిక మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీ ఎన్నిక అని స్పష్టంచేశారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఉప ఎన్నికలో అనుసరిం చాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

# టీ-వర్క్స్,టీ-హబ్‌లకు సిఇఒల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** టీ-వర్క్స్ సీఈవోగా జోగిందర్ తనికెళ్ల, వీ-హబ్ సీఈవోగా సీతా పల్లచోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఐటీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఈ పదవుల్లో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. కాటా, టీవర్క్స్ అనేది ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్‌వేర్ రంగంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అతి పెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రం. ఆలోచనలతో రండి... ఆవిష్కరణలతో వెళ్లండి... అనే నినాదంతో రూపొందించిన టీ వర్క్స్. హార్డ్‌వేర్ ఉత్పత్తుల తయారీకి కేంద్రంగా మారింది.

ఇక టీ హబ్ అనేది యువత కలల సాకార సాధనకు ఊతమిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ప్రాజెక్టు,దేశ వ్యాప్తంగా స్టార్టప్‌లను ఒకే గొడుగు కిందకు తెచ్చేందుకు వేదిక.

# ఇసుక మాఫియాపై కలెక్టర్ కొరడా

## అధికారుల ఉరుకులు పరుగులు

## చుంచుపల్లి ఇసుక క్వారీలో అక్రమాలపై విచారణ

## మాఫియా గుండెల్లో దడ పుట్టించిన వరుస కథనాలు



**ములుగు క్రైం, మే 22, ప్రభాతవార్త:** ఇసుక అక్రమ రవాణాపై ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ కన్నెరచేశారు. కలెక్టర్ ఆదేశాలతో రెవిన్యూ మైనింగ్ శాఖల అధికారులు పరుగులు తీశారు. చుంచుపల్లి క్వారీలో జరుగుతున్న అక్రమ రవాణాపై రెవిన్యూ మైనింగ్ శాఖల అధికారులు పంచనామా నిర్వహించారు. రాత్రి తెల్లవార్లు ఇసుక రవాణా చేసి పగలు రోడ్డు పక్కన ఉంచుతున్న వాహనాలపై అధికారులు ఆరా తీశారు.. అధికారుల విచారణలో వార్త కథనాలు అక్షర సత్యం అని తేలింది. పలు వాహనాలు సీజ్ చేశారు. "బరి తెగింపు" అనే శీర్షికతో ప్రభాతవార్త బ్యానర్ వార్తగా మంగళవారం ప్రచురించిన విషయం తెలిసిందే. అంతకు ముందు కూడా వార్త వరస కథనాలను ప్రచురించింది. వార్త కథనాలకు స్పందించిన కలెక్టర్ మొద్దు నిద్రలో జోగుతున్న సంబంధిత శాఖల అధికారులను తట్టి లేపారు. వార్త కథనాల్లోని ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. విచారణ జరిపిన అధికారులు పేర్కొన్న అక్రమాలు నిజమేనని తేలడంతో సదరు మాఫియా పై పంచనామా నిర్వహించి నివేదికను కలెక్టర్‌కు పంపించారు.

**చుంచుపల్లి ఇసుక క్వారీలో తనిఖీలు, రెవిన్యూ అధికారులు విచారణ చేపట్టారు**

"బరి తెగింపు" అనే కథనానికి అధికారులు చుంచుపల్లి ఇసుక క్వారీ దగ్గరకు పరుగులు పెట్టారు. దూరం నుంచి చూస్తే అవి కొండల్లా కనిపిస్తాయి. దగ్గరికెళ్లి చూస్తేగాని తెలియదు అవి నదీ గర్భాన్ని కొల్లగొట్టి తవ్వితీసి కుప్పలా పోసిన ఇసుకరాసులని నిబంధనలకు నీళ్లొదిలి అక్రమార్కులు ఇసుక తవ్వకాలు జరపటంతోపాటు... భారీగా నిల్వ చేశారన్న విషయం జిల్లా వ్యాప్తంగా పలు శాఖలను ఉరుకులు, పరుగులు పెట్టించింది. వర్షాకాలంలో ఇసుకకు వచ్చే డిమాండ్‌ను సొమ్ము చేసుకోవాలన్న లక్ష్యంతో భారీగా తవ్వకాలు చేపట్టిన రైసింగ్ కాంట్రాక్టర్‌కు కొమ్ముకాసిన టిఎస్ ఎండిసి, మైనింగ్, జియాలజిస్ట్ శాఖల సిబ్బంది సైతంకి ఈ కథనం చెమటలు పట్టించింది.

**బరితెగింపు కథనంపై పరుగులు పెట్టిన కాంట్రాక్టర్?**

ఏటూరునాగారం, మణుగూరు ప్రధాన రహదారిపై ఉన్న చుంచుపల్లిలో ఉన్న గోవర్ధనగిరిని తలపిస్తున్న ఇసుక రాసులపై అధికార యంత్రాంగం వార్త కథనానికి స్పందించి ఆగమేఘాల మీద విచారణ చేపట్టింది. ఇసుక అక్రమాలపై రాసిన ఈ కథనం ఉదయాన్నే ఈ రైజింగ్ కాంట్రాక్టర్ చెవిన పడ్డ వెంటనే చుంచుపల్లి గోదావరిలో అక్రమ ఇసుక తవ్వకాలకు ఉపయోగించే భారీ ప్లోకైన్ యంత్రాలను గోదావరి ఒడ్డుకు తరలించాడు. పాలాయిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే నిలిపిన లారీలను ఒక్కొక్కటిగా పాలాయిగూడెం పల్లె ప్రకృతి వనం ప్రాంగణంలోకి తరలించారు.

**విచారణ చేపట్టిన అధికారి యంత్రాంగం...!**

వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ చుంచుపల్లి ఇసుక క్వారీ విషయంపై మంగపేట తహశీల్దార్‌ను ఆరా తీసినట్లు తెలుస్తోంది. రెవిన్యూశాఖకు చెందిన ఆర్ఐను చుంచుపల్లి క్వారీని సందర్శించమని ఆదేశించినట్లు రెవిన్యూ సిబ్బంది పేర్కొన్నారు. చుంచుపల్లి క్వారీని రెవిన్యూ సిబ్బందితో ఆర్ఐ సందర్శించి వార్త కథనంతో నిజాలు ఉన్నాయని పంచనమా పత్రం రాసి తహశీల్దార్‌కు అందజేసినట్లు రెవిన్యూ అధికారులు వార్త పత్రికకు తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే హామీలను తుంగలో తొక్కడమా?

## కాంగ్రెస్ మేనిఫెస్టో తీరుపై రావుల శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో అభయహస్తం... కానీ అది అక్కరకు రాని నేస్తం అయ్యిందని బిఆర్ఎస్ సీనియర్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మేనిఫెస్టో మాకు ఖురాన్, బైబిల్, భగవద్గీత అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెప్పారని, కానీ ప్రభుత్వ వ్యవహారశైలి అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు కనపడట్లేదని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటే హామీలను తుంగలో తొక్కడమా అని ప్రశ్నించారు. మేనిఫెస్టో అమలు విషయంలో మంత్రులకు క్లారిటీ లేదని, సమన్వయం లేదని రావుల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ నిర్వహణలో కాంగ్రెస్ తడబడుతోందని ఆరోపించారు. రాజకీయం ఎక్కువ. పాలనపై దృష్టి తక్కువ పెడుతున్నారని అన్నారు. పేరు గొప్ప,ఊరు దిబ్బ అన్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి తయారైందని అన్నారు. కీలక అంశాలపై ముఖ్యమంత్రి, మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారని విమర్శించారు. వడ్ల బోనస్ అంశంపై మంత్రులు భిన్న ప్రకటనలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని తెలిపారు. రైతు భరోసా అమలు,కౌలు రైతులకు సాయం, వ్యవసాయకూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. 100 రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు నెరవేరుస్తామని చెప్పి, రైతులను విత్తనాల కోసం లైన్లు కట్టే దుస్థితికి తీసుకొస్తు న్నారని మండిపడ్డారు. వ్యవసాయం విషయం లో రైతులకు సాయం చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్లాన్ లేదని రావుల విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు. ఫ్రీస్కూటీలు వస్తాయని విద్యార్థినులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మేనిఫెస్టో అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానం,కాల పరిమితులను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

# సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

## ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



**వరంగల్ క్రైమ్, మే 22, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమీషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం సి.పి.ఓ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్ర వాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబందనలు విరుద్దంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 261కి పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 73కాగా కాజీపేట 88,వరంగల్ 100 వున్నాయి. అనంతరం ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ సిపి ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్దంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపడుతున్నామని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది ఏమనగా కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని ఎవరైనా వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అట్టి వాహనాలను 3నెలలు లైసెన్సు రద్దు చేసి ఆ వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తమ మెకానిక్‌లు కూడా ఎట్టి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ల మార్పుకు ప్రోత్సహించవద్దని, ఇకపైన సెలెన్సర్ల మార్పుకు సహకరించిన మెకానిక్‌లపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ శుభంనాగ్, హనుమకొండ,వరంగల్, కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, షుకూర్, నాగబాబు, ట్రాఫిక్ ఎస్సైలు పూర్ణచంద్రారెడ్డి, యుగందర్, ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో రూ.1000 కోట్ల భారీ స్కామ్:

## మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** బిజెపి ఎల్పీనేత,ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డ కాంగ్రెస్ నేతలపై విమర్శల పర్వం కొనసాగిస్తున్నారు. మొన్నటి వరకు రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూల్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన తాజాగా ట్రాక్ మార్చి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని టార్గెట్ చేశారు. రాష్ట్రంలో మంత్రి ఉత్తమ్ యూ ట్యాక్స్ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్,మహేశ్వర్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం జరగగా, తాజాగా మహేశ్వర్‌రెడ్డి మరోసారి ఉత్తమ్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మహేశ్వర్‌రెడ్డి బుధవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖలో రూ.1000 కోట్ల అవినీతి జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కలెక్షన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాత్ర ఉందని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్,సివిల్ సప్లయ్స్ శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఇద్దరూ కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. తాను చేసిన ఈ ఆరోపణలకు ఆధారాలు కూడా ఉన్నాయని కీలకవ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో బహిరంగ చర్చకు నేను సిద్దమని మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బిఆర్ఎస్‌కు మద్దతు పలికిన జేడీ లక్ష్మీనారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే22:** నల్లగొండ,వరంగల్,ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్,జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ మద్దతు పలికారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఆ వీడియోలో రాజకీయాల్లో యువతరాన్ని, నీతి,నిజాయితీ ఉన్నవారు రావాలని కోరుకుంటున్నా రాజకీయాల్లోకి మోసగాళ్లు, స్వార్థపరులు,అవినీతి చేసే వాళ్లు వస్తే సమాజానికి చెడు అవుతఉందని అన్నారు.సమాజం కోసం నిలబడి పనిచేసే మంచి నాయకులు, యువతరం ఇప్పుడు అవసరం,ఉమ్మడిఖమ్మం,వరంగల్,నల్లగొండ పట్టభద్రుల అభ్యర్థిగా తనమిత్రుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి' అంటూ ఓటర్లను కోరారు.

# కోరలు చాస్తున్న నకిలీ వైద్యం

## ఆర్‌ఎంపి, పీఎంపిల పేరుతో వైద్య చికిత్సలు

## వైద్యం వికటించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న ప్రజలు

## వైద్య మండలి తనిఖీల్లో విస్తుపోయే నిజాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** వైద్య విద్యలో ఎలాంటి అర్హతలు లేకుండానే పీఎంపి, ఆర్‌ఎంపిలు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. వైద్యుల పేరుతో తెలిసీతెలియని వైద్యం చేస్తూ అమాయకుల ప్రాణాల మీదికి తెస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో నకిలీ వైద్యుల చేతిలో ప్రాణాల మీదికి తెచ్చుకున్న సంఘటనలు వెలుగు చూసిన నేపథ్యంలో తెలంగాణ వైద్య మండలి తనిఖీలను విస్తృతం చేసింది. ఈ తనిఖీలలో ఆర్‌ఎంపి, పీఎంపి వైద్యులు హద్దులు మీరి వచ్చీ రాని వైద్య చికిత్సలు చేస్తూ అమయక ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలలో రహస్యంగా గర్భ విచ్చితిని కూడా నకిలీ వైద్యులు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఆయుర్వేదం, ఫిజియోథెరపీ, యునాని చేసిన వైద్యులు సైతం అల్లోపతి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విషయం రుజువైంది. ఈ నకిలీ వైద్యులు చేస్తున్న వైద్య చికిత్సల కారణంగా ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోవడమే కాకుండా అర్హతలు ఉన్న వైద్యులు నిరుద్యోగంతో బతికే పరిస్థితులు ఏర్పడ్డాయి. వైద్య టాస్క్ ఫోర్స్, టీఎస్‌ఎంసి యాంటీ క్వాకరి బృందం టీం సభ్యులు డా.మాగంటి శేషుమాధవ్, డా.అశోక్ రెడ్డి, డా.సుధీప్, డా.అన్వర్ మియా, డా.వేములపల్లి నరేష్ కుమార్, డా.కొలిపాక వెంటకస్వామి వరంగల్, హన్మకొండ, ఖాజీపేటలో రెండు బృందాలుగా విడిపోయి పలు ప్రథమ చికిత్స కేంద్రాలను, ఆసుపత్రులను, ఫిజియోథెరపీ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా.నరేశ్ కుమార్ మాట్లాడుతూ పట్టణాల్లోని నకిలీ వైద్యులు హద్దులు మీరి వచ్చీ రాని వైద్యం చేస్తూ అమాయక ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. డా.శేషు మాధవ్ మాట్లాడుతూ నకిలీ వైద్యుల వల్ల తెలంగాణ రాష్ట్రంలో యాంటీమైక్రోబియల్ నిరోధకత చాలా ఎక్కువైనందువల్ల జాతీయ వైద్య మండలి, రాష్ట్ర వైద్య మండలి ఆదేశాల మేరకు ఆసుపత్రుల్లో తనిఖీలు చేసి వారిపై ఎన్‌ఎంసి చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన వైద్యులు ఉన్నప్పటికీ నకిలీ వైద్య మాఫియా కారణంగా ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలున్న వైద్యులు నిరుద్యోగంతో బతుకుతున్నారనీ, నకిలీ వైద్య వ్యవస్థను అరికట్టాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆవేదనను వెలిబుచ్చారు. మరోవైపు, రాష్ట్రంలోని ప్రథమ చికిత్స కేంద్రాలకు అనుబంధంగా ఉన్న మెడికల్ షాప్‌ల నుంచే నకిలీ వైద్యులురాసే ప్రిస్క్రిప్షన్‌తో యాంటీ బయోటిక్స్ స్టెరోయిడ్స్ ఇంజక్షన్లు కూడా సరఫరా అవుతున్నట్లు గుర్తించారు. ఈ షాప్‌లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్లకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

# ఆర్సీబీపై రాయల్‌గా రాజస్థాన్ గెలుపు

## 4 వికెట్ల తేడాతో చిత్తయిన ఆర్సీబీ



**అహ్మదాబాద్, మే 22:** ఐపిఎల్ 17వ సీజన్‌లో తుది అంకం మరింత ఆసక్తికరంగా మారుతోంది. గుజరాత్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఒకరికంటే ఒకరు పోటీగా ఆడారు. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 172 పరుగులుచేయగా తర్వాత బ్యాటింగ్ చేపట్టిన రాజస్థాన్ రాయల్స్ తన బ్యాట్‌కు పనిచెప్పింది. ఆర్సీబీ బౌలర్లను ఎదుర్కొంటూ ఎప్పటికప్పుడూ వ్యూహాలు మారుస్తూ జాగ్రత్తగా ఆడటంతో ఆరువికెట్లనష్టానికి 19 ఓవర్లలోనే 174 పరుగులుచేసి విజయం సాధించింది. చివరకు ఆరు బంతులు మిగిలి ఉండగానే నాలుగు వికెట్ల తేడాతో ఎలిమినేటర్‌మ్యాచ్‌లో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీని రాజస్థాన్ బౌలర్లు రాణించి కట్టడిచేసారు. దీనితో ఆర్సీబీ ఒకమోస్తరు స్కోరుచేసింది. రాజస్థాన్ బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్, ట్రెంట్ బౌల్ట్ కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసారు. చివరకు 172 పరుగులకే పరిమితం అయింది సీనియర్ రాజస్థాన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 19 పరుగులిచ్చి రెండు వికెట్లుతీస్తేపేసర్ ట్రెంట్‌బౌల్ట్ 16 పరుగులిచ్చి ఒక వికెట్‌తీశాడు. ఆవేశ్‌ఖాన్ 44పరుగులిచ్చి మూఇడు వికెట్లు తీసాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ జట్టులో ఓపెనర్ యశ స్విజైస్వాల్ 45, రియాన్‌పరాగ్ 35పరుగులతో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడారు. చివరిలో ఇంపాక్ట్ ప్లేయర్ షిమ్రాన్ హెట్‌మెయిర్ 26, రోవ్‌మన్‌పావెల్ 16 పరుగులుచేసి ధనాధన్ ఆటచూపి జట్టుకు విజయం తెచ్చాచు. సంజూసేన క్వాలిఫయర్2కు దూసుకువెళ్లగా ఆర్సీబీ టైటిల్ గెలవాలన్న ఆశలు అడియా సలుగానే మారిపోయాయి. తొలుత 46 పరుగులకే తొలి వికెట్‌నష్టపోయింది. యశస్వి 45 పరుగులుచేసి తనమార్క్‌షాట్లతో బౌండరీలు బాదాడు. అర్ధసెంచరీకి చేరువయిన ఆతడినిగ్రీన్ వెనక్కి పంపించాడు. ఆ కాసేపటికే కెప్టెన్ సంజూశాంసన్ 17 పరుగులకే స్టంపౌట్ అయ్యాడు. 86 పరుగులవద్దమూడో వికెట్ పడిన రాజస్థాన్‌ను రియాన్‌పరాగ్ 35, ధ్రువ్ జురెల్‌లు ఎనిమిది పరుగులతో ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 25పరుగులు జోడించారు. పరాగ్‌తో భాగస్వామ్యం పెంచాలన్న లక్ష్యంతో ఉన్న జురెల్ అనూహ్యంగా రనౌట్ అయ్యాడు. రెండోరన్‌తీసే ప్రయత్నంలో ఉన్న ఆతడిని కోహ్లీ విసిరిన మెరుపుత్రోఎను అందుకున్న గ్రీన్‌రనౌట్‌చేసాడు. అప్పటికి రాజస్థాన్ 112పరుగులుచేసింది. తర్వాత షిమ్రాన్ హెట్మయిర్‌తో కలిసి పరాగ్ చెలరేగిపోయాడు. ఇద్దరూబౌండరీలు బాదడంతో ఆర్సీబీ బౌలర్లకుఓటమి తెలిసిపోయింది. ఐదో వికెట్‌కు 45 పరుగులు భాగస్వామ్యం తెచ్చిన ఈజోడిని సిరాజ్ విడదీశాడు. ఒకే ఓవర్‌లోపరాగ్ హెట్‌మెయిర్‌ను ఔట్‌చేసి బెంగళూరులో విజయావకాశాల్ని చిగురింపచేసాడు. అప్పటికి రాజస్థాన్ విజయానికి 13 బంతుల్లో 12పరుగులు కావాలి. కాని రోవ్‌మాన్ పావెల్ 16 పరుగులుచేసి ఫెర్గుసన్ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు, సిక్సర్‌తో బెంగళూరును ఇంటికిపం పించాడు. కాగా తాడోపేడో తేల్చుకోవాల్సిన ఎలిమినేటర్ పోరులో ఆర్సీబీ బెంగళూరు బ్యాటర్లు సత్తాచూపలేకపోయారు.రాజస్థాన్ బౌలర్ల దూకుడుతో టాపార్డర్ చేతులెత్తేసింది. ఆవేశ్‌ఖాన్, అశ్విన్‌లు కట్టుదిట్టమైన బౌలింగ్‌చేయడంతో బెంగళూరు జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులకే పరిమితం అయింది.

# ఇవిఎంలలో డేటా భద్రం

## మీడియాతో ఎపి సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున తొమ్మిది చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.వీటిలో 7 ఘటనలు మాచర్ల నియోజకవర్గంలోనే చోటు చేసుకున్నాయన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ఇవిఎంలను ధ్వంసం చేసారు. కేవలం ఎన్నికలను ఆపాలనే దురుద్దేశంతో ఈ చర్యలకు పాల్పడ్డారన్నారు. ఇవిఎంల ధ్వంసం ఘటనలన్నీ వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించామన్నారు.అయితే ఇవిఎంలను ధ్వంసం చేసినా డేటా భద్రంగానే ఉందన్నారు.అందువలనే కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించా మన్నారు. మాచర్ల ఎంఎల్ఎ స్వయంగా ఈ ఘటనల్లో పాల్గొన్నారనడానికి తమ వద్ద కచ్చితమైన సాక్ష్యాలు న్నాయన్నారు. ఇటువంటి ఘటనలు ప్రజా స్వామ్య వ్యవస్థలో సిగ్గుతో తల దించించుకోవాల్సినవన్నారు.

# అల్లర్ల నిందితులు ఎవరినీ వదలం

## 4668 మంది నేరస్తులుగా గుర్తింపు

## కొందరి అరెస్టు, మరికొందరికి నోటీసులు

## 301 సమస్యాత్మక ప్రాంతాల్లో మూడు రోజులుగా కార్డన్ సర్చ్, అదుపులో శాంతి భద్రతలు: ఎపి డిజిపి హరీష్ కుమార్ గుప్త



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున,అనంతరం రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలకు బాధ్యులైన ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని ఎపి డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేసారు.నిందితులు ఎంతటి వారైన అరెస్ట్ చేసి తీరతామన్నారు. రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి 4668 మందిని నేరస్తులుగా గుర్తించామన్నారు. వీరిలో కొందరిని అరెస్ట్ చేసామన్నారు.కొందరికి నోటీసులు జారీ చేసామని తెలిపారు. డిజిపి హరీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 కేసులు ఇప్పటికే నమోదైనట్లు తెలిపారు.మరి కొన్నికేసులు సిట్ దర్యాప్తు సందర్భంలో పోలీసు దృష్టికి వచ్చాయన్నారు.ఈ క్రమంలో ఆయా కేసుల్లో ఉన్న 85 మందిపై నేరచరితకు సంబంధించి షీట్ తెరచినట్లు తెలిపారు. ముగ్గురిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, మరో ఇద్దరిని బహిష్కరణ చేయాలని ఆయన ఎస్‌డిపివోలకు ఆదేశాలను జారీ చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 301 సమస్యాత్మక ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కార్డన్ సర్చ్ నిర్వహించామన్నారు. ఇది ఇంకా కొనసాగిస్తామన్నారు. ఇప్పటికి ఎటువంటి పత్రాలు లేని 1,104 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. 482 లీటర్లు ఐడీ లిక్కర్, 33.32 లీటర్లు మద్యం, 436 లీటర్ల నాన్ డ్యూటీ లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్య కలపాలు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి సమాచారముంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 112/100కు నంబర్లుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కేన్స్ పిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీం సందడి..

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' తెర మీదకు రాబోతున్న విషయం విదితమే. ఇప్పటికే షూటింగ్ దాదాపుగా పూర్తి కావొస్తుంది. రీసెంట్‌గానే బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ మీద కొన్ని సీన్లను చిత్రీకరించారు. ఆపై ప్రభాస్ మీద కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. కేన్స్ ఫెస్టివల్ లో కన్నప్ప టీం సందడి చేసింది. మోహన్ బాబు, విష్ణు మంచు, ప్రభుదేవా వంటి వారు కన్నప్ప కోసం కేన్స్ ఫెస్టివల్‌కువెళ్లారు. ఇక అక్కడే కన్నప్ప టీజర్‌ను అందరికీ పరిచయం చేశారు. కన్నప్ప టీజర్‌కు అక్కడి వారంతా ముగ్దులయ్యారు. ఇక కన్నప్ప టీజర్‌ను ఇండియన్ ప్రేక్షకులకు చూపించేందుకు మూహూర్తాన్ని ఫిక్స్ చేశారు. జూన్ 13న ఇండియా వైడ్‌గా కన్నప్ప టీజర్ విడుదల కానుంది. కానీ అంతకుముందు తెలుగు ప్రేక్షకులకు కన్నప్ప టీజర్‌ను చూపించబోతున్నారు. మే 30న తెలుగు టీజర్‌ను హైదరాబాద్‌లోని పాపులర్ థియేటర్‌లో ప్రదర్శించనున్నాం. మా కన్నప్పను సోషల్ మీడియాలో మొదటి



నుంచి ప్రోత్సహిస్తున్న కొంత మంది సెలెక్టెడ్ ఆడియెన్స్‌కు ఆ టీజర్‌ను చూపిస్తాం. మా టీం వారిని సెలెక్ట్‌చేస్తుంది. కన్నప్ప టీజర్‌ను అందరికీ చూపించాలని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నామ'ని అన్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ మీద మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు.

# 60యేళ్లు పూర్తిచేసుకున్న సురేష్ ప్రొడక్షన్స్




సురేష్ ప్రొడక్షన్స్ సెలబ్రేటింగ్ 60 గోల్డెన్ ఇయర్స్, అద్భుత సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకుని వైభవోత్సవాలు జరుపుకుంటున్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ వైభవోత్సవాలు జరుపుకుంటోంది. భారతీయ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నిర్మాణ సంస్థగా ప్రేక్షకుల మన్ననలని పొందిన సురేష్ ప్రొడక్షన్స్ 60 సంవత్సరాల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో శతాధిక చిత్రాలను ప్రేక్షకులకందించి చరిత్ర సృష్టించింది. ఎన్నో అద్భుతమైన చిత్రాలని నిర్మించి ప్రేక్షకులని విశేషంగా అలరిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ అన్ని భారతీయ భాషల్లో సినిమాలు నిర్మించి సంస్థగా అరుదైన ఘనత సాధించింది. 1964లో ప్రారంభమై, ఎన్నో కల్ట్



క్లాసిక్ హిట్స్, మోడరన్ మాస్టర్ పీస్ చిత్రాలతో గత ఆరు దశాబ్దాలుగా ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ పంచుతోంది. సురేష్ ప్రొడక్షన్స్ 60 యేళ్లు పూర్తి చేసుకుని వైభవోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఈ అద్భుతమైన సినీ ప్రయాణంలో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షకులకు, రామానాయుడు గారి వారసత్వాన్ని ఆయన కుటుంబ సభ్యులు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు.

# సోషియో ఫాంటసీ వెబ్ సిరీస్ 'యక్షిణి'

ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ది సూపర్ మిట్ కాంబినేషన్. ఈ సంస్థలు కలిసి చేసిన పరంపర, పరంపర 2 వెబ్ సిరీస్‌లు ప్రేక్షకుల్ని ఆకట్టుకుని విజయం సాధించాయి. ఇప్పుడు ఇదే కాంబోలో 'యక్షిణి' అనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. 'యక్షిణి) వెబ్ సిరీస్‌ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పిఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని 'యక్షిణి' సిరీస్‌ను రూపొందిస్తున్నారు. కృష్ణ, మాయ పాత్రలతో సోషియో ఫాంటసీ నేపథ్యాన్ని ఈ సిరీస్‌కు ఎంచుకున్నారు దర్శకుడు తేజ మార్ని. ఫాంటసీ, రొమాన్స్, కామెడీ అంశాలతో రూపొందిన 'యక్షిణి' ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని డైరెక్టర్ తేజ మార్ని విజన్‌కు తగినట్లు భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఆర్కా మీడియా వర్క్స్ ఈ సిరీస్‌ను నిర్మించింది. జూన్‌లో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి' వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది.




# లైకా ప్రొడక్షన్ భారీ చిత్రం 'ఎల్2 ఎంపురాన్'

స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించి చిత్ర నిర్మాణ సంస్థగా లైకా ప్రొడక్షన్‌కి ఓ పేరుంది. తొలిసారి మలయాళ సినీ ఇండస్ట్రీలోకి లైకా ప్రొడక్షన్స్ ఓ భారీ చిత్రంలో ఎంటర్ ఇచ్చింది. ఆ చిత్రమే 'ఎల్2 ఎంపురాన్' మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్నారు. 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన 'లూసిఫర్' చిత్రానికి సిక్వెల్‌గా 'ఎల్2 ఎంపురాన్' రూపొందుతుంది. తొలిభాగం హిట్ కావడంతో సినిమా అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నాయి. మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా 'ఎల్2 ఎంపెరాన్'లో ఖరేషి అబ్రహమ్‌గా సూపర్‌స్టార్ లుక్ మేకర్స్ విడుదల చేశారు. ఖరేషి పాత్రను పరిచయం చేయటం లూసిఫర్ సినిమా ముగుస్తుంది. 'ఎల్2 ఎంపురాన్' విషయానికి వస్తే ఆ పాత్రను మరింత విస్తృతంగా ఆవిష్కరించబోతున్నారు. స్టిఫెన్ నెంపల్లి అసలు ఖరేష్ అబ్రమ్‌గా ఎలా మారాడనే విషయాన్ని ఇందులో చూపించబడుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పృథ్వీరాజ్ సుకుమార్ మోహన్‌లాల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ 'ఎల్2 ఎంపురాన్' స్టైలిష్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌తోపాటు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తూనే విడుదల చేసిన కొత్త పోస్టర్ లూసిఫర్ సీక్వెల్‌పై మరింత ఆసక్తిని పెంచింది. 'ఎల్2 ఎంపురాన్' పోస్టర్‌లో ఖురేషి అబ్రమ్‌గా మోహన్ లాల్ సరికొత్తగా కనిపిస్తున్నారు. అందులో మోహన్‌లాల్ తెల్లటి చొక్కా, పంచె ధరించి, రాజకీయంగా తన అనుచరులను సెక్రటే రియట్ వైపు నడిపారు. ఖురేషిఅబ్రమ్ విషయానికి వస్తే ఆ పాత్ర మోహన్ లాల్ నల్లటి దుస్తులను ధరించి ఉన్న అతని వెనుక ఏదో తెలియని రహస్యం దాగిందని తెలుస్తోంది. 2025లోమలయాళం,తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సినిమా విడుదల చేయటానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. 'ఎల్2 ఎంపురాన్' బాక్సాఫీస్ రికార్డులను తిరగ రాస్తూ రూ.500 కోట్ల కలెక్షన్స్‌తో అద్భుతమైన విజయాన్ని సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలుభావిస్తున్నాయి. మోహన్ లాల్ బర్త్‌డే సందర్భంగా ఇలాంటి క్రేజీ ప్రాజెక్ట్ విశేషాలు బయటకు రావటంపై అభిమానులు సంతోషంగా ఉన్నారు. ఎప్పుడెప్పుడు స్టీఫెన్ నెడుంపల్లి పాత్ర మోహన్ లాల్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూద్దామా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



నటీనటులు: మోహన్‌లాల్, టోవినో థామస్, మంజు వారియర్, నందు, సానియా అయ్యప్పన్.
సమర్పణ: లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్, అశీర్వాద్ సినిమాస్ ఆంటోని పెరుంబవూర్, దర్శకత్వం: పృథ్వీ రాజ్ సుకుమారన్, నిర్మాతలు: సుభాస్కరన్, ఆంటోని పెరుంబవూర్, బ్యానర్స్: లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, రచన: మురళీ గోపి, హెడ్ ఆఫ్ లైకా ప్రొడక్షన్స్: జి.కె.ఎం. తమిళ్ కుమారన్, సినిమాటోగ్రఫీ: సుజిత్ వాసుదేవ్, మ్యూజిక్: దీపక్ దేవ్, ప్రొజెక్ట్ డిజైన్: పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్, ప్రొడక్షన్ కంట్రోలర్: సిదు పనకల్, ఆర్ట్ : మోహన్ దాస్, ఎడిటర్: అఖిలేష్ మోహన్, సౌండ్ డిజైన్: ఎం.ఆర్.రాజశేఖరన్, యాక్షన్: స్టంట్ సిల్వ,కాస్ట్యూమ్స్: సుజిత్ సుధాకర్, మేకప్: శ్రీజిత్ గురువాయిర్, స్టిల్స్: సినత్ సేవియర్, పి.ఆర్వో(తెలుగు): నాయుడు సురేంద్ర కుమార్-ఫణి కందుకూరి (బియాండ్ మీడియా).


# ఆదా శర్మ 'సి.డి' సెన్సార్ పూర్తి

ఆదా శర్మ ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా క్రేజీ బ్యూటీగా మారిపోయారు. ది కేరళ ఫైల్స్, బస్టర్ వంటి సినిమా శర్మ రేజర్ మారిపోయింది. చాలా కాలం తరువాత ఆదా శర్మ ప్రస్తుతం తెలుగు వారిని పలకరించేందుకు వస్తున్నారు. ఆదా శర్మ తెలుగులో నటించి చాలా కాలమే అవుతోంది.అందువల్ల 'సి.డి క్రిమినల్ ఆర్ డెవిల్' అనే సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. కృష్ణ అన్నం దర్శకత్వం వహించిన ఈ మూవీని ఎస్ఎస్‌సిఎమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి గిరిధర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వ్యవహరించారు. అసలే ఇప్పుడు హారర్,యాక్షన్,సస్పెన్స్, థ్రిల్లర్ జానర్లకు ఎక్కువుగా డిమాండ్ ఉంది. కంటెంట్, కాన్సెప్ట్ బేస్ట్ సినిమాలు ఎక్కువగా సక్సెస్ అవుతున్నాయి. 'సిడి క్రిమినల్ ఆర్ డెవిల్' అనే సినిమా కూడా ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది. సెన్సార్ సభ్యులు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. మే 24న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. ఈ మూవీ రీసెంట్ సెన్సేషన్ ఆదా శర్మ కీలక పాత్ర పోషిస్తుండగా, విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఎ.ముద్దుకృష్ణ డైలాగ్స్ అందించగా, సతీష్ ముత్యాల సినిమాటోగ్రాఫర్ పనిచేశారు. సత్యగిదుతూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించారు. నటీనటులు: ఆదాశర్మ, విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్, రమణ భార్గవ్, మహేష్ విట్టా. టెక్నీషియన్స్: బ్యానర్: ఎస్ఎస్‌సిఎమ్ ప్రొడక్షన్స్, డైరెక్టర్: కృష్ణ అన్నం, స్టోరీ డైలాగ్స్: ఎ.ముద్దు కృష్ణ, డిఒపి: సతీష్ ముత్యాల, మ్యూజిక్: ఆర్ఆర్.ధృవన్, ఎడిటర్: సత్యగిదూతూర్, యాక్షన్: రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ :గిరిధర్, పిఆర్ఓ: ఎస్ఆర్ ప్రమోషన్స్(సాయి సతీష్).



# 29న విజయ్ ఆంటోనీ 'తుఫాన్' టీజర్ లాంచ్

వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ తుఫాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రీసెంట్‌గా లవ్‌గురు సినిమా తెలుగులో మంచిసక్సెస్ సాధించింది. తుఫాన్ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్‌బోరా, డి.లలితా, బి.పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ జానర్‌లో తుఫాన్ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకులు విజయ్ మిల్టన్. తనను చిన్నచూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ప్రస్తుతం తుఫాన్ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఓ దీవి నేపథ్యం, సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, దయ్యూ డమన్‌లలో జరిపారు. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానుంది. ఈనెల 29న తుఫాన్ సినిమా టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. నటీనటులు: విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘాఆకాష్, మురళీ శర్మ, పృధ్వీ అంబర్,శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్ షిమోనా స్టాలిన్, డిజైనర్-తండోరా చంద్ర. యాక్షన్ కొరియోగ్రాఫర్- సుప్రీమ్ సుందర్, ఆర్ట్ డైరెక్టర్- అరుముగ స్వామి తదితరులు.



# బాలకృష్ణ చేతుల మీదుగా 'క్వీన్ ఆఫ్ మాసెస్' 'సత్యభామ' ట్రైలర్ రిలీజ్

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. 'సత్యభామ' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 24న హైదరాబాద్‌లో నటసింహ బాలకృష్ణ చేతుల మీదుగా 'సత్యభామ' సినిమా ట్రైలర్ రిలీజ్ చేయబోతున్నట్లు దర్శక, నిర్మాతలు ప్రకటిం చారు. బాలకృష్ణ అతిథిగా వస్తుండటంతో 'సత్యభామ' మూవీకి మరింత క్రేజ్ ఏర్పడటం ఖాయమని చెప్పుకోవచ్చు. నటీనటులు: కాజల్ అగర్వాల్, ప్రకాష్‌రాజ్, నవీన్ చంద్ర తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్: అవురమ్ ఆర్ట్స్, స్క్రీన్‌ప్లే, మూవీ ప్రెజెంటర్: శశి కిరణ్ తిక్క, నిర్మాతలు: బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కల పల్లి, కోప్రొడ్యూసర్: బాలాజీ, సినిమాటోగ్రఫీ: బి.విష్ణు, సీఈవో: కుమార్ పాకాల, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్-శ్రీనివాస్), దర్శకత్వం: సుమన్ చిక్కల.





# పాయల్ రాజ్‌పుత్ 'రక్షణ' టీజర్..



'వాడెవడో తెలియదు.. కానీ ఎలాంటి వాడో తెలుసు.. ఇప్పటి వరకు నేను కచ్చితంగా వాడిని కలవలేదు. ఏ రోజు నేను వాడ్ని కలుస్తానో అదే ఆఖరి రోజు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేస్తోంది. పాయల్ రాజ్‌పుత్ ఇంతకీ ఈమె అంతస్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తుందెవరికీ, ఎందుకోసం.. ఎవరికీ ఆమె వెతుకుతుంది? అనే విషయాలు తెలియాలంటే మాతం 'రక్షణ' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.
ఆర్ఎక్స్100, 'మంగళవారం' వంటి సినిమాలతో తనదైన గుర్తింపును సంపాదించుకున్న హీరోయిన్ పాయిల్ రాజ్‌పుత్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు భిన్నంగా ఫవర్‌ఫుల్ ఇన్వెస్టిగేటివ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించిన క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ' రోషన్, మానస్ తదితరులు కీలకపాత్రల్లో నటించారు. ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే ఓ హంతకుడు క్రూరంగా హత్యలు చేస్తుంటాడు. అతనెవరో కనిపెట్టి అరెస్ట్ చేయాలని పోలీస్‌ఆఫీసర్ అయిన పాయల్ రాజ్‌పుత్ ప్రయత్నిస్తూంటుందని అర్థమవుతుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా రక్షణ చిత్రం మెప్పించనుంది.
హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శరవేగంగా రూపొందుతోన్న ఈ సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్.
దర్శక నిర్మాత ప్రణీదీప్ ఠాకోర్ మాట్లాడుతూ 'రక్షణ టీజర్‌కు చాలా మంచి స్పందన వస్తుంది. ఇదొక ఓ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ మిస్టరీ డ్రామా .పాయిల్ పవర్‌ఫుల్‌గా కనిపించనున్నారు. ఒక పోలీస్ ఆఫీసర్ జీవితంలో జరిగిన ఘటన స్ఫూర్తితో రాసిన కథతో సినిమా రూపొందింది. ఏ దశలోనూ రాజీ పడకుండా ఉన్నత నిర్మాణ విలువలతో సినిమా తెరకెక్కించాం. నిర్మాణాంతర కార్యాక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. దర్శకుడు: ప్రణదీప్‌ఠాకూర్, నిర్మాత, ప్రణదీప్ ఠాకోర్, నిర్మాణ సంస్థ :హరిప్రియ క్రియేషన్స్, ఛాయగ్రహణం: అనిల్ బండారి, సంగీతం: మహతి సాగర్, సౌండ్ డిజైనర్: జె.ఆర్ ఎతిరాజ్, ఎడిటర్: బి.హెచ్, స్టంట్స్: వెంకట్ మాస్టర్, ప్రొడక్షన్ డిజైన్: రాజీవ్ నాయర్, రైటర్: తయనిధి శివకుమార్, స్టిల్స్: ఎ.దాస్,పబ్లిసిటీ డిజైనర్: రమాకాంత్, వీఎఫ్ఎక్స్: అలగర్ సామి, మయాన్-ప్రదీప్ పుడి, కోడైరక్టర్: రాఘవేంద్ర శ్రీనివాస్, పి.ఆర్.ఓ:నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి(బియాండ్ మీడియా),ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: ప్రకాష్ జోసెఫ్, రమేష్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: శరద్‌వాఘ్మే, ప్రొడక్షన్ కంట్రోలర్: శ్రీనివాస్ కమ్మెల, కాస్ట్యూమ్స్: శ్రీను కనుమోలు, మేకప్:కోటి లకావత్.

# త్వరలో అనుష్క, విజయశాంతి ప్రధాన పాత్రల్లో మూవీ

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలవబోతున్నానని తెలిపారు నిర్మాత ఎస్‌కే బషీద్. 2007లో అల్లరి నరేష్, హీరోలుగా అల్లరేఅల్లరి సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలో నిర్మాతగా తన ప్రస్థానం మొదలు పెట్టారు ఎస్‌కే బషీద్. ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి తాను వచ్చానని, అయితే అడుగడుగున ఇబ్బంది లకు గురిచేశారని ఎస్‌కే బషీద్ చెప్పారు. రాజకీయంగా తను ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు, తన కొత్త సినిమా విశేషాలను హైదరాబాద్ పిలిం ఛాంబర్‌లో మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి తెలిపారు. నిర్మాత ఎస్‌కే బషీద్. నిర్మాత ఎస్‌కే బషీద్ మాట్లాడుతూ, నేను అల్లరే అల్లరి సినిమాతో నిర్మాతగా చిత్రపరిశ్రమకు వచ్చాను. వ్యాపారవేత్తగా, నిర్మాతగా కొనసాగుతున్నాను. ఆయన దర్శకత్వంలో విజయేంద్ర ప్రసాద్‌గారి కథలో అనుష్క, విజయశాంతి ప్రధానపాత్రల్లో ఓ సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాను. ఇంకా వారితో నేరుగా సంప్రదింపులు జరపలేదు. డిస్కషన్స్ చేయబోతున్నాం. ఈ మూవీకి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తారు. ఒక పాట కంపొజిషన్ జరుగుతోంది. పార్టీ నన్ను గుర్తించి రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా టికెట్ ఇచ్చింది. నేను ప్రచారం చేసుకునేందుకు రాజంపేట వెళ్తే బీజేపీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర రాజకీయ నాయకులు నన్ను చాలా ఇబ్బందులకు గురి చేశారు. నా నాయకులను, అనుచరులను అపహరించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చాం.విచారణ జరుపుతున్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయ ప్రత్యర్థిగా చూస్తూ ఇబ్బందులు పెట్టడం సరికాదు. నాకు ఐటీ నోటీసులు ఇప్పించి, 150 కోట్ల రూపాయలు సీజ్ చేయించారు. కోర్టులపై నాకునమ్మకం ఉంది. న్యాయస్థానంలో వీటిని ఎదుర్కొంటాను. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజంపేటలో నేను ఎంపీగా గెలవడం ఖాయం. ఎంపీగా గెలిచి కాంగ్రెస్ పార్టీ, స్థానిక ప్రజలునామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాననే ఆత్మవిశ్వాసంతో ఉన్నాను అని అన్నారు.



# మొదటి మహిళా మత్స్యకారిణి..




కుటుంబాన్ని నడిపించడంలో మహిళలది ప్రత్యేక పాత్రే.. కష్టనష్టాలను సమన్వయం చేసుకుంటూ నేర్పరితనంతో ఇంటికి వెన్నెముకలా నిలుస్తున్నారు. కేరళకి చెందిన రేఖా కార్తికేయన్‌కి ఇది సరిగ్గా సరిపోతుంది. కష్టాలను సైతం ఎదిరించి కుటుంబాన్ని పోషించడానికి నడుం బిగించి ఏకంగా అరేబియా సముద్రాన్నే ఈదేస్తోంది. ఇదే.. ఆమెకు దేశంలోనే మొదటి మహిళా మత్స్యకారురాలిగా గుర్తింపు తెచ్చింది. రేఖ, కార్తికేయన్‌లది కేరళలోని త్రిసూర్ జిల్లా. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భర్త మత్స్యకారుడు. చేపలుపట్టడంలో భర్తకు సాయం చేయడానికి రేఖ వెళ్లేది. ఆ క్రమంలోనే చేపలు పట్టడం, చినిగిన వలను బాగుచేయడం వంటి వాటిలో మెలకువలు నేర్చుకుంది. సముద్రంలో అకాల తుఫాను, పెనుగాలులు ఎదురైనా జిపియస్ లేకుండా ఒడ్డు చేరుకోవడం తెలుసుకుంది. దాదాపు పది సంవత్సరాల నుంచి ఇదే వృత్తిలో ఇద్దరం కలిసి పని చేస్తున్నాం. నా మొదటి ప్రయాణాన్ని నేను ఇంకా మరిచిపోలేను. అదొక పీడకల లాంటిది. అలవాటులేని సముద్ర వాతావరణానికి నాకు కొన్ని వారాలు విపరీతంగా వాంతులు అయ్యాయి. ఆ తరవాత నెమ్మదిగా వాతావరణానికి అలవాటు పడ్డాను. సముద్ర ప్రయాణం సవాళ్లతో కూడుకున్నది. ప్రమాదం ఎప్పుడు, ఏ వైపు నుంచి వస్తుందో తేలీదు. ఆ రోజు జరిగిన సంఘటన నాకు బాగా గుర్తుంది. అర్ధరాత్రి దూరం నుంచి ఒక వెలుగు మా వైపు వేగంగా రావడం నేను గమనించా. అది మరొక పడవ. ఆ పడవలో ఉన్న వారంతా ఆదమరిచి నిద్రిస్తున్నారు. గట్టిగా అరవడంతో అందులోని ఒక వ్యక్తి విని పడవను మళ్లించారు. దాంతో మేము ప్రాణాలతో తప్పించుకున్నాం కానీ మా ఇంజిన్‌లో కొంతభాగం విరిగిపోయింది. మరొక పడవ వచ్చి మమ్మల్ని రక్షించడానికి దాదాపు ఏడున్నర గంటల సమయం పట్టింది అంటోంది రేఖ.



.. ఇది నీ పని కాదన్నారు...

కొన్నాళ్లకి కార్తికేయ ఆరోగ్యం క్షీణించడంతో, వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వచ్చింది. కుటుంబ భారమంతా రేఖపై పడటంతో తనే సముద్రంలో చేపలవేటకు వెళ్లేది. చుట్టుపక్కలవాళ్లు నువ్వు ఏమైనా మగాడివా.. అసలు ఇది నువ్వు చేసే పనేనా.. అంటూ విమర్శలు గుప్పించేవారు. వారి మాటల్ని నేను పట్టించుకుంటే నా కుటుంబాన్ని పోషించేదెవరు. కన్నీటి బాధ ఉప్పునీరు ఉన్న ఆ సముద్రానికే తెలుసు. అందుకే కడలమ్మపై భారం వేసి ఒంటరి పోరాటం చేస్తున్నా లైసెన్సు కోసం అధికారుల వద్దకు వెళ్లినపుడు చేపలు పట్టడం మహిళల వృత్తికాదని నిరాకరించారు అని చెప్పుకొచ్చారు రేఖ. అయినా సరే పట్టువిడువక మళ్లీ మళ్లీ ప్రయత్నించి సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎంఎఫ్ఆర్ఐ) నుంచి లైసెన్సు పొందారు. దేశంలో మొట్టమొదటి మత్స్యకారురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. కైరాలీ పీపుల్ టివి జ్వాల అవార్డుతో సహా పలు ప్రతిష్టాత్మక పురస్కారాలని అందుకున్న రేఖ నిత్యం సముద్రాన్నీ ఈదుతూ జీవనాన్ని సాగిస్తున్నారు.

# కొవ్వు కరిగించే వ్యాఘ్రాసనం



**ప్రసవానంతరం శరీరంలో వచ్చే మార్పులు లేదా హార్మోన్ల అసమతుల్యత వల్ల బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తున్నాయి. దీనివల్ల పొత్తికడుపు, తొడ భాగాల్లో కొవ్వు పేరుకుపోతుంది.** తగ్గించడానికి ఒకసారి వ్యాఘ్రాసనం ప్రయత్నించి చూడండి. శరీరంలో అదనపు కొవ్వును కరిగించడమే కాకుండా తుంటి, వెన్ను భాగాల్ని దృఢంగా మారుస్తుంది.

వ్యాఘ్రాసనం చేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోవాలి. నెమ్మదిగా మోకాళ్ల మీద పైకి లేచి ఫొటోలో చూపిన విధంగా ముందుకు వంగి రెండు అరచేతులను భుజాలకి సమాంతరంగా నేలపై ఆనించాలి. రెండు మోకాళ్ల మధ్య తగినంత దూరం ఉండేలా చూసుకోవాలి. శరీరం బరువును ఎడమ మోకాలిపై వేస్తూ కుడికాలిని చాపి నెమ్మదిగా లోపలికి మడవాలి. ఫొటోలో చూపిన మాదిరిగా తలను కిందకి వంచి మోకాలు నుదిటిని తాకేలా చూసుకోవాలి. దీన్నే మరో విధంగానూ ప్రయత్నించవచ్చు. కుడికాలిని వెనకకు చాపి ఫొటోలో చూపినట్లు వీలైనంత పైకి మడవాలి. ఈ క్రమంలో తలను నెమ్మదిగా వీలైనంత పైకెత్తి చూడాలి. ఈ భంగిమలో 20 సెకన్ల పాటు ఉండి, మధ్యలో కాస్త విరామం ఇచ్చి తిరిగి మరోవైపు ప్రయత్నించాలి. ఇలా ఉండగలిగినంత సేపు ఉండి శవాసనంలోకి వచ్చి విశ్రాంతి తీసుకోవాలి. మోకాళ్లు, వెన్నెముక సర్జరీలు అయినవారు ఈ ఆసనానికి దూరంగా ఉండే మంచిది.

**.. ఉపయోగాలు ...** ఈ ఆసనం వేయడం వల్ల భుజం, తుంటి కండరాలకు బలం చేకూరుతుంది. అంతేకాదు తొడ, తుంటి భాగాల్లో ఎక్కువున్న కొవ్వు కరుగుతుంది. అజీర్తిని తగ్గించి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. సయాటికా ఉన్నవారికి ఈ ఆసనం ఉపశమనం కలిగిస్తుంది. స్త్రీలలో ప్రత్యుత్పత్తి వ్యవస్థ మెరుగుపడుతుంది.

# మగువ పచ్చటి గుత్తుల హారం







సగలపై మక్కువ లేని మగువలుండరంటే అతిశయోక్తి కాదేమో! అందుకే వారి మనసుని పసిగట్టి.. పసిడి మెరుపులకు ముత్యాలు, పచ్చలు, పగడాలు..వంటి నవరత్నాలెన్నో చేర్చి చమక్కుమనిపిస్తుంటారు డిజైనర్లు. అంతేనా, అమ్మ, అమ్మమ్మల తరం నాటి ఆభరణాలకు, అందమైన నగిషీలెన్నో అద్ది ఈతరం వారిని ఆకట్టుకుంటున్నారు. అలా వచ్చినవే గుత్తపూసల హారాలు. ఇవి నిన్నటి వరకూ ముత్యాలతో మురిపించాయి. ఇప్పుడు పచ్చలు సెమీ ప్రెషయస్ ఆనిక్స్ స్టోన్‌తో.. సందడి చేస్తున్నాయి. రాణీహారాలు, చోకర్లు, టెంపుల్ డిజైన్ నగల హారాలు.. ఒకటేమిటి అన్నింటి మీదకూ చేరి ధరించినవారికో ప్రత్యేకతనూ తెచ్చిపెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా రాచరికానికి గుర్తుగా రాజ్యమేలే పచ్చలు.. ఇప్పుడు రకరకాల ఆకృతుల్లో ఒదిగిపోతున్నాయి. ముఖ్యంగా ముత్యాలను పోలి ఉండేలా చేసిన ఇవి చిన్నచిన్న గుత్తుల్లో ఒదిగిపోయి హుందాగా మెప్పిస్తున్నాయి. పుత్తడి నగిషీల మధ్య కొత్తదనాన్ని చుట్టుకుని అదరహో అనిపిస్తున్నాయి. ముత్యాలతోనూ జతకట్టి సొగసులీనుతున్నాయి. మరింకెందుకాలస్యం రానున్న వేడుకలూ, పండగల్లో చీరకు జతగా ధరించేయండి.









# బేబీ హెయిర్ ఉంటే..



పెళ్లిళ్లు, మెహందీ, సంగీత్ అంటూ వేడుకలు జరుగుతూనే ఉంటున్నాయి కదా! అందంగా కనిపించడానికి రకరకాల హెయిర్ స్టైల్స్ వేస్తుంటాం. కానీ బేబీ హెయిర్ ఉంటే మాత్రం మాటిమాటికీ జుట్టు చెదిరి ఇబ్బంది పెడుతుంది. ఇది కనిపించకుండా అందంగా దాచేద్దామిలా..

నచ్చిన హెయిర్‌స్టైల్ వేసుకున్నాక పాత టూత్‌బ్రష్ లేదా మస్కారా బ్రష్ తీసుకుని చిన్నచిన్న వెంట్రుకలు కనిపించే చోట వీటిని ఉపయోగించి నెమ్మదిగా దువ్వితే అవి లోపలికి వెళ్లి పోతాయి. దువ్వేముందు బ్రష్‌ని తడిపితే మీ పని ఇంకా తేలిక అవుతుంది.

✦ వాతావరణ కాలుష్యం, ఎండ వంటి వాటివల్ల జుట్టు పొడిగామారి ఇబ్బంది పెడుతుంది. దీనికి తోడు తలస్నానం చేసిన వెంటనే హెయిర్ డ్రైయర్లు పెడుతుంటాం. వీటివల్ల కూడా జుట్టు పొడిగా అయ్యి బేబీ హెయిర్ ముందుకొస్తుంది. ఇలాకాకుండా ఉండాలంటే గాఢత తక్కువ ఉండే హెయిర్‌స్ప్రేలు, కొబ్బరినూనె, జిడ్డుతక్కువ నూనెలను ఎంపిక చేసుకోవాలి. హెయిర్ డ్రైయర్‌ను ఉపయోగిస్తే తక్కువ ఉష్ణోగ్రత వద్ద పెట్టి చేసుకోవాలి.

✦ ఈ జాగ్రత్తలన్నీ పాటించలేం మావల్ల కాదంటారా.. తలను పట్టి ఉండే హెయిర్ క్లిప్‌లు, బ్యాండ్లు, మిస్సీబన్, మిస్సీపోని వంటి కొత్తరకం హెయిర్‌స్టైల్స్‌ను ఎంచుకోండి. బేబీ హెయిర్ విసిగించదు.

## చెలి చిట్కా

✦ బెల్లంతో వేర శనగపప్పు ఉండలు చేసేటపడదు బెల్లంలో కొంచెం పంచ దార కలపండి ఇలాచేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబడవు .

✦ చీమలు అధికంగా వున్నచోట గెమాక్సిన్ పౌడరు చల్లండి చీమలు లేకుండా పోతాయి.


✦ పాలలో పుదేనా ఆకులు వేస్తే విరగవు.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

# జీవన శైలిని మార్చండి..

**ప్రశ్న :** మా అమ్మాయికి 21 సంవత్సరాలు. ఎంబిఎ మొదటి సంవత్సరం పూర్తి కావచ్చింది. అయితే ఆమె మానసిక శారీరక సమస్యలతో బాధపడుతున్నది. చిన్నతనం నుంచి బరువు తక్కువగా ఉంది. ప్రస్తుతం 43 కిలోల బరువు ఉంది. ఎత్తు ఐదు అడుగుల మూడు అంగుళాలు ఉంది. చాలా బక్క పలుచగా ఉంటుంది. మాకు ఒకటే అమ్మాయి అయినప్పటికి తగిన ప్రేమ అనురాగం పొందలేక పోయింది. నేను, మావారు ఇద్దరం రెవెన్యూ కార్యాలయంలో పనిచేయడం వల్ల ఆమెతో ఎక్కువగా సమయం గడప లేకపోతున్నాము. అయినా అమ్మమ్మ సంరక్షణలో అంతంత మాత్రం పెరుగు తున్నది. గత ఆరు నెలలుగా ఆమె రాత్రిపగలు స్మార్ట్ ఫోన్‌తో గడుపుతోంది. చదువు పట్ల శ్రద్ధ చూపడంలేదు. బద్దకం, సోమరితనం అలవాటుచేసు కున్నది. రాత్రంతా మేలుకోవడం వల్ల ఉదయం ఆలస్యంగా లేస్తున్నది ఏదైనా సలహాఇస్తే తీవ్రంగా స్పందించి వాదనకు దిగుతున్నది. ఒక్కోసారి ఏడుస్తుంది. ఈ కొంపలో బ్రతకడంకంటే ఉరేసుకుని చావడం మేలంటోంది. ఇటీవల డాక్టర్ పరీక్షలు చేసి ఆమెలోవిటమిన్ల కొరత ఉందని మందులు రాసిచ్చారు. అలాగే సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ చేయించమన్నారు. ఈ పరిస్థితిలో ఆమెలో మార్పు తీసుకుని రావడం ఎలాగో చెప్పండి. - కృష్ణవేణి, విజయనగరం.



**జవాబు :** అమ్మా, మీరు అన్నట్టు మీ అమ్మాయి శారీరక మానసిక సమస్యలతో బాధపడుతున్నది. శరీరం బలంగా ఉంటే మనసు దృడంగా ఉంటుంది అంటారు. అంటే శారీరక ఆరోగ్యం, ముఖ్యంగా హార్మోన్ల పనితీరును బట్టి మానసిక ఆరోగ్యం ఉంటుంది. మీ అమ్మాయి తక్కువ బరువుతో ఉన్నందున హార్మోన్ల అసమతుల్యత ఏర్పడింది. దీనికి తోడు మీ కుటుంబ సంబంధాలలో కూడ లోపం ఉన్నందున ఆమెలో కొంత ఒంటరి తనం సమస్య ఉంది. అన్నీవెరసి మానసిక ఒత్తిడికి దారితేసింది. ఇప్పుడిప్పుడే డిప్రెషన్ లక్షణాలు తలెత్తుతు న్నాయి. కాబట్టి ముందు ఆమెలో ఒంటరితనం పోగొట్టి ప్రేమ అనురాగం పంచండి. స్నేహ సంబంధాలు పెంచండి. మంచి ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పండి. పోషక విలువలుకల ఆహారం పెట్టి బరువు పెంచండి. ఒత్తిడి ఒంటరి తనం వల్ల స్మార్ట్‌ఫోన్ వ్యసనంగా మారినట్టు ఉంది. మంచి లక్ష్యం నిర్దేశించి, అభిరుచులు పెంచి జీవనశైలి మార్చితే ఫోన్ వ్యసనం నుంచి బయట పడుతుంది. అవసరం అయితే కౌన్సెలింగ్ చేయించండి.

వ్యథ

# కప్ప గంతులు వేయించండి !



సెలవుల్లో పిల్లల అల్లరిని నియంత్రించడం తల్లిదండ్రులకు కత్తిమీద సామే. ఒకరికి మించి ఇంట్లో ఉన్నప్పుడు ఆ ఇల్లు కిష్కింద కాండే. ఇలాంటప్పుడు వారి దృష్టిని ఆటలమీదకు మళ్లిస్తే మెదడు, శరీరం చురుగ్గా పనిచేస్తాయి. జ్ఞాపకశక్తీ పెరుగుతుంది. అలాంటిదే ఇది. ఈ ఆట పిల్లల్లో నవ్వుల పువ్వులు పూయిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఈ ఆట ఆడేవారు కింద కప్పల్లా కూర్చుని వాటి మాదిరిగానే గెంతాలి. ఇలా ముందుగా పెట్టుకున్న నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవాలి. ఎవరైతే మొదట దాన్ని పూర్తి చేస్తారో వారే విజేతలు. ఇప్పుడీ ఆట ఫ్రాగ్రెస్, ఫ్రాగ్ జంప్స్ పేరుతో వాడుకలో ఉంది.

# పిల్లలకు పాట్‌లక్‌తో..



నిజానికి ఇంట్లో ఎంత చిన్న వేడుక చేసినా పెద్దలకు నచ్చే రుచులనే ఎక్కువగా వండుతాం. కానీ, ఈ వేసవిలో పిల్లలకోసం మాత్రమే పాట్‌లక్ పార్టీ ఏరాప్పటు చేయండి. దీన్ని మీ పిల్లలూ, వారి స్నేహితుల తల్లులూ కలిసి నిర్వహించండి. తలా ఒక రకాన్ని విందుకోసం సిద్ధం చేయండి. అయితే, ఒక్క షరతు.. వీటిని తయారు చేసేటప్పుడు మాత్రం బుజ్జాయిలు కచ్చితంగా సాయమందించాలనే నియమం పెట్టండి. అప్పుడు పనిలో ఉండే కష్టం, ఇష్టమైనదాని కోసం శ్రమించే తత్వం వంటివన్నీ అలవడతాయి. ఈ వేడుకను అద్భుతంగా వాళ్లు ఆస్వాదిస్తారు.

# అహింసే లోకం పోకడ కావాలి

నేడు బుద్ధ జయంతి

ఆధ్యాత్మికం

ప్రపంచవ్యాప్తగా విస్తరించి ఉన్న హింస, స్వార్థం, అవినీతి, కుల, మత తదితర రుగ్మతలకు సుమారు 2545 సంవత్సరాల నక్రితమే 'కోరికలే' ప్రధాన కారణం అని చెప్పిన 'గౌతమ బుద్ధుడు' బోధనలు నేటికీ ఆచరణీయమే. తన తండ్రి శుద్ధోధనుడు ఏయే అంశాలు పుట్టుక, చావు, రోగం, వృద్ధాప్యం సిద్ధార్థుడు చూడకూడదు అని అనుకున్నాడో, అవే అంశాలు 29వ ఏట చూసి, ఈ పరిస్థితులకు కారణం వెతుకుంటూ, జ్ఞానోదయం పొంది, నాలుగు ఆర్య సత్యాలు తెలుసికొని దుఃఖ లక్షణం, దానికి కారణం, దుఃఖ నివారణ, నివారణా మార్గంలుగా గుర్తించి, ఈ సమస్త దుఃఖానికి నివారణ 'అష్టాంగమార్గం' (శీలము, సమాధి, ప్రజ్ఞలోని ఎనిమిది అంశాలు) పాటించడమే అని బోధించి, ప్రపంచ మానవాళికి కొత్త మార్గం 'బౌద్ధమత' రూపంలో ప్రసాదించాడు ఇది నేటికీ విరాజిల్లుతోంది. అందుచేతనే నేడు ప్రపంచవ్యాప్తంగా 535 మిలియన్ల మంది అనగా ప్రపంచ జనాభాలో 8%-10% మంది బౌద్ధమత ఆరాధకులే, కాంబోడియా, చైనా, శ్రీలంక, జపాన్, తైవాన్ సింగపూర్, టిబెట్,భారత్, నేపాల్ ఇలా అనేక దేశాల్లో విస్తరించి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం పట్టిపీడిస్తున్న ఉగ్రవాదం నశించడానికి బుద్ధుడు బోధనలు ఆవశ్యకత ఎంతైనా ఉంది. ముఖ్యంగా మన దేశంలో కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద తదితర వేర్పాటువాదం, ఆధిపత్య ధోరణులకు బుద్ధ బోధనలు ద్వారా పరిష్కారం మార్గం దొరుకుతుంది అని ఆశిద్దాం. కళింగ యుద్ధంలో విజయం సాధించిన అశోకుడు చక్రవర్తి కేడా, యుద్ధ కాంక్ష విడనాడి బౌద్ధ మత వ్యాప్తికి కృషిచేయుట జరిగింది. అనేక శాంతి శాసనాలు, సేవా కార్యక్రమాలు చేపట్టి అనాటి నుంచి నేటి వరకూ అనేక మందికి, పాలకులకు మార్గదర్శిగా నిలిచాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధం, గాజాపై దమనకాండ సమస్త రుగ్మతలకు 'మానవుని కోరికలే' కారణం అని గ్రహించాడు. 'త్రిపీతకాల' సాయంతో గౌతమబుద్ధుని బోధనలతో, అహింసో పరమో ధర్మహాఃఅంటూ, ప్రపంచ మానవాళి మనుగడ సాగించినప్పుడే సర్వే జనా సుఖినోభవంతు'సాధ్యపడుతుంది. బుద్ధుని బోధనలు మరింత కాంతి విరాజిల్లుతాయి.



- ఐ.ప్రసాదరావు

# టి 20లోకి రాని ఆ నాలుగు జట్లు



## ఐపిఎల్ అగ్రస్థానంలోని టీమ్స్‌కు దక్కని చోటు

## అట్టడుగు స్థాయి జట్లలోని ప్లేయర్లకు పెద్ద పీట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 దాదాపు రెండు నెలల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ముగింపు దశకు చేరింది. మరో మూడు రోజుల్లో జరిగే రెండు మ్యాచ్‌లతో ఈ సీజను విజేత ఎవరో తేలనుంది. ఈ మెగా ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు జూన్ 2 నుండి ప్రారంభమయ్యే ఐసీసీ టీ 20 విశ్వకప్ కప్ కోసం సన్నద్ధమవ్వనున్నారు. ఈ టీమిండియాలోని కొందరు ప్లేయర్లు ఈ నెల 25నే మ్యాచ్ జరిగే వేదిక న్యూయార్క్‌కు బయలు దేరుతుండగా, మిగిలిన వారు ఈ నెల 26 ఫైనల్ మ్యాచ్ అయిన తదుపరి వెళ్లనున్నారు. అయితే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడే టీమిండియా ప్లేయర్లలో ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టాప్ పొజిషన్‌కు చేరిన జట్లకు చెందిన వారు లేక పోవడం విశేషం. ఈ ఐపీఎల్‌లో ప్లేయర్ల ప్రదర్శన ఆధారంగా వరల్డ్ కప్ టీమ్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు ఎంపిక చేశారు. వీరిలో ఐపీఎల్ లీగ్ స్టేజ్ ముగిశాక పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లలో టీ 20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకున్న 15 మంది టీమిండియా ప్లేయర్లలో ఒక్కరూ లేకపోవడం చర్చనీయాంశమైంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్‌ను మెయిన్ టీమ్‌లోని ప్లేయర్లలో చోటు కల్పించకుండా కేవలం రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపిక చేశారు. ఈ విధంగా ఈ సీజన్‌లోని మొత్తం నాలుగు జట్ల నుండి ఒక్క ఇండియన్ ప్లేయర్ కూడా వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. ఈ జట్లలో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తోపాటు, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ నుండి ఒక్కరూ లేకపోయారు. ఇక ఈ సీజన్ చివరి స్థానంలో ఉన్న ముంబయి ఇండియన్స్‌లో మాత్రం అత్యధికంగా 4 గురు, ఢిల్లీ క్యాపిటల్స్ నుండి 3 ప్లేయర్లు ఉన్నారు. రాజస్థాన్ రాయల్స్ టీమ్ నుండి జైశ్వాల్, సంజూ శాంసన్, యుజ్వేంద్ర చాహల్ ఉన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు నుండి విరాట్ కోహ్లీ, సిరాజ్‌లకు బెర్త్ దక్కింది. చెన్నై సూపర్ కింగ్స్ నుండి శివమ్ దూబే, రవీంద్ర జడేజా వరల్డ్ కప్ టీమ్‌లో స్థానం సంపాదించుకున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ నుండి రిషభ్ పంత్, పటేల్, కుల్దీప్, ముంబయి ఇండియన్స్ నుండి రోహిత్ శర్మ, హార్ధిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, బుమ్రా టీ 20 వరల్డ్ కప్‌కు టీమిండియాలో చోటు దక్కింది. కాగా టీ 20 వరల్డ్ కప్-2024 కోసం జూన్ 5 నుండి టీమిండియా పోరాటం ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్ జట్టుతోను, జూన్ 9న దాయాది పాకిస్థాన్ జట్టుతో టీమిండియా తలపడనుంది.





## షార్జా మాస్టర్స్‌లో డ్రాతో గట్టెక్కిన అర్జున్

**ఢిల్లీ:** షార్జా మాస్టర్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ (తెలంగాణ) ఏడో రౌండ్స్‌లో అధిగమించాడు. ఇరాన్‌కు చెందిన పర్హామ్ మగ్సూద్ (4.5)తో తలపడి ఏడో రౌండ్స్‌లో డ్రాతో గట్టెక్కాడు. స్టార్టింగ్‌లోనే బలమైన డిఫెన్స్‌తో ఆడిన ఇరాన్ ప్లేయర్ అర్జున్‌కు పుంజుకునే ఛాన్స్ ఇవ్వ లేదు. గేమ్ మధ్యలో అర్జున్ చకచకా పావులు కదుపుతూ ముందుకెళ్లినా ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించ లేకపోయాడు. ఈ రౌండ్ తర్వాత అర్జున్ ఐదు పాయింట్లతో సంయుక్తంగా మూడో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. మరో గేమ్‌లో అరవింద్ చిదంబరం ఇరాన్‌కు చెందిన బ్రాడియా డానేశ్వర్ చేతిలో ఓడి టాప్ ప్లేస్‌ను కోల్పోయాడు. ప్రస్తుతం అరవింద్ 5 పాయింట్లతో ఉండగా, బ్రాడియా ఐదున్నర పాయింట్లతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు.



## కోహ్లీ భద్రతకు ముప్పు

### పోలీసుల అదుపులో నలుగురు అనుమానితులు

### ప్రాక్టీస్ మ్యాచ్ రద్దు చేసుకున్న బెంగళూరు టీమ్

**ఢిల్లీ:** విరాట్ కోహ్లీకి ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉందా. అవుననే చెబుతున్నారు అహ్మదాబాద్ పోలీసులు. అహ్మదాబాద్‌లో నలుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి దగ్గర నుండి పోలీసులు ఆయుధాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ విషయం గురించి బెంగుళూరు, రాజస్థాన్ జట్లకు పోలీసులు సమాచారం ఇచ్చార. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు తమ ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. అరెస్ట్ విషయం కోహ్లీకి తెలిసింది. దీనికి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం స్పందిస్తూ కోహ్లీ జాతీయ నిధి అని, విరాట్ భద్రతే అత్యధిక ప్రాధాన్యమని, అందుకే రిస్క్ తీసుకోలేమని స్పష్టం చేసింది. మరోపక్క లీగ్ సెకండాఫ్ నుండి గేర్ మార్చి దూకుడు పెంచిన రాయల్‌న ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు మరికొన్ని గంటల్లో ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో పోటీ పడనుండగా, అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ పోరుకు ముందు రాయల్ ఛాలెంజర్స్ ప్రాక్టీస్ సెషన్ ఆడాల్సి ఉంది. కానీ ఆ జట్టు అనూహ్యంగా ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అనుమానిత ఉగ్రవాదుల అరెస్ట్ వల్ల బెంగుళూరు జట్టు ఉన్న హోటల్ దగ్గర భారీ సెక్యూరిటీని మొహరించారు. ప్రత్యేక ఎంట్రీని కూడా ఏర్పాటు చేశారు. ఐపీఎల్ అనుబంధ మీడియా సిబ్బందిని కూడా అనుమతించడం లేదు. ఇక రాజస్థాన్ జట్టు ప్రాక్టీస్ కోసం ప్రయాణించిన బస్సును మూడు పోలీసు వాహనాలు ఎస్కార్ట్ చేశాయి. అలాగే వారు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో మైదానం దగ్గర భారీగా పోలీసులు కాపలాగా ఉన్నారు.



## మలేసియా మాస్టర్స్ ప్రిక్వార్టర్స్‌లో గాయత్రి జోడీ

**ఢిల్లీ:** మలేషియా మాస్టర్స్‌లో భారత్ యంగ్ షట్లర్లు ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. కౌలాలంపూర్‌లో జరిగిన విమెన్స్ డబుల్స్ తొలి రౌండ్‌లో ట్రీసా-గాయత్రి జోడీ 21-14, 21-10తో చైనాకు చెందిన హుయాంగ్ యు సన్-లియాంగ్ టింగ్ యుపై గెలిచారు. ఇక మెన్స్ సింగిల్స్‌లో నలుగురు బరిలోకి దిగినా ఒక్కరు కూడా మెయిన్ డ్రాకు అర్హత సాధించ లేక పోయారు. సతీశ్ కుమార్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడగా, ఆయుష్ షెట్టి కూడా నిరాశపర్చాడు. శంకర్ సుబ్రమణ్యం 12-21, 17-21తో ఇండోనేషియాకు చెందిన రుస్తావిటో చేతిలో కంగుతిన్నాడు. విమెన్‌లో తన్యా హేమంత్ 21-23, 8-21తో చైనీస్ తైపీ లిన్ సిహ్ యున్ చేతిలో ఓడింది. డబుల్స్‌లో పాలక్ అరోరా-ఉన్నతి హుడా 10-21, 5-21తో చైనీస్ తైపీ సు యిన్-లిన్ జియున్ చేతిలో పరాజయం చెందారు. మరో వైపు బీడబ్ల్యూఎఫ్ మెన్స్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ మళ్లీ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరింది.

## ఒలింపిక్స్ బెర్త్ కన్ఫర్మ్ అయిన ఆరుగురు రెజ్లర్లకు భారీ ఊరట



**ఢిల్లీ:** ఇటీవలే ముగిసిన బిష్కెక్, ఇస్తాంబుల్ అర్హత టోర్నీలలో సత్తా చాటి పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు ఖాయం చేసుకున్న భారత్‌కు చెందిన ఆరుగురు రెజ్లర్లకు భారీ ఊరట దక్కింది. ఈ రెజ్లర్ల కేటగిరీలలో మళ్లీ ట్రయల్స్ నిర్వహించ బోమని భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఏడుగురు సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సంజయ్ సింగ్ వెల్లడించాడు. ట్రయల్స్ వల్ల రెజ్లర్లు ఒక వేళ గాయాల బారిన పడితే అది మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉండటంతో ఆ ప్రయత్నాలను విరమించుకుంది. అయితే ఈ నిర్ణయం పట్ల సీనియర్ రెజ్లర్ ఒకరు కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా పారిస్ ఒలింపిక్స్‌లో టికెట్ ఖాయం చేసుకున్న రెజ్లర్లలో 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగట్, 53 కిలోల విభాగంలో అంతిమ్ సంఘల్, 57 కిలోల విభాగంలో అన్షు మాలిక్, 68 కిలోల విభాగంలో నిషా దహియా, 76 కిలోల విభాగంలో రితికా హుడా, 57 కిలోల విభాగంలో అమన్ సెహ్రావత్ ఉన్నారు. పారిస్ ఒలింపిక్స్ ముందు మళ్లీ ట్రయల్స్ నిర్వహణ వద్దని వీరంతా భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్‌కు లేఖ రాశారు.

# వాణిజ్యం

## పేటిఎం నికర నష్టం రూ.550కోట్లు..


**న్యూఢిల్లీ, మే 22:** ఆన్‌లైన్ సేవలను అందిస్తున్న పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. గత త్రైమాసికంలో కంపెనీ భారీ నష్టాలను చవిచూడడంతో పాటు ఆదాయం కూడా దారుణంగా పడిపోయింది. ఫలితాలను ప్రకటిస్తూ, 2023-24 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.550 కోట్ల నష్టాన్ని చవిచూశామని, అంతకుముందు యేడాది ఇదే త్రైమాసికంలో రూ.160 కోట్లుగా ఉన్నామని కంపెనీ తెలిపింది. చెడు ఫలితాల ప్రభావం పేటిఎం షేర్లపై కూడా కనిపించింది. షేర్ మార్కెట్లో ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఆర్‌బిఐ నిషేధం ప్రభావం కంపెనీ ఫలితాలపై స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తాజాగా జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాలను పేటిఎం వెల్లడించింది. నాలుగవ త్రైమాసిక ఫలితాలను పేటిఎం వెల్లడించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.168.4 కోట్ల నుంచి రూ.550 కోట్లకు పెరిగిందని తెలిపింది. ఫిన్‌టెక్ కంపెనీ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ ఆదాయం 25శాతం పెరిగి రూ.9,978 కోట్లకు చేరుకుంది. ఐపిఒ ప్రారంభించిన తర్వాత కంపెనీ పూర్తి సంవత్సరం రూ.559 కోట్లను నమోదు చేసింది. ఆదాయం పెరిగిన తర్వాత, కంపెనీ దృష్టి ఇప్పుడు బీమా, క్రెడిట్ వృద్ధిపై పడింది. వార్షిక ప్రాతిపదికన, 2022-23ఆర్థిక సంవత్సరం జనవరి, మార్చి త్రైమాసికంతో పోలిస్తే 2023-24 అదే త్రైమాసికంలో 3శాతం తగ్గింది. కంపెనీ ఆదాయం రూ.2,334.5కోట్ల నుంచి రూ.2,267.1 కోట్లకు తగ్గినట్లు గణాంకాలను విడుదల చేసింది. 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి, కంపెనీ ఏకీకృత నికర నష్టం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1,776.5 కోట్ల నుంచి రూ.1,422.4 కోట్లకు తగ్గింది. వివిధ కార్యకలాపాల ద్వారా పేటిఎం ఆదాయం 24.9శాతం పెరిగి రూ.7,977.8 కోట్ల నుంచి రూ.9,977.8 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో నికర చెల్లింపు మార్జిన్, అధిక మార్జిన్ ఆర్థిక సేవల వ్యాపారంలోవృద్ధి కారణంగా సహకార లాభం 42శాతం పెరిగి రూ.5,538 కోట్లకు చేరుకుంది. చెల్లింపు సేవల ద్వారా కంపెనీ ఆదాయం 2024లో 26 శాతం పెరిగి రూ.6,235 కోట్లకు చేరుకుంది.





## 'ఏఐ'ని మనుషుల్లా చూడడం ఆపాలి: సత్య నాదెళ్ల

**వాషింగ్టన్, మే 22:** టెక్ కంపెనీలు ఏఐపై లోతైన పరిశోధనలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో ఏఐ సాధనాల్లో మనుషుల తరహా లక్షణాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. నవ్వడం, పాడడం, వివిధ గొంతులతో మాట్లాడగలిగే పర్సనల్ అసిస్టెంట్‌ను ఇటీవల ఓపెన్‌ఏ ఆవిష్కరించింది. అయితే ఈ తరహా ప్రయోగాలపై మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏఐను మనుషుల్లా భావించడం ఆపాలని సూచించారు. ఏఐలో మనుషుల తరహా లక్షణాలను తీసుకురావాలనే ఆలోచన సరికాదని తాను భావిస్తున్నట్లు నాదెళ్ల వెల్లడించారు. అలాగే ఏఐని ఒక సాధనంగా మాత్రమే ట్రీట్ చేయాలని మనుషులకు ఉపయోగించినట్లుగా నామవాచకాలు, సర్వనామాలు వాడడంపై కూడా ఆయన భిన్నంగా స్పందించారు. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే పదజాలంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని 'డిఫరెంట్ ఇంటెలిజెన్స్' అనే పదజాలంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని 'డిఫరెంట్ ఇంటెలిజెన్స్'గా వ్యవహరించి ఉండాల్సిందని సూచించారు. మనుషులకు మాత్రమే 'ఇంటెలిజెన్స్' ఉంటుందని, ప్రత్యేకంగా దాన్ని ఆర్టిఫిషియల్‌గా పొందాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఏఐతో



పూర్తిగా వాణిజ్యపరమైన సంబంధమే ఉండాలని నాదెళ్ల సూచించారు. అవసరమైనప్పుడు సేవలందించే సాధనంగా మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. మనుషుల మధ్య బంధాన్ని రీప్లేస్ చేసేలా అది ఉండకూడదన్నారు.

## కళానిధి మారన్ నుంచి రూ.450 కోట్ల రిఫండ్ కోరనున్న స్పైస్‌జెట్

**న్యూఢిల్లీ, మే 22:** ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్ విమానయాన సంస్థ, తన మాజీ ప్రమోటర్ అయిన కళానిధి మారన్ నుంచి రూ.450 కోట్ల మేర రిఫండ్ కోరనుంది. గతంలో మారన్‌కు, ఆయనకు చెందిన కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెందిన రూ.730 కోట్ల మొత్తం నుంచి అదనంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి వెనక్కి ఇవ్వాలని అడగనుంది. ఈ మేరకు ఆ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆ కంపెనీ నుంచి ఈ ప్రకటన వెలువడింది. మారన్-స్పైస్‌జెట్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ 2018లో రూ.580 కోట్లు మారన్‌కు చెల్లించాలని స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. వడ్డీ కూడా చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో 2023లో ఢిల్లీ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించింది. దీనిపై స్పైస్‌జెట్ అప్పీల్‌కు వెళ్లింది. దీంతో డివిజన్ బెంచ్ గత తీర్పులను పక్కన బెట్టి మారన్‌కు రూ.270 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో స్పైస్‌జెట్‌కు ఊరట లభించినట్లయింది. గతంలో స్పైస్‌జెట్‌కు ప్రమోటర్‌గా వ్యవహరించిన కళానిధి మారన్, తనకున్న 58.46 శాతం వాటాను ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు బదిలీ చేశారు. ప్రతిఫలంగా 1500 కోట్ల రూపాయల అప్పుల బాధ్యతను అజయ్‌సింగ్ తీసుకున్నారు. అయితే ఈ ఒప్పందంలో భాగం తనకు కొన్ని వారెంట్స్‌ను జారీచేయలేదని మారన్ ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం కోర్టుకెళ్లింది. దీనిపై మధ్యవర్తిత్వ కోర్టు, ఢిల్లీ సింగిల్ బెంచ్ తీర్పులను అనుసరించిన స్పైస్‌జెట్, మారన్, ఆయనకు చెందిన కాల్ ఎయిర్‌వేస్‌కు 580 కోట్ల రూపాయలు అసలు, 150 కోట్ల రూపాయలు వడ్డీ చొప్పున 730 కోట్ల రూపాయలు చెల్లించింది. ఢిల్లీ హైకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో స్పైస్‌జెట్ ఇప్పుడు అదనంగా చెల్లించిన రూ.450 కోట్లు రిఫండ్ కోరనుంది. ఈ క్రమంలో బుధవారం స్పైస్‌జెట్ షేర్లు స్వల్పంగా లాభపడింది.





## ఇప్పుడు ఇంటిపేరు మ్యాటర్ కానేకాదు:

### జొమాటో సిఇఒ వీడియోపై మోడీ పోస్ట్



**న్యూఢిల్లీ, మే 22:** నేటి భారతంలో ఇంటిపేరుతో పట్టింపు లేదని ప్రధాని మోడీ అన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో జొమాటో ప్రారంభ రోజుల నాటి అనుభవాలను ఆ సంస్థ సిఇఒ దీపిందర్ గోయల్ వివరించారు. ప్రభుత్వ సహకారంతో చిన్న పట్టణానికి చెందిన కుర్రాడు కూడా జొమాటో వంటి సంస్థను స్థాపించడం సాధ్యమవుతుందని తాను నిరూపించినట్లు చెప్పారు. దానికి సంబంధించిన వీడియోను రీపోస్టు చేస్తూ మోడీ స్పందించారు. 'నేటి భారతంలో ఇంటి పేరుతో పట్టింపులేదు. శ్రమించడమే ఇక్కడ ముఖ్యం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మీ ప్రయాణం ఒక ప్రేరణ, స్ఫూర్తిదాయకం. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం అనుకూల వాతావరణాన్ని అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం' అని మోడీ హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నిర్వహించిన 'విశేష్ సంపర్క్' కార్యక్రమంలో గోయల్ పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్ ప్రారంభించాలన్న ఆలోచన వచ్చిన వెంటనే తన తండ్రితో చర్చించానని చెప్పారు. అప్పుడు ఆయన 'నీ తండ్రి స్థాయి ఏంటో తెలుసా? ఇంత చిన్న ఊరిలో మనం ఏమీ చేయలేం. అది అసాధ్యం' అని సందేహం వ్యక్తం చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ సహకారంతో తన కల సాకారమైందని, 2008లో సంస్థను స్థాపించినప్పటి నుంచి నేటి వరకు లక్షలాది మందికి ఉపాధి కల్పించడం పట్ల సంతోషం వ్యకనతం చేశారు. ఈ వీడియోను కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి 'ఎక్స్' వేదికగా షేర్ చేయగా, దానికి ప్రధాని మోడీ బదులిచ్చారు.

## అదానీ గ్రూప్‌పై బొగ్గు మరకలు..

**ముంబై, మే 22:** గతేడాది మొత్తం అదానీ చుట్టూ హిండెన్ బర్గ్ రూపంలో ఉచ్చు బిగుసుకుంది. ఎట్టకేలకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సమర్థవంతంగా ఆ గండం గట్టెక్కారు. కాగా ఇప్పుడు మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది. నల్ల బంగారం మరకలు అంటుకుంటున్నాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ పంపిణీ సంస్థ తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాంగెడ్‌కో) విషయంలో అదానీ గ్రూప్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును అత్యంత ఖరీదైన ఇంధనంగా విక్రయించి లావాదేవీలు జరిపినట్లు మీడియా నివేదికలు చెబుతున్నాయి. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) సంస్థ సేకరించిన పత్రాలతో కూడిన నివేదికలు మీడియా సంస్థ రిలీజ్ చేసింది. 'అదానీ గ్రూప్ తక్కువ గ్రేడ్ బొగ్గును విద్యుత్ తయారీ కోసం మండిస్తోంది. ఎక్కువ ఇంధనాన్ని తగలబెట్టడం గాలి నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. తద్వారా బంపర్ లాభాలను పొంది ఉండవచ్చు' అని రిపోర్ట్ పేర్కొంది. నివేదిక ప్రకారం జనవరి 2014లో ఇండోనేసియాకు చెందిన బొగ్గును 3,500 కేలరీలు చొప్పున అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. దీన్ని నౌకల ద్వారా తమిళనాడులోని టాంగెడ్కోకు రవాణా చేసి 6వేలు కేలరీలు అత్యంత విలువైన గ్రేడ్ బొగ్గుగా విక్రయించారు. ఈ విధంగా గౌతమ్ అదానీ రెట్టింపు కంటే ఎక్కువ లాభాలను ఆర్జించారు. తమ సంస్థపై వచ్చిన ఆరోపణలు, మీడియా నివేదికలను అదానీ గ్రూప్ ఖండించింది. లోడింగ్, డిశ్చార్జ్ సమయంలో బొగ్గు నాణ్యతను స్వతంత్రంగా పరీక్షించామని తెలిపింది. కస్టమ్స్ అధికారులు, టాంగెడ్కో శాస్త్రవేత్తలు కూడా టెస్ట్ చేశారని వివరణ ఇచ్చింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. రిలయన్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ 250 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 74,165 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,860.33-74,307.97 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 267.75 పాయింట్లు పెరిగి 74,221.06 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 68.75 పాయింట్లు పెరిగి 22,597.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.28గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.89 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.